21-01Pg1exHMNWJQEBPRC:Layout 1 1/1/02 5:50 AM Page 1

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం : fb.com/vaartha

PUBLISHED FROM SRIKAKULAM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,

21-1-2024 ఆదివారం సంపుటి : 29 సంచిక : 351, పేజీలు : 12 వెల : 8.00





శనివారం శ్రీరంగంలోని రంగనాథస్వామి ఆలయంలో ఐరావతం ఆశీస్సులందుకుంటున్న ప్రధాని మోదీ

# శ్రీరంగనాథస్వామి ఆశీస్సులందుకున్న ప్రధాని

## మోడీ పర్యటనలతో పెరుగుతున్న టెంపుల్ టూరిజం

**చెన్నై, జనవరి 20:** భూలోక వైకుంఠంగా పేరుపొందిన శ్రీరంగనాథస్వామి ఆలయాన్ని ప్రధాని నరేంద్రమోడీ శనివారం సందర్శించారు. సాంప్రదాయ తమిళ వస్త్రధారణ ధోతీ అంగ వస్త్రంతో ఆలయానికి వచ్చిన మోడీ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం ఆలయపూజారులు ఆయనకు ఆశీర్వచనాలు చేసారు. ఆలయంలోని వివిధ దేవతామూర్తులను ప్రధాని దర్శించుకున్నారు. ప్రాంగణంలోని ఆలయ ఏనుగుకు మేత అందించి ఆశీర్వాదం తీసుకున్నారు. కావేరి, కొల్లిడమ్ నదులమధ్య దీవిలో వెలిసిన వైష్ణవ మందిరమే శ్రీరంగనాథుడి ఆలయం. ఇక్కడ మహావిష్ణువు శ్రీరంగనాథుడిగా భక్తుల పూజలు అందుకుంటున్నాడు. తమిళులు రంగనాథర్‌గా స్వామిని భక్తితో కొలుస్తారు. ఆలయ నిర్మాణంలో చోళులు పాండ్యులు హోయసల రాజులు, విజయనగర సామ్రాజ్య పాలకులు పాలుపంచుకున్నట్లు చరిత్రకారులు చెప్పారు. కాగా అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవం నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోడీ దేశంలోని వివిధ ఆలయాలను సందర్శిస్తున్నారు. అందులో భాగంగానే ప్రధాని శనివారం శ్రీరంగనాథ స్వామిని దర్శించుకున్నారు. ఉదయం చెన్నైకి వచ్చిన ప్రధానికి తమిళులు ఘనంగా స్వాగతం పలికారు. చెన్నైలోని ప్రధానిరోడ్‌షోగా ముందుకు సాగారు. రోడ్డుకు ఇరుపక్కలా భారులు తీరిన జనం జైశ్రీరాం నినాదాలతో హోరెత్తించారు. వారందరికీ అభివాదం చేస్తూ ప్రధానిమోడీ ముందుకు సాగారు. ఇదిలా ఉంటే ప్రధాని దక్షిణాది పర్యటనలతోపాటు ఎక్కడకు వెళ్లినా ముందు దేవాలయాలను దర్శించుకుంటున్నారు. గుజరాత్‌నుంచి ఉత్తరప్రదేశ్‌,రాజస్థాన్, తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల పర్యటనల్లో మోడీ ప్రసిద్ధ దేవాలయాన్నింటిలోనూ ప్రత్యేక పూజలు చేసారు. ఆంధ్రప్రదేశ్‌లోని లేపాక్షి మందిరాన్ని కూడా సందర్శించిన మోడీ టెంపుల్ టూరిజం పెంచేందుకుగాను ప్రత్యేకప్రణాళికతో ఉన్నట్లు బిజెపి వర్గీయులు చెప్తున్నారు. అంతేకాకుండా మోడీ ఈనెల 22వ తేదీ అయోధ్య రామమందిర ప్రారంభోత్సవం కోసం అనుష్ఠానంతో ఉన్న సంగతి తెలిసిందే. 11రోజులపాటు నిష్ఠగా ఉన్న ప్రధాని మోడీ అయోధ్యలో ఆరోజు ప్రాణప్రతిష్ఠచేసిన బాలరాముని విగ్రహ కళ్లకు ఉన్న సంకెళ్లను తొలగించి ప్రారంభోత్సవాన్ని లాంఛనంగాప్రకటిస్తారు. 12.20 గంటలనుంచి ఒంటిగంటమధ్య భాగంలో జరిగే ఈ ప్రారంభోత్సవానికి దేశ విదేశాలనుంచి అతిథులు వస్తున్న సంగతి తెలిసిందే.

# కార్మిక భద్రత ప్రభుత్వ లక్ష్యం

పర్యవేక్షణ యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. పరి శ్రమలో ఎటువంటి దుర్ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పారిశ్రామిక ప్రమాదాల నివారణకు ఒక పారిశ్రామిక భద్రత విధానం ఉండాలని ముఖ్యమంత్రి జగన్ వ్యాఖ్యానించారు. ఈ దిశలోనే గతంలో మనం తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా 'సేఫ్టీపాలసీని తీసుకుని రావడం జరుగుతుందన్నారు. పరిశ్రమల భద్రత కోసం ప్రస్తుతమున్న రెగ్యులేటరీ వ్యవస్థలన్నీ సేఫ్టీ పాలసీ కిందకు తీసుకుని రావాలనే దిశలో ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తుందన్నారు. ఏదైనా కారణం వల్ల సేఫ్టీ కాంప్లియన్స్ నివేదికలు, నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు అమలు చేయాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. ప్యాక్టరీలపై బలమైన పర్యవేక్షణ యంత్రాంగం, థర్డ్ పార్టీ తనిఖీలు జరగాలన్నారు. పరిశ్రమల భద్రత, పర్యావరణ పరిరక్షణకు అమలు చేస్తున్న నిబంధనల పరిశీలనకు జిల్లా స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. అందుకు సంబంధించిన ఉత్తర్వులను జారీ చేసినట్లు అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. జిల్లా స్థాయి కమిటీలు ఆయా పరిశ్రమలన్నింటిని మూడు నెలలకోసారి తనిఖీ చేసి, నివేదికలను సమర్పించాల్సి ఉంటుంది. ప్రమాదకర పరిశ్రమలు, ఖనిజాలు, రసాయనాల నిల్వలు, తయారీ చేసే, రక్షణరంగానికి అవసరమైన పేలుడు పదార్థాల నిల్వ, తయారీ కర్మాగారాలు, ప్రమాదాలు జరగడానికి ఆస్కారమున్న రెడ్ కేటగిరిలో ఉండే పరిశ్రమలపై ఖచ్చితంగా జిల్లా స్థాయి కమిటీలు పర్యవేక్షణ నిర్వహించాల్సి ఉంటుంది. కమిటీల విధివిధానాలపై ఇప్పటికే అధికారులు రూపొందించిన నివేదికపై, ముఖ్యమంత్రి జగన్ తాజా అంశాలపై అధికారులను ఆరా తీసారు. ఈ కమిటీలు గుర్తించిన లోపాలు సరిదిద్దేసి, అందుకు సంబంధించిన నివేదికను నిర్దేశిత నమూనాలో 30రోజులలోపు పరిశ్రమల నిర్వాహకులకు అందించాలన్నారు.

# 22న తుది ఓటర్ల జాబితా ప్రచురణ

ఓటర్ల దినోత్సవం (జనవరి25). తదితరాలపై సీఈవో సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్ డిల్లీరావు మాట్లాడుతూ ఈసీఐ, సీఈవో మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ నెల 22వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదే విధంగా ఎన్నిక సిబ్బందిగా విధుల నిర్వహణకు అవసరమయ్యే ఉద్యోగుల డేటాబేస్ రూపకల్పనను పూర్తిచేయడంపై దృష్టిసారించినట్లు వెల్లడించారు. షెడ్యూల్ ప్రకారం ఆర్‌వో, ఏఆర్‌వోల శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జనవరి 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవం (ఎన్‌వీడీ) నేపథ్యంలో బూత్ స్థాయి వరకు ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ డిల్లీరావు వివరించారు. మీడియా కాన్ఫరెన్స్‌కు ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ సీహెచ్ దుర్గాప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

## అధికారుల్లో భయం...భయం

వెల్లువెత్తుతున్నాయి. 2021వ సంవత్సరంలో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఔట్ సోర్సింగ్‌లో పనిచేసిన కంప్యూటర్ ఆపరేటర్లు ప్రతాప్‌నాయక్, శివకుమార్, విజయకుమార్‌లు ఎలక్షన్ ఫోటో ఐడెంటిటీ కార్డు (ఎఫిక్)బోగస్ కార్డుల తయారీకి సహకరించారనేది ఈ ఫిర్యాదు కథనం. అయితే ఆ ముగ్గురు తమకు ప్రమేయం లేదని విచారణలో చెప్పారనేది కమిషనర్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో వెలుగుచూసిన విషయం. దీనిపై మరింత లోతుగా దర్యాప్తుచేయడానికి ఫోరెన్సిక్ విభాగం విచారణ చేయాలని కోరడం కూడా పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ఇదిలా ఉండగా తాజాగా ఇద్దరు తాశీల్దార్‌లపై ప్రస్తుతం తిరుపతి కలెక్టరేట్‌లో ఏఓగా పనిచేస్తున్న ఎం.జయరాములు 2021 ఉప ఎన్నికల్లో ఏఈఆర్‌ఓగా,తిరుపతి అర్బన్ తాశీల్ధార్‌గా వ్యవహరించారు. తిరుపతి అర్బన్ మండలం డిప్యూటీ తాశీల్దార్‌గా ఎన్నికల్లో పాల్గోన్న ,ప్రస్తుతం పుత్తూరులో డిటి)గా పనిచేస్తున్న ఆయనను ఎన్నికల కమిషన్ సస్పెండ్‌చేయించింది. ఈ ప్రభావం రానున్న ఎన్నికల్లో ఖచ్చితంగా చూపు తుందని కూడా చర్చించుకోవడం కొసమెరుపు.

## రాష్ట్రంలో కులగణన ప్రక్రియ ఆరంభం

నెంబర్, కుటుంబసభ్యుల వివరాలు, రేషన్ కార్డు నెంబర్, ఇంటి రకం, డ్రింకింగ్ వాటర్ సౌకర్యం, గ్యాస్ సదుపాయం, పశుసంపద సమాచారం తీసుకుంటారు. ఇక ఆ తర్వాత సెక్షన్‌లో కులం, ఉప కులం, మతం, వృత్తి, పంట భూమి, నివాస భూమి వంటి వివరాలు సేకరిస్తారు. రాజకీయ లాభం కోసమే కులగణన అంటూ ప్రతిపక్షాలు విమర్శలు చేస్తుంటే, ప్రజలకు మరింత మెరుగ్గా సంక్షేమం అందించడం కోసమే అంటుంది వైసీపీ ప్రభుత్వం కులగణన ప్రక్రియకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.



శనివారం ఉరవకొండలో మంత్రి కాన్వాయ్‌ను అడ్డుకొంటున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

# అంగన్వాడీల ఆందోళన ఉధృతం

పరిష్కరించాలని కోరారు. విజయవాడ, గుంటూరు,. విజయనగరం, కాకినాడ, రాజమండ్రి,నెల్లూరు అంగన్‌వాడీ ఆందోళన తీవ్రస్థాయిలో సాగింది.

### ఉరవకొండలో...

**ఉరవకొండ, జనవరి 20 ప్రభాతవార్త:** రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డికు అంగన్‌వాడీల సెగ తగిలింది. ఈనెల 23న రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగనోమహన్‌రెడ్డి అనంతపురం జిల్లా ఉరవకొండ పర్యటనకు వస్తున్న సందర్భంగా ఏర్పాట్లను పర్యవేక్షించడానికిగాను జిల్లా ఇంచార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శనివారం ఉరవకొండకు వచ్చి అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారి పక్కన సభాస్థలిను పరిశీలించిన అనంతరం కలెక్టర్ బి.గౌతమి, ముఖ్యమంత్రి ప్రోగ్రాం కో ఆర్డినేటర్ తలశిల రఘురాం, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని పరిశీలించడానికి బయలుదేరారు. దీంతో విషయం తెలుకున్న అంగన్‌వాడీలు ఆయన కాన్వాయ్‌కు తహశీల్దార్ కార్యాలయం ముందు ప్రధాన రోడ్డులో అడ్డుపడ్డారు. మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, మాకు సమాధానం చెప్పి వెళ్లాలని ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికు వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. దీంతో పోలీసులు పదుల సంఖ్యలో అంగన్‌వాడీలను చుట్టుముట్టి వారిని పక్కకు లాగేయడానికి ప్రయత్నించగా అంగన్‌వాడీలు, వారికి మద్దతుగా ఉద్యమం నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు మధుసూదన్, రంగారెడ్డి, చెన్నరాయుడులు తీవ్రంగా ప్రతిఘటించారు. దీంతో అంగన్ వాడీలు, పోలీసులకు మధ్య తీవ్రస్థాయిలో పెనుగులాట చోటు చేసుకొంది. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కలెక్టర్, ఇతర ప్రజాప్రతినిధులు అరగంటపాటు వాహనాల్లో ఉండిపోవాల్సి వచ్చింది. చివరగా డీఎస్పీ నరసింహప్ప నేతృత్వంలో పోలీసులు రోప్ పార్టీల సాయంతో అంగన్‌వాడీలను, సీపీఎం, సీపీఐ నాయకులను పక్కకు లాగిపడేసి మంత్రి కాన్వయ్ ముందుకు వెళ్లడానికి దారిచ్చారు. ఈక్రమంలో పోలీసులతో జరిగిన పెనుగులాటలో 8 మంది వరకు అంగన్‌వాడీలు గాయపడ్డారు. ఒకరిద్దరి కాళ్ళు, చేతులు విరిగినట్లు తెలుస్తుండగా మిగిలిన వారికి తలకు గాయాలయ్యాయి.

# 27న సీఎం జగన్ ఎన్నికల శంఖారావం

ఉత్తరాంధ్రా నుంచి ఆయన సమర శంఖారావం పూరించనున్నారని తెలిపారు. 27వ తేదీ మధ్యాహ్నాం రెండు గంటలకు జరిగే ఈ సభలో ఉత్తరాంధ్రాలోని 34 శాసనసభా నియోజకవర్గాలకు చెందిన పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొంటారని మజ్జి శ్రీనివాసరావు వివరించారు. ఒక్కో నియోజకవర్గం నుం చి కనీసం పదివేల మంది హాజరయ్యేలా కార్యక్రమానికి రూపకల్పన చేస్తున్నామని, ఇదే దిశగా ఇప్పటికే నియోజకవర్గాల్లో పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.

# వైఎస్సార్ ఆశయాల కోసం చివరిదాకా పోరాడుతా

మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ వైఎస్ఆర్ ఆశయాల కోసం కాంగ్రెస్ పార్టీలో చేరానని, రాష్ట్రంలో రాజ్యాంగానికి ఏ మాత్రం గౌరవం లేకుండా పోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల కోసం వైఎస్ఆర్ ఎంత దూరమైనా వెళ్లేవారన్నారు. ఇవాళ దేశంలో సెక్యులరిజం అనే పదానికి అర్థం లేకుండా పోయిందన్నారు. ప్రజారంజక పాలన అనేదే లేకుండా నియంతృత్వ విధానాలు చోటుచేసుకున్నాయని ఆమె అన్నారు. మళ్లీ సెక్యులరిజం, సమానత్వం నెలకొనాల్సిన అవసరం వచ్చిందని, దేశానికి మంచి జరగాలంటే మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. వైఎస్ఆర్ కోరుకున్నట్లు రాహుల్‌గాంధీని ప్రధానిని చేసే వరకు పోరాటాన్ని ఆపనని షర్మిల అన్నారు. అనంతరం మాజీమంత్రి అహ్మదుల్లాను కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. మాజీమంత్రి రఘువీరారెడ్డి మాట్లాడుతూ దివంగత నేత వైఎస్ఆర్ వెంట ఉంటూ రాష్ట్రంలో ప్రజారంజక పాలన అందించామన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలను అమలయ్యేలా చూశామని, మళ్లీ ఆ మహానేత తనయురాలు వైఎస్ షర్మిలకు ఏపీలో కాంగ్రెస్ పార్టీ పగ్గాలు ఇచ్చి రాష్ట్రంలో పునర్వైభవం తీసుకువచ్చేందుకు ఆమె వెంట నడుస్తామన్నారు. అనంతరం మాజీ రాజ్యసభ సభ్యులు కెవిపి రామచంద్రరావు మాట్లాడుతూ వైఎస్ఆర్ కుటుంబం, మా కుటుంబం వేరు కాదని, నాకు కూతురైనా కోడలైనా షర్మిలనే అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ షర్మిల క్రియాశీలక పాత్ర పోషిస్తుందని, మళ్లీ కాంగ్రెస్ పార్టీ బలపడడటం ఖాయమన్నారు. మాజీమంత్రి శైలజానాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమై షర్మిల అధినాయకత్వంలో రాజన్నపాలన రావడం ఖాయమన్నారు. అనంతరం వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర కాంగ్రెస్ మీడియా ఛైర్మన్ ఎన్.తులసిరెడ్డి, బద్వేలు మాజీ ఎమ్మెల్యే కమలమ్మ, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటి ప్రెసిడెంట్లు జంగా గౌతమ్, షేక్ మస్తాన్‌వలి, పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి వేలూరు శ్రీనివాసరెడ్డి, కదిరి కాంగ్రెస్ నాయకులు శాన్వాజ్, రాయచోటి, బద్వేలు, తదితర ప్రాంతాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## యానాం మున్సిపల్ కమిషనర్‌ని సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , జనవరి 20, ప్రభాతవార్త:** యానం నియోజకవర్గం యానం మున్సిపల్ కమీషనర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆరుల్ ప్రకాశంని గవర్నర్ ఆదేశాల మేరకు కలెక్టర్ వల్లవన్ సస్పెండ్ చేశారు. యానంలో నడుస్తున్న పేకాట క్లబ్‌లకు నిబంధనలకు విరుద్ధంగా విక్టరీ, గుడ్‌లక్‌లకు సరైన పత్రాలు లేకుండా అనుమతులు ఇవ్వడంతో మున్సిపల్ కమిషనర్ లైసెన్స్ రెన్యువల్ చేశారని ఫిర్యాదు రావడంతో క్రమ శిక్షణ చర్యల్లో భాగంగా సస్పెండ్ చేస్తూ కలెక్టర్ వల్లవన్ ఉత్తర్వులు జారీ చేశారు. పుదుచ్చేరి కలెక్టర్ వల్లవన్ అనుమతి లేకుండా అరుల్ ప్రకాశం యానం విడిచి వెళ్లరాదని ఆదేశించారు. మున్సిపల్ మేనేజర్‌గా పనిచేస్తున్న ఖండవిల్లి రామకృష్ణని ఇంచార్జ్ కమిషనర్‌గా నియమించారు.

# కోనసీమ హింసకు కేంద్రమా?

అవసరమైన బ్రిడ్జిలు నిర్మించి కాకినాడ నుంచి నరసాపురం నరసాపురం నుండి విజయవాడ వరకు రైల్వే లైన్‌లను అభివృద్ధి పరుస్తామని పేర్కొన్నారు. కొబ్బరి దింపు వలపు కార్మికులకు భీమా పథకాన్ని ప్రవేశపెడతామని ఈ సందర్భంగా చెప్పారు. ఎమ్మెల్యే టికెట్లను మారుస్తున్న జగన్ తీరును తప్పుపట్టారు. చిల్లర జగ్గిరెడ్డి, అనపర్తి రెడ్డి హోల్సేల్ అవినీతి సామ్రాట్ ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డిలను మార్చే దమ్ము ధైర్యం జగన్‌కు లేదని సవాల్ విసిరారు. ఎస్సీలు, బీసీలు సీట్లను మార్చి వారిని అవమానపరుస్తున్నారని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. జగన్ తిరిగి అధికారంలోకి వస్తే రాతియోగంలోకి ఏపీ వెళ్లిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. టిడిపి అధికారంలోకి వస్తే సువర్ణయోగం వస్తుందని పేర్కొన్నారు. జనసేన టిడిపి ఉమ్మడి మేనిఫెస్టోను త్వరలో ప్రకటిస్తామని తెలిపారు. ఇప్పుడున్న ఈ ప్రభంజనం చూసి గెలుస్తామని ఇంట్లో కూర్చోవద్దని ప్రతీ ఒక్కరూ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. మండపేట నియోజకవర్గం వైసిపి ఇంచార్జి తోట త్రిమూర్తులుపై ధ్వజమెత్తారు. వాసన పసిగట్టి అధికారంలో ఏపార్టీ వస్తే ఆ పార్టీలోకి జంపు జిలాని అని ఎద్దేవా చేశారు. ఎక్కడ అధికారం ఉంటే అక్కడికి వాలిపోయే మనస్తత్వం అని విమర్శించారు. అరాచకాలు చేయడంలో అందవేసిన చెయ్యని దుయ్యబట్టారు. ఈ నియోజకవర్గంలోని ఇసుక ర్యాంపులు క్వారీలలో రూ.500 కోట్లు పైగా అవినీతి చేసి దోచుకున్నాడని ఆరోపించారు. తిన్నదంతా కక్కిస్తానని హెచ్చరించారు. అక్రమ మైనిగ్ రౌడీయిజం చేసి దళితులపై దౌర్జన్యాలకు పాల్పడిన ఘనత ఆయనదేనని ఎద్దేవా చేశారు. ఒక కేసు పెడితే 100కేసులు పెట్టగల సత్తా గల టిడిపి జనసేన కూటమికి ఉందని ఈ సందర్భంగా హెచ్చరించారు. కార్యకర్తలను బెదిరించే ధోరణి మానుకోవాలని దీనికి మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. 43 ఏళ్లుగా తనకు ఈ ప్రాంతంతో అనుబంధం ఉందన్నారు. ప్రశాంతంగా ఉండే ఈ నియోజకవర్గంలో అలజడి సృష్టించే వారిని వదలమని హెచ్చరించారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా వేగుళ్ళ జోగేశ్వరరావు ఇక్కడ గెలుపొందారని దానికి ప్రజల సహకారం ఎంతో ఉందని పేర్కొన్నారు. ప్రజాభిమానం పొందిన నేతగా జోగేశ్వరరావు తిరిగి ఎమ్మెల్యేగా గెలుపొందడం ఖాయమని స్పష్టం చేశారు. కోనసీమలో అందులోని మండపేటలతో డొక్కా సీతమ్మ జన్మించారని ఈ గడ్డలో పుట్టారని పేర్కొన్నారు. అన్నపూర్ణ డొక్కా సీతమ్మ రుణం తీర్చుకునేందుకు గన్నవరంలోని అక్విడెట్‌కు ఆమె నామకరణ చేశామని పేర్కొన్నారు. ఇక్కడ ప్రజల ఆతిథ్యం ఎప్పటికీ మరువలేనిదని పేర్కొన్నారు. కాటన్‌దొర చేసిన సేవలకు గాను ఊరురా విగ్రహాలు ఏర్పాటు చేసి ఆరాధిస్తున్నారని పేర్కొన్నారు. మంచి చేసిన వారిని గుండెల్లో పెట్టుకునే నైజం ఇక్కడి వారిదని పేర్కొన్నారు. ఇక్కడ ప్రసిద్ధి చెందిన తాపేశ్వరం కాజా, ఆత్రేయపురం పూతరేకు అంటూ పేర్కొంటూ ఇలాంటి పచ్చని సీమలో చిచ్చు పెడుతున్నారని విమర్శించారు. సంపద సృష్టించకుండా రాష్ట్రంలో విధ్వంసం సృష్టించడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. పది రూపాయలు ఇచ్చి 100 రూపాయలు దోచుకుంటున్నాడని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. నిరుపేదలను పేదరికం నుండి పైకి తీసుకువచ్చే విధానాన్ని తమ ప్రభుత్వం అమలు చేస్తుందని పేర్కొన్నారు. మద్యం పాలసీలో మార్పులు తీసుకొస్తామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు పాల్గొన్నారు.

# పుణ్యస్నానం

ఒంటిపై పోసుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలుచేసి భజనల్లో పాల్గొన్నారు. రామాయణంతో సంబంధం ఉన్న ప్రాంతం రామేశ్వరం. రావణాసురుడిని వధించిన తర్వాత రాముడు పాపాన్ని నిష్కృతి కోసం సముద్రతీరంలో శివలింగాన్ని తయారుచేసి పూజించాడు. ద్వాదశ జ్యోతిర్లింగాల్లో రామనాథస్వామి ఆలయంలోని శివలింగం ఒకటి. ఏడాదిపొడవునా లక్షలమంది భక్తులు ఇక్కడికి వస్తుంటారు. ఇక్కడి అగ్నితీర్థం సహా 22 తీర్థబావుల్లోని పుణ్యజలాలను అయోధ్యకు తీసుకువెళుతున్నారు.ప్రధానిమోడీ కొన్నిరోజులుగా దేశంలోని వివిధ ప్రాంతాల్లో రాముడి జీవితంతో ముడిపడి ఉన్న ఆలయాలను సందర్శిస్తున్న సంగతి తెలిసిందే. అందులోభాగంగా మహారాష్ట్ర నాసిక్‌లోని రామ్‌కుండ్ కాలారామ్ దేవాలయం, ఆంధ్రప్రదేశ్‌లోని లేపాక్షి వీరభద్ర ఆలయం, కేరళ గురవాయూర్ ఆలయం, త్రిప్రయార్ రామస్వామి దేవాలయాలను ఇప్పటికే దర్శించుకున్నారు. శనివారం తిరుచరాపల్లి రంగనాథస్వామి రామేశ్వరంలోని రామనాథస్వామి ఆలయాల్లో పూజలునిర్వహించారు.

## వారం - వర్జ్యం

తేది : 21-01-2024, ఆదివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
శు.ఏకాదశి రా.7.27, రోహిణి రా.3.51
వ.రా.7.37-9.16
దు.సా.4.29-5.14, శ్రావణ కార్తె
శుభసమయం ఉ.7.00-7.50
రాహుకాలం-సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** కార్యాలయంలో అధికారుల మందలింపులు తప్పకపోవచ్చు. ఆభరణాల కొనుగోలు చేస్తారు.

**వృషభం:** స్థిరాస్తులకు సంబంధించిన వ్యవహారాలలో అనుకూలమైన వార్తలు వింటారు. వస్తుకొనుగోలు.

**మిథునం:** మీరు చెప్పిన పనికి ఎదుటి వారి నుండి ప్రతిస్పందన బాగుంటుంది. ధనలాభ సూచన.

**కర్కాటకం:** ప్రకటనలు, మీడియాకు సంబంధించిన అంశాలు అనుకూలంగా ఉంటాయి.

**సింహం:** ఇరుగుపొరుగు వారితో వివాదాలు తప్పకపోవచ్చు. కొన్ని పనులు వాయిదా వేయడం మంచిది.

**కన్య:** నిదానమే ప్రధానమన్న సూక్తిని గుర్తుంచుకోండి. పొదుపు నియమాలు పాటిస్తారు.

**తుల:** పట్టుదలతో శ్రమిస్తారు, కార్యాలయంలో ఉన్నతాధికారుల మెప్పు పొందుతారు.

**వృశ్చికం:** సంతాన విద్యా విషయ వ్యవహారాల పట్ల ఎక్కువ ఆసక్తిని కనబరుస్తారు. దైవదర్శనం.

**ధనుస్సు:** తల్లితరపు బంధువులకు సహాయాన్ని అందిస్తారు. ధనం ఖర్చు విషయంలో చాలా జాగ్రత్త.

**మకరం:** అనుకూలమైన వాతావరణంలో ఆనందంగా కాలం గడుపుతారు. వస్తులాభం.

**కుంభం:** నిష్కారణ భయం వేధిస్తుంది. జమాఖర్చులు పరిశీలించుకొంటారు.

**మీనం:** చేసిన చిన్న సహాయాన్ని భూతద్దంలో చూపించే సన్నిహితులు అధికమవుతారు. వాహన యోగం

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కొం, హైదరాబాద్

### SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:20/01/24

| | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:222 | DAY - KUIL SERIES Dr No:222 |
| 1st Prize Rs.100000/- 313670 | 1st Prize Rs.100000/- 168431 |
| 2nd Prize Rs.7000/- 33570 | 2nd Prize Rs.7000/- 29541 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02271 03258 03321 04936 13279 | 05071 05695 16943 19000 30430 |
| 35643 37565 54198 56057 81270 | 32720 50901 56101 56433 60060 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0332 0565 2531 3017 4753 5740 6989 | 0829 0881 2328 3512 5496 5559 6368 |
| 7892 8146 9698 | 8707 9358 9572 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0239 0998 1162 2068 5017 5830 8580 | 0798 4692 4714 4948 5104 5320 5601 |
| 9464 9547 9980 | 7078 7535 8904 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0202 1834 2709 4117 5596 7853 9010 | 0150 1517 3171 4553 5804 7735 8628 |
| 0221 1902 2836 4164 6179 7854 9024 | 0158 1563 3197 4588 6061 7781 8721 |
| 0228 1909 2934 4181 6259 7957 9040 | 0173 1888 3245 4733 6185 7804 8820 |
| 0603 1912 3235 4303 6288 8044 9190 | 0270 1903 3261 4755 6217 7912 8869 |
| 1169 1957 3340 4709 6441 8082 9217 | 0377 1978 3309 5099 6234 8077 8974 |
| 1255 2015 3473 4829 6673 8115 9230 | 0409 2094 3320 5114 6386 8195 9192 |
| 1330 2090 3550 4884 6684 8205 9409 | 0449 2162 3332 5326 6589 8201 9221 |
| 1347 2129 3574 4945 6839 8267 9462 | 0721 2187 3406 5343 6649 8232 9566 |
| 1388 2152 3613 4956 6904 8283 9891 | 0791 2335 3510 5354 6704 8290 9690 |
| 1416 2153 3746 5034 7121 8513 9949 | 1227 2367 3555 5378 7014 8358 9698 |
| 1422 2171 3788 5146 7139 8523 | 1254 2443 4212 5599 7125 8364 |
| 1439 2177 3800 5172 7171 8653 | 1272 2544 4230 5607 7241 8367 |
| 1474 2493 3846 5416 7377 8765 | 1303 2966 4237 5635 7288 8528 |
| 1604 2508 4073 5559 7448 8799 | 1315 3046 4444 5668 7350 8549 |
| 1736 2651 4085 5580 7852 9000 | 1459 3111 4517 5718 7546 8596 |

### ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:20/01/24

| | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:222 | DAY - DEAR SERIES Dr No:222 |
| 1st Prize Rs.100000/- 597795 | 1st Prize Rs.100000/- 657294 |
| 2nd Prize Rs.7000/- 82759 | 2nd Prize Rs.7000/- 73115 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 39260 45257 46339 48628 66474 | 08233 14124 46748 61154 65259 |
| 75522 82707 89893 93947 97410 | 77096 79273 83828 95347 98209 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1757 3306 3314 6741 7202 7390 9285 | 0706 3574 4458 5323 5537 6917 7088 |
| 9453 9766 9834 | 7636 9469 9567 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1561 2053 2142 2389 2744 2947 6529 | 1585 2211 2953 4505 5058 5704 6357 |
| 8641 9158 9840 | 9400 9981 9987 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0065 1593 3194 4804 5575 6548 8399 | 0149 1630 3139 4770 5861 6846 8667 |
| 0237 1628 3203 4901 5594 6664 8620 | 0285 1654 3183 5020 5866 6869 8714 |
| 0318 1824 3732 5012 5663 7003 8665 | 0511 1809 3252 5111 5869 6958 8848 |
| 0334 1852 3795 5018 5708 7133 8906 | 0658 1821 3401 5194 5876 7126 8874 |
| 0478 1860 3845 5032 5717 7228 9144 | 0662 1913 3527 5298 5943 7297 8971 |
| 0624 1964 3857 5117 5924 7412 9279 | 0934 1959 3579 5398 6013 7319 8999 |
| 0674 2027 4067 5142 5988 7453 9385 | 1166 1965 3584 5492 6030 7430 9049 |
| 0685 2090 4092 5150 6008 7488 9778 | 1173 1972 3848 5515 6096 7520 9218 |
| 1102 2150 4100 5246 6050 7618 9882 | 1210 2090 3955 5530 6204 7532 9329 |
| 1235 2284 4404 5252 6051 7888 9914 | 1253 2396 4006 5541 6448 7592 9771 |
| 1330 2390 4419 5281 6112 7932 | 1335 2534 4431 5562 6485 7706 |
| 1384 2448 4480 5362 6330 8070 | 1350 2615 4438 5563 6543 7997 |
| 1433 2812 4524 5381 6447 8108 | 1358 2721 4453 5577 6664 8033 |
| 1556 2823 4654 5479 6525 8165 | 1373 2831 4680 5626 6702 8134 |
| 1562 3140 4669 5501 6540 8365 | 1622 3002 4695 5724 6756 8401 |

### THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:20/01/24

| | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:222 | DAY - VAIRAM SERIES Dr No:81 |
| 1st Prize Rs.100000/- 466977 | 1st Prize Rs.50000/- 816643 |
| 2nd Prize Rs.7000/- 96424 | 2nd Prize Rs.7000/- 02965 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14425 18158 24068 46029 60880 | 31971 43362 45726 47196 69566 |
| 66906 70083 81346 84923 99700 | 74540 74699 96226 96887 97767 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 3979 4348 4637 5996 6173 6981 6986 | 1519 1717 2159 4400 6475 6582 6990 |
| 8815 9070 9817 | 7780 9859 9875 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0300 0344 0565 1851 2677 3175 3729 | 0760 1291 1478 2673 2791 3443 4208 |
| 3812 6676 8861 | 6747 8264 9878 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0047 1271 2959 4473 5745 7212 8858 | 0031 1845 3150 4334 5487 7379 8940 |
| 0048 1326 3075 4532 5926 7231 8962 | 0168 1864 3311 4423 5601 7415 9016 |
| 0056 1396 3227 4662 6184 7357 9242 | 0180 2250 3344 4507 5618 7550 9056 |
| 0062 1497 3332 4691 6215 7390 9347 | 0205 2449 3412 4518 5813 7846 9333 |
| 0183 1529 3416 4947 6495 7580 9487 | 0239 2495 3623 4562 5859 7878 9345 |
| 0288 1611 3505 5091 6624 7622 9574 | 0623 2659 3629 4662 5878 7975 9618 |
| 0357 1649 3526 5150 6707 7670 9738 | 0804 2758 3640 4868 5913 8091 9703 |
| 0445 1799 3648 5229 6854 8032 9791 | 0836 2796 3696 4907 6063 8265 9791 |
| 0463 1972 3907 5233 6968 8113 9899 | 1052 2832 3827 5039 6083 8277 9862 |
| 0480 2000 3932 5356 7001 8317 9993 | 1108 2903 3917 5066 6786 8661 9991 |
| 0585 2215 3939 5436 7045 8340 | 1183 2973 4003 5071 6850 8689 |
| 0885 2330 3995 5482 7101 8343 | 1187 3012 4185 5248 6885 8729 |
| 1012 2476 4185 5657 7153 8475 | 1259 3080 4237 5336 7093 8739 |
| 1129 2520 4392 5669 7173 8801 | 1303 3084 4257 5394 7218 8823 |
| 1207 2928 4435 5706 7198 8822 | 1739 3130 4280 5443 7239 8892 |

### NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:20/01/24

| | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:222 | DAY - MANI SERIES Dr No:81 |
| 1st Prize Rs.50000/- 285201 | 1st Prize Rs.50000/- 984229 |
| 2nd Prize Rs.7000/- 85617 | 2nd Prize Rs.7000/- 37007 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07483 10400 13803 16550 27986 | 13756 19647 29742 31778 34021 |
| 55004 61862 71502 91452 95346 | 34244 44031 66628 81646 82108 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0466 1186 1530 1638 2428 2654 5544 | 0270 1869 2087 3332 5348 5628 6061 |
| 7258 9465 9967 | 8425 8868 9196 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0586 0589 0697 2063 4958 5294 5599 | 2805 4570 5066 5320 7380 7663 7811 |
| 6374 8777 9652 | 8925 9367 9432 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0016 1532 3171 4334 5935 7472 9377 | 0005 1531 3919 5535 6633 7461 8972 |
| 0127 1721 3208 4412 6082 7486 9521 | 0127 1601 4122 5720 6662 7501 9317 |
| 0172 1795 3212 4570 6332 7877 9723 | 0196 1925 4373 5736 6722 7513 9398 |
| 0195 1860 3279 4644 6346 8028 9725 | 0216 2219 4440 5905 6733 7549 9413 |
| 0260 2043 3288 4658 6368 8452 9739 | 0235 2237 4650 5988 6846 7608 9475 |
| 0342 2117 3496 4858 6501 8482 9863 | 0342 2489 4696 6120 6896 7611 9588 |
| 0419 2129 3501 4886 6544 8683 9881 | 0681 2622 4720 6191 7063 7674 9625 |
| 0497 2167 3616 5062 6637 8769 9886 | 0809 2775 4831 6206 7102 8074 9675 |
| 0569 2388 3683 5073 6889 8919 9964 | 0834 2854 4913 6214 7307 8110 9728 |
| 0694 2519 3799 5252 6890 8986 9972 | 1006 3263 4992 6420 7323 8216 9817 |
| 0764 2644 3841 5423 6982 9065 | 1127 3282 5065 6443 7336 8586 |
| 0862 2694 3856 5427 7052 9095 | 1233 3404 5118 6446 7363 8738 |
| 1021 2864 4147 5494 7139 9238 | 1299 3614 5201 6506 7366 8810 |
| 1231 2881 4283 5523 7323 9294 | 1404 3801 5299 6602 7375 8829 |
| 1529 2949 4301 5583 7361 9314 | 1465 3891 5350 6616 7450 8847 |

### KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:20/01/24

| | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:222 | DAY - VISHNU SERIES Dr No:222 |
| 1st Prize Rs.50000/- 726343 | 1st Prize Rs.50000/- 336628 |
| 2nd Prize Rs.7000/- 36808 | 2nd Prize Rs.7000/- 54183 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 22762 35658 38648 46417 55909 | 07695 08593 10287 52853 58603 |
| 62489 67851 70636 80867 90987 | 64915 73841 76316 79996 81942 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2133 4091 5168 5300 5667 7623 7779 | 1594 1700 2735 3899 4793 5025 6667 |
| 7808 9233 9583 | 7121 7622 9467 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0831 0879 1239 1952 2173 2269 2326 | 0393 0855 2098 4321 4687 5851 6552 |
| 3356 4224 8691 | 6753 7538 7570 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0064 1162 2647 4713 5653 6827 8920 | 0123 1560 3593 4660 6198 7348 8749 |
| 0114 1324 2788 4786 5661 6887 9031 | 0254 1718 3756 4721 6230 7490 8877 |
| 0116 1390 2823 4811 5695 6931 9291 | 0347 1820 3785 4761 6250 7514 8881 |
| 0188 1429 2824 4828 5777 6983 9350 | 0430 1890 3855 4867 6281 7529 8934 |
| 0199 1497 2903 4947 5823 7207 9554 | 0458 1899 3961 5007 6389 7639 9021 |
| 0537 1588 3248 5031 5957 7416 9609 | 0738 2394 3977 5011 6504 7837 9037 |
| 0572 1911 3307 5041 6048 7460 9660 | 0748 2465 3980 5063 6548 7969 9157 |
| 0586 1983 3370 5315 6085 7502 9751 | 0815 2472 4076 5394 6553 8013 9320 |
| 0681 2107 3428 5372 6114 7755 9789 | 0881 2747 4140 5439 6722 8238 9390 |
| 0688 2159 3505 5506 6146 7836 9862 | 1011 2922 4257 5480 6811 8264 9473 |
| 0710 2264 3693 5517 6301 8049 | 1221 3045 4332 5483 6839 8404 |
| 0816 2320 4226 5529 6622 8083 | 1257 3130 4346 5499 7136 8436 |
| 0991 2373 4428 5581 6657 8093 | 1401 3213 4354 5566 7142 8521 |
| 1115 2405 4530 5595 6725 8175 | 1500 3274 4438 5606 7239 8554 |
| 1137 2638 4581 5609 6806 8384 | 1539 3336 4637 5612 7254 8621 |

### SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:20/01/24

| | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:222 | DAY - LION SERIES Dr No:81 |
| 1st Prize Rs.50000/- 952851 | 1st Prize Rs.50000/- 351820 |
| 2nd Prize Rs.7000/- 74204 | 2nd Prize Rs.7000/- 38142 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17517 28495 39786 41931 52256 | 16160 27145 38901 49512 51335 |
| 63431 74849 85705 96296 96524 | 62879 73380 84820 95144 95554 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0480 1636 4097 5489 6894 7084 7306 | 1134 1893 3785 3794 4513 4967 6148 |
| 7779 8142 8257 | 7915 8272 9042 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0354 4405 4626 5795 6902 7892 8022 | 1059 1250 2704 3564 7053 7616 7654 |
| 8640 9385 9993 | 8481 8755 8908 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0053 1543 3466 5104 6498 7698 9032 | 0032 1218 3056 5235 6233 7433 9134 |
| 0074 1598 3621 5196 6590 7831 9054 | 0148 1311 3057 5303 6419 7462 9249 |
| 0111 1710 3660 5226 6620 8107 9279 | 0213 1317 3104 5318 6471 7659 9257 |
| 0477 1773 3735 5250 6742 8334 9622 | 0508 1655 3477 5368 6489 7840 9425 |
| 0492 1913 3968 5328 6831 8420 9653 | 0515 1746 3512 5560 6505 8072 9604 |
| 0729 1936 3972 5469 6863 8642 9709 | 0628 1837 3525 5649 6526 8096 9608 |
| 1005 1975 4001 5650 6915 8695 9822 | 0663 1946 3599 5725 6813 8528 9656 |
| 1053 2122 4083 5662 6950 8699 9886 | 0679 2030 3603 5762 6821 8535 9811 |
| 1083 2209 4168 5955 7002 8725 9905 | 0690 2230 3881 5819 6911 8564 9816 |
| 1131 2362 4363 6147 7030 8777 9942 | 0698 2443 4191 5933 6962 8723 9943 |
| 1144 2406 4514 6180 7048 8806 | 0725 2615 4265 5934 7049 8828 |
| 1303 2582 4683 6354 7225 8836 | 0732 2878 4489 6056 7058 8843 |
| 1321 2918 4687 6408 7289 8905 | 0762 2950 4556 6085 7064 8844 |
| 1518 3229 5053 6441 7384 8938 | 1104 2952 4605 6150 7265 8915 |
| 1531 3359 5082 6452 7603 9013 | 1191 3055 5123 6173 7305 9032 |

21-01Pg3fBVGTO/P:Layout 1 1/1/02 7:28 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD,RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
21-1-2024 ఆదివారం సంపుటి : 29 సంచిక : 351, పేజీలు : 12 వెల : 8.00

జార్ఖండ్ సిఎం నివాసంలోనే ఇడి విచారణ షురూ
ఇండో- మయన్మార్ సరిహద్దుకు కంచె నిర్మాణం
5లో




# బోగస్ ఓట్లతో అధికారుల్లో భయం...భయం

## తిరుపతి జిల్లాలో మరో ఇద్దరు అధికారుల సస్పెన్షన్

## మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగుల తొలగింపు



**తిరుపతి,జనవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** స్మార్ట్‌సిటీ తిరుపతినగరంలో 2021లో జరిగిన తిరుపతి పార్లమెంట్ ఉప ఎన్నికల్లో భారీగా బోగస్ ఓట్లు నమోదు చేయించి, దొంగ ఓటరు కార్డులను సృష్టించిన ఘటనలో అసలు దొంగలు ఎవరనే విషయం ఇప్పుడు సంచలనం రేకెత్తిస్తోంది. ఎంపి ఉప ఎన్నికలకు ముందే 34వేల బోగస్ ఓటరుకార్డులు తయారుచేసినా, ఎఫిక్‌కార్డులు మార్ఫింగ్ చేయడం వెనుక తిమింగళాల హస్తం ఎవరిదనే చిక్కుముడి వీడటం లేదు. సర్వంతామై ఉప ఎన్నికల్లో ఓ రాజకీయపార్టీకి వంతపాడిన ఐఏఎస్ అధికారి,అప్పటి నగర పాలక కమిషనర్ పిఎస్ గిరీష సస్పెండ్‌తో మరిన్ని అక్రమాలు వెలుగుచూసే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే 2021 ఏప్రిల్‌లో జరిగిన ఉప ఎన్నికలకు బోగస్ ఓట్లుతయారీలో సహకరించిన అధికారులను గుర్తించిన కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు తిరుపతి డిప్యూటీ మేయర్ చంద్రమౌళీశ్వరరెడ్డి, తిరుపతి ఆర్‌డిఓ కనకనరసారెడ్డిలను సస్పెండ్ చేసేదిశగా ఆదేశాలు వెలువడ్డాయి. వీరికి సహకరించినట్లు తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఔట్‌సోర్సింగ్ సిబ్బందిపై తాజాగా మున్సిపల్ కమిషనర్ పదిరోజుల క్రిందట జనవరి 7వతేదీ ఈస్టు పోలీసులకు ఫిర్యాదు చేయడం వెనుక ఆంతర్యమేమిటనే అనుమానాలు ≫2



## రామేశ్వరం 'అగ్ని తీర్థం'లో ప్రధాని నరేంద్ర మోడీ పుణ్యస్నానం

**రామేశ్వరం(తమిళనాడు), జనవరి 20:** తమిళనాడులోని ప్రసిద్ధ రామేశ్వరం రామనాథ స్వామి ఆలయాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోడీ సందర్శించారు. ఇక్కడి అగ్నితీర్థంలో సముద్రస్నానం అచరించారు. ఆలయంలోని తీర్థబావుల పవిత్ర జలాలను ≫2

# కార్మిక భద్రత ప్రభుత్వ లక్ష్యం

## కనీసం 25శాతం వస్తువులు చిన్న పరిశ్రమల నుంచి ప్రభుత్వం కొనుగోలు: సిఎం జగన్

**విజయవాడ, జనవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** కార్మికులకు భద్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పలుసంస్కరణలను చేపట్టిందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.పరిశ్రమలో కార్మిక భద్రతా చర్యలపై పూర్తి స్థాయి దృష్టిపెట్టి సంబంధిత అధికార యంత్రాంగంతో పాటు కలెక్టర్లు పర్యవేక్షణ చేసే దిశలో చర్యలు తీసుకుందన్నారు.కార్మికుల భద్రత, ప్రమాదాల నియంత్రణ తదితరంశాలపై ఉన్నతస్థాయి అధికార యంత్రాంగానికి సీఎం జగన్ పలు ఆదేశాలు జారీ చేసారు.రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన ప్రభుత్వం ఎంత గుణాత్మకంగా వ్యవహరిస్తోందో,అదే దిశలో కార్మికుల సంక్షేమం,భద్రత కోసం చర్యలు తీసుకుంటుందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో పారిశ్రామిక భద్రత కోసం ప్రత్యేక విధానాన్ని అమలులోకి తీసుకుని రావాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని ఆయా పారిశ్రామిక సంస్థల అభివృద్ధికి గురుతరమైన చర్యలు తీసుకుంటుంది.పారిశ్రామిక విధానం అమలులో ఎటువంటి కచ్చితత్వాన్ని చూపిస్తోందో,ఇండస్ట్రీస్ లేబరు యాక్ట్‌లో కార్మికుల భద్రత.రక్షణ,బీమా కల్పనకు ప్రాధాన్యతను ఇస్తోంది.ప్రత్యేకించి పరిశ్రమలపై నిఘాను ఉంచి, వాటిలో కార్మికుల భద్రత చర్యల అమలుకు చర్యలు చేపడుతుంది.కార్మికుల భద్రతా చర్యలు చేపట్టని పరిశ్రమల యాజమాన్యాలపై తీవ్ర చర్యలు తీసుకుంటుంది.ఇందుకు సంబంధించి ముఖ్యమంత్రి జగన్ అధికారులు నిరంతరం సమన్వయంతో ఉండాలని ఆదేశాలు జారీ చేస్తున్నారు. కార్మికులు ప్రయోజనాల కోసం ఏపీ ప్రభుత్వం పారిశ్రామిక భద్రతా విధానాన్ని ప్రణాళికగా యుతంగా అమలులోకి తీసుకుని వస్తోంది. పరిశ్రమల్లో పనిచేసే కార్మికులందరి పూర్తి భద్రత,భరోసా కచ్చితంగా కల్పించాలన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా ఈ ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది. పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు చర్యలను ఏపీ ప్రభుత్వం చేపట్టింది. రాష్ట్రంలో విశాఖలో గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ జరిగిన



నేపథ్యంలో ఏపీకి భారీగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రూ.లక్షల కోట్లకు మేర పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయి.ఈ క్రమంలోనే కొన్ని పెట్టుబడుల ఒప్పందాలు కార్యచరణలోకి వచ్చాయి.ఈ క్రమంలో పారిశ్రామిక భద్రతా విధానాలను ప్రభుత్వం అమలు చేస్తోంది.ప్రతి పరిశ్రమ పరిధిలో కార్మిక భద్రతా చర్యలపై దృష్టిపెట్టింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు జారీ చేస్తున్న ఆదేశాల్లో రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లోని పరిశ్రమలు,ఇండస్ట్రియల్ పార్కులను వీటన్నింటిని సూచిస్తూ ఇండస్ట్రియల్ అట్లాస్‌ను రూపొందించాలని నిర్ణయించారు.ఎలాంటి పరిశ్రమలు ఏయే ప్రాంతాల్లో ఉన్నాయన్నదానిపై ఈ అట్లాస్‌లో వివరాలు పొందుపర్చాల న్నారు.కేటగిరి ప్రకారం ఎక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలన్న దానిపై ఈ అట్లాస్ ఉపకరించే విధంగా ఉండాలన్నారు.ఈ అట్లాస్ రూపకల్పన వేగంగా అందుబాటులోకి రావాలన్నారు. పరిశ్రమలు దాఖలు చేసే కాంప్లియన్స్ నివేదికలను ఏడాదికి రెండుసార్లు ఇచ్చేలా చూడాలన్నారు.వీటిపై ఎలాంటి చర్యలు తీసుకున్నామన్న అంశాన్ని సంబంధిత కంపెనీలు బోర్డులపై పెట్టా లన్నారు.కేవలం పరిశ్రమల్లోనే కాకుండా ఇండస్ట్రియల్ పార్కుల్లో కూడా నిబంధనలు అమలు చేయాల్సి వుందన్నారు.ఈ విషయంలో గతం నిర్వహించిన సమీక్షాసమావేశ అనంతరం పురోగతి నివేదికల రూపంలో ఉండాలన్నారు.ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా ≫2



మజ్జి శ్రీనివాసరావు

## 27న సిఎం జగన్ ఎన్నికల శంఖారావం

**విజయనగరం, జనవరి 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ఈనెల 27వ తేదీన సీఎం జగన్ ఉత్తరాంధ్రా నుంచి ఎన్నికల సమర శంఖారావం పూరించనున్నారని ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ ఛైర్మన్, వైసీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) చెప్పారు. ఆరోజు విజయనగరం-విశాఖల మధ్య భీమిలి సమీపంలో జరుగనున్న భారీ బహిరంగ సభలో సీఎం జగన్ పాల్గొని లక్షలాది మంది కార్యకర్తలు, నాయకులకు దిశా నిర్దేశం చేస్తారని తెలిపారు. శనివారం జిల్లా పరిషత్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని ప్రాంతాలను జోన్లుగా విభజించి క్యాడర్‌ను సమాయత్తం చేసే దిశగా సభలు, సమావేశాలు నిర్వహించాలని సీఎం జగన్ నిర్ణయించారన్నారు. ఇదే క్రమంలో ముందుగా ≫2

# కోనసీమ హింసకు కేంద్రమా?

## వచ్చే ఎన్నికల్లో టిడిపి-జనసేన ప్రభంజనం ఖాయం

## జగన్ పెద్ద తిమింగలం- వైఎస్సార్సీకి ఇక కౌంట్‌డౌన్

## మండపేట 'రా..కదలి రా' సభలో చంద్రబాబు



శనివారం మండపేటలో జరిగిన సభలో మాట్లాడుతున్న చంద్రబాబునాయుడు, హాజరైన ప్రజానీకం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , జనవరి 20, ప్రభాతవార్త:** ప్రశాంతతకు నిలయమైన కోనసీమను హింసకు కేంద్రంగా మార్చారని, రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పెద్ద తిమింగలమని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు అధినేత నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మండపేట రా కదలిరా సభలో ఆయన ప్రసంగించారు. అవినీతిలో పెద్ద తిమింగలం జగన్ అయితే ఎమ్మెల్యేలు మంత్రులు చిన్న చిన్న తిమింగలాలని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజల్లో చైతన్యం రావాలని తిరిగి టిడిపి అధికారం చేజిక్కించుకోవాలని కోరారు. సైకో జగన్ పోవాలని పేర్కొన్నారు. ఎవరు ఎక్కువ బూతులు తిడితే వారికే మంత్రులు పదవులు కట్టబెట్టే సాంప్రదాయాన్ని తాను ఎప్పటికీ చూడలేదన్నారు. తాము అధికారంలోకి వస్తే రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని పేర్కొన్నారు. మూడు రాజధానులు నిర్మిస్తామని చెప్పి ఒక్క రాజధాని కూడా తీర్చిదిద్దలేని జగన్ ఇంటిబాట పట్టే సమయం వచ్చిందన్నారు. టిడిపి జనసేన కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే టిడ్కో అపార్టుమెంట్లు పూర్తిచేసి లబ్ధిదారులందరికీ అందజేస్తామని పేర్కొన్నారు. బాలయోగి చిరకాల వాంఛ కోనసీమ రైల్వేలైన్‌కు ఈ ఐదేళ్లలో ఒక్క ఇటుక కూడా వేయని పరిస్థితి ఉందన్నారు. తాము వస్తే కోనసీమ రైల్వేలైన్లు సాధిస్తామని గోదావరి నదిపై ≫2

## రాష్ట్రంలో కులగణన ప్రక్రియ ఆరంభం

**విజయవాడ,జనవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో కులగణన ప్రక్రియకు ప్రారం భమైంది. ఇంటింటికి తిరిగి గ్రామ,వార్డు వాలంటీర్లు ఈ గణనను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో ఉన్న ప్రజలందరి కుల, సామాజిక, ఆర్థిక పరిస్థితులపై సర్వే చేపట్టాలని నిర్ణయించింది. పది రోజుల్లో సర్వే పూర్తి చేసేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. గ్రామ, వార్డు సచివాలయ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఉన్న కోటి 60 లక్షల కుటుంబాల సర్వే చేయనుంది ప్రభుత్వం. దీనికోసం వాలం టీర్లు, సచివాలయ సిబ్బందికి తగిన శిక్షణ ఇచ్చారు అధికారులు. ఇంటింటి సర్వేలో భాగంగా రెండు దశల్లో మొత్తం ప్రక్రియ జరగనుంది. మొదటి దశలో గ్రామ, వార్డు వాలంటీర్లు వారికిచ్చిన సీఎఫ్ఎంఎస్ లాగిన్ ద్వారా యాప్‌లో సమాచారం నిక్షిప్తంచేస్తారు. ఒక ఇంటికి సర్వేకు వెళ్లినప్పుడు ఆ కుటుంబం ప్రాథమిక వివరాలైన జిల్లా పేరు, మండలం, వార్డు,ఇంటి నెంబర్ వంటి వివరాలు తీసుకుంటారు. ఆ తరువాత కుటుంబ పెద్ద పేరు, ఆధార్ ≫2



కళాకారులకు గుర్తింపు కార్డులు అందిస్తున్న మంత్రి రోజా

## కళాకారులకు అండగా ప్రభుత్వం: మంత్రి రోజా

**విజయవాడ,జనవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** సామాజిక సాంస్కృతిక ఉద్యమాలకు వారధులు లాంటి కళాకారులను ఆంధ్రప్రదేశ్ కృషి చేస్తోందని ఏపీ పర్యాటక ,సాంస్కృతికశాఖల మంత్రి ఆర్కే రోజా అన్నారు. కళాకారుల జీవితాల్లో వెలుగులు నింపాలన్నదే సీఎం జగన్ ఆలోచన అన్నారు. శనివారం సాంస్కృతిక సృజనాత్మకశాఖ ఆధ్వర్యంలో విజయవాడలోని తుమ్మలపల్లి శ్రీక్షేత్రయ్యవారి కళాక్షేత్రంలో కళాకారుల గుర్తింపు కార్డుల ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి ఆర్కె రోజా,మేయర్ రాయన భాగ్యలక్ష్మి,సాహిత్య అకాడమీ అధ్యక్షురాలు పిల్లంగోళ్ళ శ్రీలక్ష్మి, సృజనాత్మక శాఖ చైర్మన్ జోగినాయుడు, ఎంఎల్‌ఏ మల్లాది విష్ణు, ఇతర నేతలు, కళాకారులు పాల్గొన్నారు. కళాకారులకు గుర్తింపు కార్డులను మంత్రి రోజా అందచేశారు.



శనివారం వైఎస్ఆర్ ఘాట్ వద్ద నివాళులర్పించి మీడియాతో మాట్లాడుతున్న వైఎస్ షర్మిల తదితరులు

# వైఎస్సార్ ఆశయాల కోసం చివరిదాకా పోరాడుతా

## రాష్ట్రంలో రాజ్యాంగానికి కొరవడిన గౌరవం

## రాహుల్‌ని ప్రధానిని చేయడమే లక్ష్యం

## ఇడుపులపాయలో పిసిసి చీఫ్ షర్మిల

**పులివెందుల, జనవరి 20, ప్రభాతవార్త:** దివంగత నేత వైఎస్ఆర్ ఆశయాల కోసం చివరిదాకా పోరాడతానని, కాంగ్రెస్‌పార్టీ సిద్దాంతాలంటే వైఎస్ఆర్‌కు ప్రాణంతో సమానమని అందుకే వైఎస్ఆర్ ఆశయాల కోసం కాంగ్రెస్‌పార్టీలో చేరినట్లు వైఎస్ షర్మిల అన్నారు. శనివారం సాయంత్రం ఇడుపులపాయకు చేరుకుని వైఎస్ఆర్ ఘాట్ వద్ద వైఎస్ఆర్ సమాధిపై కాంగ్రెస్ పార్టీ కండువా ఉంచి ఆమె నివాళులర్పించారు. విజయవాడలో ఏపీ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షురాలిగా ఆదివారం ఆమె బాధ్యతలు స్వీకరించనున్న నేపథ్యంలో తన తండ్రి వైఎస్ ఆర్ ఆశీర్వాదాలు తీసుకోవడం కోసం విజయవాడ నుండి మాజీ రాజ్యసభ సభ్యులు కెవిపి రామచంద్రరావు, మాజీమంత్రి రఘువీరారెడ్డిలతో కలిసి కడపకు వచ్చారు. అక్కడి నుండి రోడ్డు మార్గాన భారీ కాన్వాయ్‌తో ఇడుపులపాయకు చేరుకున్నారు. దారి పొడవునా ఆమెకు ఘన స్వాగతం లభించింది. తన తండ్రి సమాధిపై కాంగ్రెస్‌పార్టీ కండువా ఉంచి నివాళులర్పించిన అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ≫2

# అంగన్వాడీల ఆందోళన ఉధృతం

## పలు విధాలుగా నిరసన తెలిపిన కార్యకర్తలు

## ఉరవకొండలో మంత్రి పెద్దిరెడ్డి కారును అడ్డుకొన్న ఆందోళనకారులు

**విజయవాడ,జనవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో అంగన్‌వాడీ ఆందోళన ఉధృతంగా మారింది. ప్రభుత్వ ఎస్మా చట్టం ప్రయోగించిన,10 రోజుల్లో విధులకు హాజరుకాకుంటే ఉద్యోగాలు తీసి వేస్తామని హెచ్చరించినా వారు స్పందించక ఆందోళన చేస్తున్నారు.వారి ఆందోళనలను పోలీసులు అడ్డగించే సందర్భంలో ఉద్రిక్తత నెలకొంది.సీపీఎం అనుబంధ సంస్థ సీఐటీయు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఆందోళనకు ఎఐటీయుసీ,ఐఎన్‌టీయుసీ, టిఎన్‌టీయుసి అనుబంధ సంఘాలు మద్దతును ఇస్తున్నాయి,తమకు కనీసం వేతనం నెలకు రూ.29 వేలు చెల్లించాలని అంగన్‌వాడీ కార్యకర్తలు పలు పర్యాయాలు చర్చలు జరిపినా ప్రయోజనం కలిగించలేదు. ఈ పరిణామాల నడుమ వారికి ఐదవ తేది లోపుల విధుల్లో చేరాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.అయినప్పటికి వారు స్పందించి ఆందోళన కొనసాగిస్తున్నారు. నోటీసులకు అనుసరణ ప్రభుత్వ ఎస్మా చట్ట పరిధిలో చేర్చి,విధుల్లోకి చేర్చాలని ఆదేశించింది.అంగన్‌వాడీ కార్యకర్తల్లో కొందరు విధులకు హాజరవుతున్నా,అత్యధికులు ఆందోళన కొనసాగిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ కార్యకర్తల సమ్మె కారణంగా 50వేలకుపైగా అంగన్‌వాడీ కేంద్రాలు మూతపడిన పరిస్థితి.ఈ క్రమంలో శనివారం నుంచి అంగన్‌వాడీ కార్యకర్తలు రాస్తారోకోలు,మోకాళ్ళపై నిలుచుకుని ఆందోళనలు చేసారు. పలు ప్రాంతాల్లో ధర్నాలు చేసారు.కాంగ్రెస్.,టీడీపీ,సీపీఎం.సీసీఐ జనసేన పార్టీ నాయకులు ఆంగన్‌వాడీ కార్యకర్తల శిభిరాలకు వచ్చిన తమ సంఘీభావాన్ని



ఉరవకొండలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కాన్వాయ్‌ను అడ్డుకొంటున్న అంగన్‌వాడీలు

తెలిపారు.అంగన్ వాడీ కార్యకర్తలు తమ డిమాండ్‌లను పరిష్కరించేంత వరకు ఆందోళన కొనసాగుతుందని వెల్లడించారు.నేడు పలు ప్రాంతాల్లో అంగన్‌వాడీలు మంత్రులను,ఎంఎల్‌ఏలను రాస్తారోకో చేసారు.మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి అంగన్‌వాడీలు కారు ముట్టడించి,తమ డిమాండ్లు ≫2

# 22న తుది ఓటర్ల జాబితా ప్రచురణ

## ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

**విజయవాడ,జనవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** సార్వత్రిక ఎప్నికలకు సంబంధించి ఈ నెల 22వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురణకు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు తెలిపారు. వెలగపూడి సచివాలయం నుంచి చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో) ముకేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లతో మీడియా కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రత్యేక సంక్షప్త సవరణ -2024, ఓటర్ల తుది జాబితా ప్రచురణ, ఎన్నికల సిబ్బంది డేటా బేస్, ఆర్వో, ఏఆర్వోలకు శిక్షణ, జాతీయ ≫2

తెలంగాణ రాష్ట్రం మందుల తయారీలో మొదటిస్థానంలో ఉంది. ఇందుకు సంతోషించాల్సిందే. అయితే తయారవుతున్న మందుల్లో నాణ్యతా లోపం లేకుండా ఎన్ని రకాల మందులు తయారవుతున్నాయి.. వాటి మూలంగా ప్రజలకు ఎంత మేలు జరుగుతుందనేది ప్రశ్నార్థకంగా మారింది. రాష్ట్రంలో నకిలీ మందులతోపాటు కల్తీ మందులను అరికట్టడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలమవుతుందనే విమర్శలు ఉన్నాయి. కేవలం తెలంగాణలోనే కాదు దేశవ్యాప్తంగా ఈ లోపం ఉందని ప్రభుత్వాలు నర్మగర్భంగా ఒప్పుకుంటున్నాయి. అయితే వాటిని అధిగమించాలంటే అధికారులను ఎక్కువ సంఖ్యలో నియమించాల్సి ఉంటుంది. అందుకు ఇటు కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా సిద్ధంగా లేవు. తెలంగాణలో సుమారు 560 ఫార్మా కంపెనీలు ఉన్నాయి. వాటిలో వందల సంఖ్యలో ఔషధాలు వేలు, లక్షల మేరకు ఉత్పత్తి అవుతాయి. అయితే ఫార్మా కంపెనీలు ఉత్పత్తి చేస్తున్న మందులన్నింటినీ డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్లు తనిఖీలు చేయాల్సి ఉంటుంది. 20 ఫార్మా కంపెనీల తనిఖీకి ఒక అధికారి అవసరం ఉంటుంది. అంటే సుమారు 28మంది అధికారులు ఫార్మా కంపెనీలను తనిఖీ చేయడానికి అవసరం ఉంటారు.అలాగే రాష్ట్రంలో 36వేల మెడికల్ షాపులు ఉన్నాయి. వాటిని తనిఖీలు చేయాల్సింది డ్రగ్ ఇన్‌స్పెక్టర్లే. ప్రతి100 మెడికల్ షాపులను ఇన్‌స్పెక్షన్ చేయడానికి ఒక అధికారి ఉండాలి. రాష్ట్రంలోని మెడికల్ షాపులను తనిఖీ చేయడానికి 360మంది అధికారులు అవసరం అవుతారు. అయితే రాష్ట్రంలో ప్రస్తుతం కేవలం 71 మంది డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు ఉన్నారు. ఇంకా ఆశ్చర్యకరమైన అంశం ఏమిటంటే ప్రభుత్వం మంజూరు చేసిన పోస్టుల్లోనే ఇంకా 18 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అంటే వాస్తవంగా మొత్తం ఫార్మాకంపెనీలు,మెడికల్ షాపులను తనిఖీలు చేయాలంటే 388 మంది అధికారులు అవసరం కాగా ప్రస్తుతం కేవలం 71 మంది మాత్రమే అధికారులు ఉన్నారు.

# నకిలీ మందులతో కడతేరుతున్న జీవితాలు

నాగమణీంద్ర పల్లాపు

ఆరోగ్యమే మహాభాగ్యం. కుటుంబం ఆరోగ్యంగా ఉంటే.. దేశం ఆరోగ్యంగా ఉంటుందని నానుడి ఉంది. అయితే ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో మనిషి జీవితంలో తాను సంపాదించే దాంట్లో సగానికిపైగా తన ఆరోగ్యరక్షణ కోసం ఖర్చు చేయాల్సి వస్తుంది. ప్రస్తుతం కొనసాగుతున్న జీవన విధానంలో ఇది ఇంకాస్త పెరిగి మనిషి సంపాదనలో సుమారు 60నుంచి 70శాతం వరకు వైద్యఖర్చుల కోసమే వేయాల్సి వస్తుంది.అయితే ఆరోగ్యం కోసం చేస్తున్న ఖర్చుల్లో ఎక్కువ శాతం మందుల కోసం ఖర్చుపెట్టాల్సిన పరిస్థితులు దాపురిస్తున్నాయి.మందులు కూడా నాణ్యమైన మందులు అమ్ముతున్నారా? అంటే అదీ కూడా లేదు. నాసిరకం మందులు, కల్తీ మందులతో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. నాసిరకం, కల్తీ మందుల మూలంగా పేద, మధ్యతరగతి ప్రజలు నరకం అనుభవిస్తున్నారు. ఆ మందులతో వారి రోగాలు నయం కాకపోగా కొత్త రోగాలు వస్తున్నాయి. నాసిరకం, కల్తీ మందులు ఎక్కడో ఒకచోట పరిమితం కాకుండా దేశవ్యాప్తంగా వీటి ప్రభావం ఉంది. దేశంలోని పలు రాష్ట్రాల్లో వీటి ప్రభావం ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో సైతం ప్రభుత్వ వైద్యశాలలకు సరఫరా అయిన మందుల్లోనే నాసిరకం మందులు సరఫరా అయినట్టు తేలడంతో లెఫ్టినెంట్ గవర్నర్ సీబీఐ దర్యాప్తుకు ఆదేశించారు. అందరికీ ఆరోగ్యం అనేది ఎన్నో దశాబ్దాలుగా చెబుతున్నప్పటికీ అది సాధ్యం కావడం లేదు. ప్రజలందరికీ ఉచితవిద్య, ఉచిత వైద్యం అందించాలని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేస్తూనేఉంటాయి. తదుపరి ఆ పార్టీలు అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని అమలు చేయడంలో మాత్రం చిత్తశుద్ధి ఉండదు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటింది. ఇప్పటికీ దేశంలోని ప్రజలందరికీ ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించలేకపోతున్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇది సాధ్యం కాలేదు. ఇప్పటికీ ఇండియాలో దాదాపు సగం మందికి అత్యవసర మందులు అందుబాటులో లేవనే చెప్పొచ్చు. దేశంలోని నిరుపేదలు, దిగువ మధ్యతరగతి ప్రజలు పెట్టే ఖర్చుల్లోదాదాపు70 శాతం పైగా మందుల కొనుగోళ్లకు ఖర్చు చేస్తున్నారు. ఈ మందుల్లో కూడా నాసిరకంగా, కల్తీ మందులు జనారోగ్యాన్ని పతనావస్థకు చేరుస్తున్నాయి.దేశవ్యాప్తంగా సుమారు 25వేల రకాలకుపైగా మందులు ఉంటే అదేస్థాయిలోనో రెట్టింపులోనో అనధికారికంగా రకరకాల నాసిరకం,నకిలీ మందులు విచ్చలవిడిగా సరఫరా అవుతున్నాయి.ప్రజారోగ్యాన్ని గుల్ల చేస్తున్న ఈ నకిలీ మందులను ఒక వ్యూహం ప్రకారం పక్కా ప్రణాళి



కతో మార్కెట్‌లోకి ప్రవేశపెడుతున్నారు. మందుల్లో ప్రామాణికత దెబ్బతినడం వల్ల చోటుచేసుకుంటున్న అనర్థాలు అన్నీ ఇన్నీకావు.గతంలో ఇలా నకిలీమందులు వాడడంలో ఎందరో ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. నకిలీ మందులు రాను రాను పెరిగిపోతున్నాయి. వాటి ద్వారా జబ్బులు నయం కాకపోగా ఇతర కొత్త సమస్యలు వస్తున్నాయి. నకిలీ, కల్తీ మందులు ఇండియాలో 10శాతానికిపైగా ఉండవచ్చని ఐదారేళ్ల క్రితమే ప్రపంచ ఆరోగ్యసంస్థ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ప్రాణాలు హరిస్తున్న నకిలీ, కల్తీ మందుల సరఫరాను ఉక్కుపాదంతో అణచివేయాలని డబ్ల్యూహెచ్‌వో హెచ్చరించింది. అయినప్పటికీ ఇలాంటివి ఇప్పటికీ తగ్గడం లేదు సరికదా.. ఇంకా పెరుగుతున్నాయి. ఆ మధ్య కాలంలో ఉత్తరాఖండ్ నుంచి హైదరాబాద్‌కి వచ్చిన దాదాపు రూ. 20 లక్షలకుపైగా నిల్వచేసిన మందులు పట్టుబడ్డాయి. గత నెలలో ఖమ్మం జిల్లాలోదాదాపు రూ.ఐదున్నర కోట్ల విలువైన దొంగ మందులు పట్టుకున్నారు. హైదరాబాద్‌లో అయితే చెప్పాల్సిన అవసరమే లేదు. రెగ్యులర్‌గా కల్తీ.నకిలీ మందులు పట్టుబడుతూనే ఉంటాయి. ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు, గుంటూరు తదితర ప్రాంతాల్లో నకిలీమందులు యధేచ్ఛగా అమ్మకాలు జరుగుతున్నాయి. కొన్ని సందర్భాల్లోనైతే ప్రభుత్వ వైద్యశాలలకు సరఫరా అయ్యేమందుల్లో సైతం నాసిరకం,కల్తీ మందులు ఉన్నట్టు బయటపడింది. ప్రజారోగ్యంతో చెలగాటమాడుతున్ననకిలీ, కల్తీ మందులను అరికట్టడంలో సంబంధిత అధికారులు విఫలమవుతున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి.ఇండియా నుంచి ఇతర దేశాలకు వెళుతున్న మందుల్లో కూడా నకిలీ,నాసిరకం మందులుఉండటంతో దేశ ప్రతిష్ట ప్రశ్నార్థకంగా మారుతుంది. నకిలీ మందులవల్ల జబ్బులు తగ్గక పోవడంతోపాటు వైద్యుడి వైఫల్యమా? లేకపోతే ఉపయోగించిన మందులు కారణమా? తెలియక ఇటు రోగులు తాను రాసిచ్చిన మందులతో రోగం తగ్గకపోవడంతో ఇటు వైద్యులు ఏమీ చేయాలో తెలియక రోగులు డాక్టర్లను మార్చుతుంటే.. వైద్యులు ఇతర పరీక్షలను రాయాల్సిన పరిస్థితుల్లోకి నెట్ట బడుతున్నారు. ఇలా ఇతర మందులతోపాటు ఔషధాలను పదేపదే మార్చుతుండటంతో రోగులఆరోగ్యం ఇంకా దెబ్బతింటుంది.ఇక తెలంగాణ రాష్ట్రానికి వస్తే హెల్త్‌హబ్‌గా మార్చామని గత ప్రభుత్వం గొప్పగా చెప్పింది.వాస్తవంగా గత బీఆర్ఎస్ చెప్పిన విషయంలో ఒకటి మాత్రం నిజం తెలంగాణలో సుమారు 580 ఫార్మా కంపెనీలు ఉన్నాయి. దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇన్ని ఫార్మా కంపెనీలు లేవు. అందులో మాత్రం నంబర్‌వన్‌గా తెలంగాణ రాష్ట్రంఉంది. తెలంగాణ రాష్ట్రం మందులతయారీలో మొదటి స్థానంలో ఉంది.ఇందుకు సంతోషించాల్సిందే.అయితే తయారవుతున్న మందుల్లో నాణ్యతాలోపం లేకుండా ఎన్నిరకాల మందులు తయారువుతున్నాయి,వాటి మూలంగా ప్రజలకు ఎంత మేలు జరుగుతుందనేది ప్రశ్నార్థకంగా మారింది. రాష్ట్రంలో నకిలీ మందులుతోపాటు కల్తీమందులను అరికట్టడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలమవుతుందనే విమర్శలు ఉన్నాయి. కేవ లం తెలంగాణలోనే కాదు దేశవ్యాప్తంగా ఈ లోపం ఉందని ప్రభుత్వాలు నర్మగర్భంగా ఒప్పుకుంటున్నాయి.అయితే వాటి ని అధిగమించాలంటే అధికారులను ఎక్కువసంఖ్యలో నియ మించాల్సి ఉంటుంది.అందుకు ఇటు కేంద్రంతోపాటు.. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా సిద్ధంగాలేవు.తెలంగాణలో సుమారు 560 ఫార్మాకంపెనీలు ఉన్నాయి. వాటిలో వందల సంఖ్యలో ఔష ధాలు వేలు,లక్షల మేరకు ఉత్పత్తి అవుతాయి.అయితే ఫార్మా కంపెనీలు ఉత్పత్తిచేస్తున్న మందులన్నింటినీ డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్లు తనిఖీలు చేయాల్సిఉంటుంది.20ఫార్మా కంపెనీల తనిఖీకి ఒక అధికారి అవసరం ఉంటుంది. అంటే సుమారు 28 మంది అధికారులు ఫార్మా కంపెనీలను తనికీ చేయడానికి అవసరం ఉంటారు.అలాగేరాష్ట్రంలో 36వేల మెడికల్ షాపులున్నాయి.వాటిని తనిఖీలు చేయాల్సింది డ్రగ్ఇన్‌స్పెక్టర్లే. ప్రతి 100 మెడికల్ షాపులను ఇన్‌స్పెక్షన్ చేయడానికి ఒక అధికారిఉండాలి. రాష్ట్రంలోని మెడికల్ షాపుల ను తనిఖీచేయడానికి 360మంది అధికా రులు అవసరం అవుతారు.అయితే రాష్ట్రంలో ప్రస్తుతం కేవలం 71మంది డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు ఉన్నారు. ఇంకా ఆశ్చర్యకరమైన అంశం ఏమిటంటేప్రభుత్వం మంజూరు చేసిన పోస్టుల్లోనేఇంకా 18 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అంటే వాస్తవంగా మొత్తం ఫార్మాకంపెనీలు, మెడికల్ షాపులను తనిఖీలుచేయాలంటే 388 మంది అధికారులు అవసరం కాగా ప్రస్తుతం కేవలం 71మంది మాత్రమే అధికారులు ఉన్నారు.అయితే ఇక్కడ ఒక మంచిపరిణామం చోటు చేసుకుంటుంది.అదేమిటంటే ప్రభుత్వ ఆసుపత్రులకు అవసరమైన మందులకోసం ప్రభుత్వం టెండర్లను పిలుస్తుంది. టెండర్లలో పాల్గొని టెండర్లను కైవసం చేసుకున్న కంపెనీలనుంచి తయా రయ్యే మందులనాణ్యతను మాత్రంఅధికారులుపక్కాగా అమలు చేస్తున్నారు.ఇంకో విషయం అధికారులు మందుల తయారీకంటేముందే సంబంధిత ఫార్మా కంపెనీలనుంచి శాంపిల్స్ ను సేకరించాలి.వాటిని ల్యాబ్‌లో పరీక్షించాలి. పరీక్షించిన అనంతరమే ఆయామందుల ఉత్పత్తినిచేపట్టాల్సి ఉంటుంది. ఇదంతా జరగడానికి నెలపడుతుంది.కానీ ఈప్రక్రియ జరగడం లేదు.ఇందుకు కారణాలు లేకపోలేదు.రాష్ట్రంలోపరీక్షలను నిర్వహించే ల్యాబ్‌కూడా ఒక్కటేఉంది.ఆ ఒక్కల్యాబ్‌లో అన్నిమందులకు టెస్ట్‌లను చేయాలంటే సమయం పట్టే అవకాశం ఉంది. ఏమైనా దేశంతోపాటు రాష్ట్రాల్లోనూ నకిలీ,కల్తీ మందుల ను అరికట్టి ప్రజలఆరోగ్యాన్ని కాపాడాలని కోరుకుంటున్నారు. ●

ఉత్తరప్రదేశ్

అందరి దృష్టి అయోధ్యపైనే.. అన్నిదారులు ఆయోధ్య వైపే.. అన్నట్లుగా సాగుతోంది. అను కూలమో, ప్రతికూలమో, ఏదైనా గానీ అందరినోట అయోధ్య పాటే వినబడుతోంది. ఎవరి వాదం వారికి ఉండవచ్చు. దానికి జనామోదం ఎంత వరకు ఉంటుందనే ఆలోచన లేకుండా విమర్శించేవారూ ఉండవచ్చు, లేక పూనకం వచ్చినట్లుగా మతపరమైన వ్యాఖ్యలు చేసేవారూ కనిపించవచ్చు. ఏమైనా గానీ 'అంతా రామమయం' అన్నట్లుగా సాగిపోతోంది. అయోధ్యలో 'రామ్ లల్లా' ప్రాణప్రతిష్టకు మహూర్తం దగ్గరకొచ్చింది. 22వ తేదీ సోమవారం (రేపు) ఆ పుణ్యకార్యం జరిపించడానికి ప్రధాని మోడీ నుంచి ధార్మిక ఆచార్యుల దాకా అంతా సిద్ధమైపోయారు. గత వారం రోజులుగా అయోధ్య ప్రాంతమంతా పూర్తి ధార్మిక వాతావరణంలోకి మారిపోయింది.ఎక్కడ విన్నా 'జై శ్రీరామ్' నినాదాలే. ఎంతమంది, ఎన్నివేల మంది వచ్చినా ఎక్కడా అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆదిత్యనాథ్ ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఎన్ని చేసినా, ఏదో ఒక లోటుపాట్లు కనిపించక తప్పదు. ముఖ్యమంత్రి, అధికారులు ఎన్ని ప్రకటనలు చేస్తున్నా వేలు కాదు లక్షల సంఖ్యలో ప్రజలు అయోధ్య చేరుతూనే ఉన్నారు. వారందరు స్వయంగా వీక్షించలేకపోవచ్చు. కానీ ఆ సమయానికి ఆ ప్రదేశంలో ఉన్నామనే సంతృప్తి కలగాలని కాబోలు. ప్రభుత్వం వద్దంటున్నా భక్తులు, ఆధ్యాత్మిక అభిమానులు తండోపతండాలుగా వస్తూనే ఉన్నారు. రైళ్లు, బస్సులు, విమానాలు, ఇతర రవాణా సౌకర్యాలకు ఇది ఒక 'పెద్ద పండుగ' లా మారిపోయిందంటే అతిశయోక్తి కాదు. పర్యాటకపరంగా చూస్తే ప్రారంభానికి ముందే అయోధ్య కొన్ని వందల కోట్ల ఆదాయం సృష్టించి పెడుతోంది రాష్ట్ర ప్రభుత్వానికి.ఇక ఆ తర్వాత! యోగి ఆదిత్యనాథ్ మాటల్లోనే చెప్పాలంటే అయోధ్య మరో వాటికన్ సిటీ అవుతుందేమో! వర్తమాన విషయం వందలు, వేల సంవత్సరాల చరిత్రగా మారాలంటే 'రాముడు' వంటి పాత్ర ప్రతికాలంలోను అవసరమే అనిపిస్తుంది. జాగ్రత్తగా పరిశీలిస్తే ప్రతి శతాబ్దంలోను అటువంటి మహనీయులు కనీసం ఒకరిద్దరైనా కనిపిస్తుంటారు. గాంధీజీ,

# 'అయోధ్య' కాండ..

ఎ.వి.వి ప్రసాద్

అంబేద్కర్ వంటి జాతీయ, అంతర్జాతీయ ప్రశస్తి పొందిన వ్యక్తులు కూడా అటువంటివారే. అలాగే ఒక మండేలా, మార్టిన్ లూథర్‌కింగ్ వంటివారు కూడా పదికాలాలు నిలిచి ఉండేవారే. ఏమతం, ఏదేశం అన్నది ప్రధానం కాదు. భూమిపై ఎంత శాతం ప్రజలను ఎన్నికాలాలపాటు ప్రభావితం చేస్తున్నారన్నదే ముఖ్యం. ఆప్రకారం చూస్తే శ్రీ రాముడు మన పురాణాల ప్రకారం కొన్ని యుగాలుగా భారతీయులనే కాదు, ప్రపంచంలోని



అయోధ్య మందిరం

కొన్ని కోట్ల మందిని ప్రభావితం చేస్తున్న మహనీయుడే. కానీ అనేకానేక కారణాల వల్ల ఆయన జన్మభూమి ఎంతో వివాదాస్పదమైంది. అయోధ్యలో మొఘల్‌రాజు 1528లో బాబ్రి మసీదును నిర్మించడానికి ముందు వరకు అక్కడ శ్రీరాముని విగ్రహం మాత్రమే ఉన్నట్లు చెబుతారు. తర్వాత వివాదాలు మొదలైన కారణంగా 1843లో ఆ ప్రదేశం చుట్టూఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. 1949లో ఆ మసీదులోనే రాముని విగ్రహం ఉన్నట్లు గుర్తించారు. 1950లో మొదటిసారి ఫరీదాబాద్ సివిల్ కోర్టులో రెండు పిటిషన్లు దాఖలయ్యాయి. అప్పటికి స్వాతంత్ర్యం వచ్చింది గనుక రామమందిరం తిరిగి హిందువులకు లభించాలనే ఆలోచన ప్రతి ఒక్కరిలో వ్యక్తమైంది కూడా. అప్పటి నుంచి 'న్యాయ పోరాటం' నిర్విరామంగా సాగింది. మూడున్నర దశాబ్దాల పాటు జరిగిన ఆందోళన తర్వాత అక్కడ హిందువుల ప్రార్థనలకు కూడా ఫరీదాబాద్ కోర్టు అనుమతించింది. ఆ తర్వాత 1992లో మసీదును కూల్చిన ఉదంతం, 2002లో గుజరాత్‌లోని గోద్రాలో చెలరేగిన అల్లర్లు, 2వేలుపైగా మరణాలు, 2010లో మూడు భాగాలుగా వివాదాస్పద భూమి విభజనకు కోర్టు తీర్పు, 2011లో అలహాబాద్ కోర్టు తీర్పుపై సుప్రీంకోర్టు స్టే, మరింతగా సాగిన విచారణల తర్వాత చివరికి 2019లో రామమందిరానికి భూమిని కేటాయిస్తూ సుప్రీంకోర్టు తీర్పు, 2020లో మందిర నిర్మాణానికి ప్రధాని మోడీ శంకుస్థాపన అంతా ఒక సుదీర్ఘ చరిత్ర. ఎన్నో అవరోధాలు, మరెన్నో అవాంతరాలు దాటి మొత్తానికి బాలరాముని ప్రతిష్ఠ దాకా వచ్చింది. ఎందుకోఏమో! గతంలో రామజన్మభూమికి అనుకూలంగా మాట్లాడిన కొందరు 'ఆధ్యాత్మిక ప్రముఖులు' తీరా ముహూర్తం పెట్టేసరికి అభ్యంతరాలు పెట్టడం కొంచెం ఆశ్చర్యం కలిగిస్తోంది. అందరు పీఠాధిపతులకు సమానంగానే ఆహ్వానాలు వెళ్లినా,'కొందరు' మాత్రం అలుకబూనడం మరింత ఆశ్చర్యం కలిగించే విషయం. రామ మందిర ప్రాణప్రతిష్ఠ విషయంలో ఇద్దరు శంకరాచార్యులు అభ్యంతరాలు వ్యక్తం చేయడం గత రెండు వారాలుగా ఎక్కువ చర్చనీయాంశంగా మారింది. అయితే మరో ముగ్గురు శంకరాచార్యులు ఈ కార్యక్రమంపై హర్షాన్ని, పూర్తిమద్దతును ప్రకటించారు. దీనితో అత్యున్నత ధార్మిక పీఠాలను అధిరోహించే వారిలో కూడా విభేదాలు, వివాదాలు ఉంటాయనే విషయం బహిర్గతమైంది. శృంగేరి, ద్వారక, కంచి పీఠాధిపతులు శ్రీరామ ప్రాణప్రతిష్ఠను పూర్తిగా సమర్థించడంతో వివాదం తాత్కాలికంగా శాంతించినా, మందిర ప్రారంభం తర్వాత మళ్లీ చెలరేగకుండా శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్టు 'తగిన జాగ్రత్తలు' తీసుకోవడం అవసరం.ఎన్నో వాదాలు, వివాదాలు దాటి అయోధ్యలో బాలరాముడి ప్రతిష్ఠకు తరుణం రానేవచ్చింది.చివరికి పుష్యమాసంలో ప్రారంభం ఏమిటంటూ దానిని కూడా వివాదం చేయడానికి కొందరు ప్రయత్నించారు.అయితేముహూర్తం ఎంత గొప్పదో పండితులు వివరించడంతో ఆ వివాదం కూడా సద్దుమణిగింది.ఇకవివాదాలు రాకుండా,లేకుండా జాగ్రత్తలుతీసుకోవాలి. అయోధ్యలో శ్రీరామ విగ్రహ పునఃప్రతిష్ఠ ప్రతిఒక్క భారతీయునికి ఆనందం కలిగించే విషయమే. ఈ అయోధ్య కాండను 'సుందర కాండ' గానే ఉంచితే మరోచక్కని చరిత్ర నమోదవుతుంది. ●

అమెరికా

ప్రపంచదేశాల ఫోకస్ అంతా ఇప్పుడు అమెరికా అధ్యక్ష ఎన్నికలపైనే ఉంది. డెమొక్రాట్ల అభ్యర్థిగా జోబైడెన్ కమలా హ్యారిస్‌లజోడీ మళ్లీ పోటీచేస్తుందా అన్న చర్చలతోపాటు గ్రాండ్‌ఓల్డ్‌పార్టీ(జిఒపి) రిపబ్లికన్ల పార్టీ అభ్యర్థిగా మళ్లీ పోటీలోకి దిగిన డొనాల్డ్ జేమ్స్ ట్రంప్‌పైనే ఎక్కువ చర్చలు జరుగుతున్నాయి. ట్రంప్‌పై అనేక విచారణలుజరుగుతున్నా అన్నింటినీ సావధానంగా ఎదుర్కొంటూ వస్తున్నట్రంప్ ఈసారి అధ్యక్షఎన్నికల్లో పోటీకి సైఅంటున్నారు. బరిలో భారతీయ సంతతికి చెందిన వివేక్ రామస్వామి,సౌత్‌కరోలినా మాజీ గవర్నర్ నిక్కీ హాలే వంటి వారితోపాటు మరికొందరు వృద్ధనేతలు, యువత కూడా పోటీకి సైఅంటున్నారు. ప్రచారంలో తనదైన శైలిలో దూసుకువచ్చిన వివేక్ రామస్వామి ఒక్కసారిగా తాను పోటీనుంచి ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించి రిపబ్లికన్ అభ్యర్థిగా ట్రంప్‌కే మద్దతు ఇస్తానని ప్రకటించి అందరినీ ఆశ్చర్యచకితుల్ని చేసారు. అధ్యక్ష ఎన్నికల రేసులో నాలుగోస్థానానికి వచ్చిన వివేక్ ఒక్కసారిగా ట్రంప్‌కే మద్దతు పలకడం ఇతర అభ్యర్థులను కూడా కలవరపరిచింది. అమెరికా సంతతికి చెందిన నాయకులే అమెరికా అధ్యక్ష బరిలో ఉండాలని ప్రజలు కోరుతున్నారని,అంతే కాకుండా ట్రంప్ పాలనపట్ల కూడా ప్రజలు సానుకూలంగా వ్యవహరించారని ఆయన చెపుతూ వచ్చారు.రెండుసార్లు ఆయనపై పదవీచ్యుతి తీర్మానాలు ఎదురయినా మొక్కవోని ధైర్యంతో ఆయన ముందుకు వెళ్లారని వివేక్ నమ్మకం. ఇపుడు ట్రంప్‌పై ప్రధానంగా గత అధ్యక్ష ఎన్నికల్లో క్యాపిటల్ హిల్స్‌పై జరిగిన దాడి కేసు వెంటాడుతోంది. తనపార్టీ మద్దతుదారులను ట్రంప్ రెచ్చగొట్టి విధ్వంసాలకు తెరలేపారన్నది ఆయనపై ప్రధాన అభియోగాలు.ఓపక్క విచారణలు ఎదుర్కొంటున్నా తానెక్కడా తగ్గేదిలేదని చెపుతున్న ట్రంప్‌కు ఇపుడు వివేక్ మద్దతుగా నిలవడంపైనే సర్వత్రా చర్చనడుస్తోంది. అంతేకాకుండా పోటీకి బరిలో నిలిచిన ఇతర రిపబ్లికన్ అభ్యర్థులు రాన్ డిశాంటిస్, నిక్కీ హ్యాలేలను కూడా పోటీనుంచి తప్పుకుని ట్రంప్‌కు లైన్ క్లియర్ చేయాలన్న సూచనలు విజ్ఞప్తులు చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది. తాను ఎన్నికైతే కఠిన వలస వ్యవస్థవిధానాలు

# ట్రంప్ కోసమే తప్పుకున్న వివేక్!

గన్ని మోహన్

అమలుకు తెస్తామని, సామూహిక వలసలు అరికట్టడం, జన్మతఃపౌరసత్వహక్కును రద్దుచేస్తామని కూడా ప్రకటించారు. ఒబామాకేర్ ఆరోగ్యబీమాను రద్దు చేస్తామని, చైనాతో వాణిజ్యంపై కఠిన ఆంక్షలు కూడా అమలుకు తెస్తామని ప్రకటించారు. ఇప్పు డు అధ్యక్ష రేసులో నిక్కీ హేలితోపాటు ఫ్లోరిడా గవర్నర్ రాన్‌డిశాంటిస్‌కూడా ముందుకువస్తున్నా రు. ఇక డెమొక్రట్లపరంగా 81ఏళ్ల బైడెన్‌తోపాటు




వివేక్

మరికొందరు ఉన్నారు. డీన్‌ఫిలిప్స్ యుఎస్ కాంగ్రెస్‌కు మిన్నెసోటా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మారియాన్నే విలియమ్సన్,రాబర్ట్ ఎఫ్ కెన్నెడీ జూనియర్, కార్నెటల్ వెస్ట్,జిల్‌స్టీన్ తదితరులున్నప్పటికీ ప్రచారం పరంగా ఎక్కువగా వివేక్ రామస్వామి, నిక్కీ హేలీ, రాన్‌డిశాంటిస్‌లపేర్లే విని పించాయి. ఇప్పుడు వివేక్ రామస్వామి తప్పు కుంటున్నట్లు ప్రకటించడంతో డొనాల్డ్ ట్రంప్ అందరినీ వెనక్కినెట్టి అగ్రస్థానంలోకి దూసుకు వచ్చారు. వివేక తప్పుకోడానికి కూడా పలు కార ణాలు చెపుతున్నారు. ప్రచారం మొత్తం ఉన్నది ఉన్నట్లు కుండబద్దలుకొట్టినట్లు చెపుతూ వచ్చారు. అమెరికా మొట్టమొదట దేశభక్తుడే శ్వేతసౌధంలోకి రావాలన్నది అమెరికన్ల ప్రధానకలగా ఉందని భావించారు. తన ప్రచారంలో తమకు ఎవరు అధ్యక్షుడుగా కావాలన్నది బిగ్గరగా అరిచి మరీ తనకు స్పష్టం చేసారని, అందువల్లనే తాను తన ప్రచారాన్ని విరమించి డొనాల్డ్‌జేమ్స్ ట్రంప్‌కే మద్దతు నిస్తున్నట్లు తన సోషల్‌మీడియా ఖాతాలో ప్రకటించారు. ఒకప్పుడు ప్రచారంలో వివేక్ తాను ఎన్నికైన పక్షంలో ట్రంప్‌పై నమో దయిన అన్ని అభియోగాలను క్షమిస్తానని, శ్వేత సౌధంలోకి వచ్చిన మరు సటి రోజుననే ట్రంప్‌పై అభియోగాలు కొట్టి వేస్తానని చెప్పుకుంటూ వచ్చారు. అధ్యక్షబరిలో అభ్యర్థులయితే ఉన్నారు కానీ వచ్చే సంవత్సరం ఎన్నికలరేసులో తమతమ విధి విధానాలు ఎవ్వరూ ఇప్పటివరకూ స్పష్టం చేయలేదు. సరిహద్దుల్లో వలసలు అరికడతామని, మెక్సికో సరిహద్దుల్లో మరింత కఠినంగా వ్యవహరిస్తామని రెండే రెండు అంశాలు చెపుతూ వస్తున్నారు. ఎన్నికలకు మరింతగా వ్యవధి ఉన్నప్పటికీ బరిలో ఉన్న అభ్యర్థులు హఠాత్తుగా తప్పుకోవడంపైనే ఇపుడు రిపబ్లికన్ పార్టీ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అమెరికాలో స్థిరపడిన భారతీయ సంతతికి చెందిన వ్యాపారవేత్తగా వివేక్‌రామస్వామికి మంచి పేరుంది. ప్రచారంలో ముందు నుంచి పతాకస్థాయిలో దూసుకువచ్చిన రామస్వామి హఠాత్తుగా పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించడం వెనుక ట్రంప్ రాజకీయ వ్యూహం ఏమిటన్నదే అంతుబట్టకుండా ఉంది. అమెరికా అధ్యక్ష ఎన్ని కల్లో ఎక్కువభాగం రిపబ్లికన్లు, డెమొక్రాట్ల మధ్యనే గట్టిపోటీ జరుగుతుంది. అమెరికాలోని లోవ రాష్ట్రంనుంచి జరిగే అధ్యక్ష ఎన్నికల శ్రీకారం జరుగుతుంది. ఇక్కడి నుంచే రిపబ్లికన్ల అభ్యర్థుల్లో ట్రంప్‌కు ఎక్కువ సూచనలు కనిపించడంతోనే వివేక్ పోటీనుంచి తప్పుకున్నట్లు తెలుస్తోంది. మొత్తంగా చూస్తే ప్రపంచదేశాలన్నింటికీ అమెరికాలో జరిగే అధ్యక్ష ఎన్నికలు అత్యంత ప్రాధాన్యం కలిగిన అంశాలుగానే కనిపిస్తాయి. ఏడాది వ్యవధి ఉన్నప్పటికీ ఇప్పటినుంచే రేసులో అభ్యర్థులు తమతమ అవకాశాలను మెరుగుపరుచుకునే కసరత్తుల్లో పడటంతో ఇపుడు మరింతగా ఆసక్తిని పెంచుతున్నాయి. ఈవారంలో హఠాత్తుగా వివేక్‌రామస్వామి వైదొలగడం ఇపుడు బరిలోని అభ్యర్థులకు మింగుడు పడకుండా ఉంది.ఇదంతా ట్రంప్ రాజకీయమేనని వారంతా బలంగా విశ్వసించడానికి వివేక్ వ్యాఖ్యలు కూడా ఒక కారణం అనిచెప్పొచ్చు. ●

# ఉచితాలతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందా?

ఐ.వి.మురళీకృష్ణ శర్మ

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో రాష్ట్ర ప్రయోజనాలపై గొంతెత్తకుండా ఆంధ్రులకు అన్యాయం చేసిన రాజకీయ పార్టీలు ప్రత్యేక రాష్ట్రంలోనూ ప్రజలను మాయమాటతో మభ్యపెడుతున్నాయి. దీర్ఘకాలిక ప్రయోజనాలతో కాకుండా తాత్కాలిక ఉచిత హామీలు, పథకాలతో రాష్ట్రాభివృద్ధిని తిరోగమన దిశలో నడిపిస్తున్నారు. రాష్ట్రరాజకీయ నాయకులు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై దృష్టి సారించకుండా అధికారంలోకి వస్తే చాలన్నట్లు వ్యవహరిస్తున్నాయి పార్టీలు. రాబోయ 2024 అసెంబ్లీ ఎన్నికల కోసం రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు రాష్ట్రాభివృద్ధి కంటే గత రెండు పర్యాయాలు ఇచ్చినట్టే ఉచితవాగ్దానాలతోనే ముందుకొస్తుండడంతో రాష్ట్రప్రజలు వీరి హామీలపై కొత్తేముందని పెదవి విరుస్తున్నారు. జగన్ ప్రభుత్వం పోవాలి. బైబై వైసిపి అంటూ టిడిపి -జనసేన కూటమి ఏపీలో పెద్ద ఎత్తున ప్రచారం చేస్తోంది.వారు కోరుకున్నట్టే వైఎస్ఆర్‌సిపి స్థానంలో టిడిపి-జనసేన ప్రభుత్వం ఏర్పడితే జగన్ సర్కార్‌కు భిన్నంగా ప్రత్యేకంగా వీరేమిచేస్తారో అనే దానిపై స్పష్టత లేదు. ప్రస్తుతం వీరిస్తున్న వాగ్దానాలు, హామీలు, పథకాలను చూస్తే అధికారంలో పార్టీమారడం తప్ప ప్రత్యేక ప్రయోజనాలేమున్నాయని రాష్ట్ర ప్రజలు ఆలోచిస్తున్నారు. పీపుల్స్ పల్స్ సంస్థ బృందం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలించినప్పుడు ప్రజలు ఉచితం పేరెత్తితేనే మండిపడుతున్నారు. ఇంటింటికి పలు పథకాలతో డబ్బులు చేరుతున్నాయని చెబుతున్నారే కానీ, అందుకు పదింతలు నిత్యావసర ధరలు పెరిగాయని వారు ఆవేదన చెందుతున్నారు. మేము కష్టపడి పనిచేస్తాం, సోమరిపోతులను చేయకండి. మాకు ఉపాధి,అభివృద్ధి కావాలని ప్రజలు కోరుకుంటున్నారు. రాష్ట్రంలో పలు చోట్ల గతుకుల రోడ్లతో నడ్డివిరుగుతుందని ప్రయాణికులు భయపడుతున్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేయకపోవడంతో సాగునీరు అందక అన్నదాతలు కన్నీరు కారుస్తున్నారు. రాష్ట్రంలో కంటి ముందు కొట్టొచ్చినట్టు కనిపిస్తున్న అభివృద్ధి లేమి పరిస్థితుల మధ్య ఉచిత పథకాలు, హామీలంటేనే ప్రజలు ఆగ్రహంగా ఉన్నారు. ప్రధానంగా తాత్కాలిక ఉచితాలను ప్రజలు కోరుకోవడం లేదు. వారి జీవితాలు బాగుపడడానికి శాశ్వత పరిష్కారాలను ఆశిస్తున్నారు. ఇందుకు ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తేచాలని వేడుకుంటున్నారు. దీనికి భిన్నంగా రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం టిడిపి-జనసేన కూటమి కూడా గతంలో వైఎస్ఆర్ సీపీ చేసినట్టే ఆకర్షణీయమైన పథకాలనే ప్రకటిస్తోంది. కూటమిలో పెద్దన్న పాత్ర పోషిస్తున్న టిడిపి భవిష్యత్తుకు బాబు గ్యారెంటీ పేరుతో మహిళలకు నెలకు రూ.1500, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, నిరుద్యోగులకు నెలకు రూ.3వేల భృతి, రైతులకు ఏడాదికి రూ.20వేలు సాయం వంటివరాలను ప్రకటించింది. మరోవైపు జనసేన ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి పేరుతో పేదలకు ఉచితంగా ఆరు సిలిండర్లు అందజేస్తామని ప్రకటించింది. తెలుగుదేశం 18ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1500ఇస్తామనే హామీతో ఈ డబ్బుతోనే మా జీవితాలు గడుస్తాయా? మాకు జీవనోపాధి కల్పిస్తే గౌరవంగా బతుకుతామని అంటున్నారు. తెలంగాణలో ఇచ్చినట్టు మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణానికి బదులు చార్జీలు తగ్గించి, సౌకర్యాలు కల్పిస్తే ఇంటిల్లిపాది సుఖంగా ప్రయాణం చేస్తామంటున్నారు. ఉచిత గ్యాస్ కంటే సిలిండర్ల కంటే రేటు తగ్గిస్తే చాలంటూన్నారు. జగన్ సర్కార్ పోటీపడి టిడీపీ -జనసేన కూటమి వరాలను కురిపిస్తోంది. ఇప్పటికే ఉచితాల ప్రకటనలో వైఎస్ ఆర్‌సీపీయే ఛాంపియన్‌గా నెంబర్ 1 స్థానంలో ఉంది. అయితే రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారా?అంటే నిస్సందేహంగా లేరని క్షేత్రస్థాయి పరిస్థితులు తెలియజేస్తున్నాయి. జగన్ సర్కారుపై ప్రజలు తీవ్ర అసంతృప్తిని గుర్తించిన టిడిపి -జనసేన కూటమి భిన్నంగా ఆలోచించకుండా మరోసారి ఉచిత హామీలను ముందుకు తెస్తోంది. అటువంటి ఉచితాలు, వరాలను వీరు కూడా మళ్లీ ప్రకటిస్తుంటే జగన్‌కు బదులు మీకెందుకు ఓటేయ్యాలి? అని ప్రజలు టిడిపి -జనసేన కూటమిని ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల్లో పబ్బు గడుపుకొని బిచ్చమేసినట్లు ఉచితాలతో ఏపీ రాష్ట్రాభివృద్ధిని దశాబ్దకాలం వెనకకు నెడుతున్నారని ప్రజలు రాజకీయపార్టీలపై ఆగ్రహంగా ఉన్నారు. రాజకీయ పార్టీలు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాకుండా ప్రజల గురించి, రాబోయే తరాల గురించి ఆలోచించాలని, ఉచితాలతో రాష్ట్రాన్ని దివాలా తీయొద్దని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. 2014లో ఇదే తరహాలో ఆచరణాత్మకం కాని హామీలిచ్చి చంద్రబాబు నాయుడు 2019లో బొక్కాబోర్లా పడ్డారు. 2019లో ఇలాంటి అసాధ్యమైన వరాలు ఇచ్చి



అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దివాలా వైపు నడిపించిందని, ఆంధ్రప్రదేశ్ మరో శ్రీలంకలా ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతుందని గగ్గోలు పెట్టిన ప్రతిపక్షాలు ఇప్పుడదే బాటలో నడవడం ఎవరిని మోసం చేస్తున్నట్టు..? గత రెండు పర్యాయాలు ఆకాశమే హద్దుగా రాజకీయ పార్టీ లిస్తున్న హామీలతో విసుగెత్తిన రాష్ట్ర ప్రజలు ఇక ఉచితాలు వద్దు రాష్ట్రాభివృద్ధి కావాలని ముక్తకంఠంతో కోరుతున్నారు. జనసేన హామీ ఇచ్చినట్టు ప్రతి చేతికి 'పని' పథ కానికున్న ప్రాధాన్యతను గుర్తిస్తే ఉపాధితో పాటు వ్యవసాయ రంగం కూడా అభివృద్ధి పథంలో కొనసాగుతుంది. యువత వారి కాళ్లమీద వారు నిలబడేలా వారికి ఆర్థికసాయం అందిస్తూ చిన్న వ్యాపారాలకు ప్రోత్సాహమిస్తూ స్వయంగా వారు ఉపాధి పొందే విధంగా చేస్తే ఎవరో వస్తారు ఏదో చేస్తారు. ఏదో ఇస్తారని ఎదురు చూడకుండా సొంతంగా సంపాదించుకుంటూ సుఖంగా ఉంటారు.ప్రయివేట్ సెక్టార్ను ప్రోత్సాహించి నూతనంగా పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకొస్తే ఉపాధికల్పనతో రాష్ట్రం కూడా పురోగతిలో ఉంటుంది. జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగ నియామకాలు చేపట్టాలి.ఈచర్యలు తీసుకుంటే నిరుద్యోగ భృతివంటి ఆర్థిక భారమైన వరాల అవసరాలే ఉండవు. జనసేన చెప్పి నట్టు 'పతి చేనుకు నీరు' హామీని పరిశీలిస్తే సాగునీటి రంగానికి అధిక ప్రాధ్యానతనిచ్చి పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేయవచ్చు. చెరువులు, కుంటలు నిండేలా చర్యలు తీసుకోవాలి. రాష్ట్రం సస్యశ్యామలం అవుతుంది.జనసేన ఇచ్చిన ఇలాంటి హామీలపై పార్టీలు దృష్టిసారించి పూర్తిస్థాయిలో అమలు చేస్తే అన్నపూర్ణ లాంటి ఆంధ్రప్రదేశ్‌ను పస్తులు లేని రాష్ట్రంగా తీర్చిదిద్ది రాష్ట్రవ్యాప్తంగా వెళ్లేవలసలను ఆపవచ్చు.రాష్ట్ర విభజనతో ఇప్పటికే తీవ్రంగా నష్టపోయామని ప్రజలు బాధపడుతున్నారు.విభజనతో కష్టాల్లోఉన్న ఆంధ్రప్రదేశ్‌ను అనుభవజ్ఞులైన చంద్రబాబునాయుడు గాడిన పెడుతారనిప్రజలు ఆశించి 2014లో అందలమెక్కిస్తే ఆచరణకానీ హామీలతో మరోసారి అధికారమే లక్ష్యంగా పాలనసాగించారు. చంద్రబాబు హయాంలో ఆశించిన మేరకు రాష్ట్రంఅభివృద్ధి కాకపోవడంతో అసంతృప్తిచెందిన ఆంధ్రులు 2019లో యువకుడైన జగన్‌కు ఒక్క చాన్స్ ఇచ్చారు. 2024లో మరోసారి పగ్గాలు చేపట్టడమే ధ్యేయంగా జగన్ కూడా ఉచితవరాలకే అధికప్రాధాన్యతిచ్చి రాష్ట్రఅభివృద్ధిని అటకెక్కించారు.అశాస్త్రీయమైన విభజనతో నష్టపోయిన రాష్ట్రాన్ని తిరిగిపట్టాలపై ఎక్కించకుండా, దూరదృష్టి లేకుండా పోటీపడుతోంది. ఉచితాలతో అరచేతిలో స్వర్గంచూపిస్తూ రాజకీయనేతలు మమ్మల్ని ఇంతకాలం మాయమాటలతో వంచించారు. మీరిచ్చే తాత్కాలిక ఉచితాలొద్దు.మేమూ చెమటోడుస్తాం పరిశ్రమలు తీసుకురండి ఉపాధితోపాటు రాష్ట్రాభివృద్ధికి చేయిచేయి కలుపుదాం అని రాష్ట్రప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.బంగారు తెలంగాణ పేరుతో కెసిఆర్, స్వర్ణాంధ్రప్రదేశ్ పేరుతో చంద్రబాబు అధికారంలోకి వచ్చినా తెలుగు ప్రజల బతుకులు బంగారమయం కాకపోగా వారి పరిస్థితులు పెనం పైనుండి పొయ్యిలో పడ్డట్టు అయ్యింది.రెండు రాష్ట్రాల్లో రెండు పార్టీలు గతంలోప్రజలచే తిరస్కరించబడ్డాయని అధికారం కోసం కాచుకొని కూర్చున్న టిడిపి-జనసేన కూటమి గుర్తించాలి. దీని నుండి వారు గుణపాఠాలు నేర్చుకోకుండా, దీర్ఘకాలిక ప్రణాళికలతో కాకుండా తాత్కాలిక ఉపశమనాలతోనే ముందు కెళ్తే ఆంధ్రప్రదేశ్ మరోసారి రాజకీయ పార్టీల చేతిలో దగా పడడంతో పాటు భావితరాలకు కూడా తీవ్ర అన్యాయం జరగడం ఖాయం. ●

21-1Pg5exHMNWJQE:Layout 1 1/1/02 6:06 AM Page 1



# అమెరికాను వణికిస్తున్న మంచు తుఫాను

## 50 మంది మృత్యువాత



**వాషింగ్టన్, జనవరి 20:** ఈ శీతాకాలంలో అగ్ర రాజ్యం అమెరికాను మంచు తుఫాను వణికిస్తోంది. గతవారం రోజులకుపైగా అక్కడ భారీగా ఎడతెరిపిలేని మంచు కురుస్తోంది. రహదారులపై దట్టమైన మంచు పేరుకుపోయింది. దీంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. అమెరికాలోని పలు రాష్ట్రాల్లో ఈ శీతాకాలపు తుఫాను కారణంగా పదుల సంఖ్యలో మరణాలు సంభవించినట్లు యుఎస్ మీడియా శుక్రవారం వెల్లడించింది. వాతావరణ ప్రతికూల పరిస్థితులు కారణంగా సుమారు 50 మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపింది.

శీతల ఉష్ణోగ్రతలు, చలిగాలులు, దట్టమైన మంచు పేరుకుపోయిన రహదారులపై జరిగిన ఘోర ప్రమాదాల కారణంగా ఈ మరణాలు నమోదైనట్లు పేర్కొంది.

టెన్నసీ రాష్ట్రంలో 14 వాతావరణ సంబంధిత మరణాలు నమోదైనట్లు ఆ రాష్ట్ర ఆరోగ్య విభాగం వెల్లడించింది. అదేవిధంగా మక్కా తీర్థయాత్రకు వెళ్లి తిరిగి వస్తున్న ఐదుగురు మహిళలు మంగళవారం పెన్సిల్వేనియా హైవేపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించినట్లు పోలీసులు తెలిపారు. కెంటుకీలో కూడా ఐదు మరణాలు సంభవించినట్లు ఆ రాష్ట్ర గవర్నర్ అండీ బెషీర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇక ఒరెగాన్ రాష్ట్రంలో మంచు తుఫాను సమయంలో విద్యుత్ పవర్‌లైన్ ఆగి ఉన్న కారుపై పడటంతో విద్యుదాఘాతానికి గురై ముగ్గురు వ్యక్తులు మరణించినట్లు పోర్ట్‌ల్యాండ్ నగర అగ్నిమాపక విభాగం తెలిపింది. ఇల్లినాయిస్, కాన్సాస్, న్యూహాంప్‌షైర్, న్యూయార్క్, విస్కాన్సిన్, వాషింగ్టన్ తదితర రాష్ట్రాల్లో కూడా మరణాలు నమోదైనట్లు యుఎస్ మీడియా వెల్లడించింది.

మధ్య పశ్చిమప్రాంతంలో మంచు తుఫాను ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. పసిఫిక్ నార్త్‌వెస్ట్, రాకీ పర్వతాలు, న్యూ ఇంగ్లాండ్, పశ్చిమ న్యూయార్క్‌లోని కొన్ని ప్రాంతాల్లో తుఫానుప్రభావం అధికంగా ఉన్నట్లు తెలిపారు. న్యూయార్క్‌లోని బఫెలో సమీపంలోని ఐదురోజుల వ్యవధిలో సుమారు 75 అంగుళాల (1.9 మీటర్లు) మంచు కురిసిందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. మంచు తుఫాను కారణంగా అమెరికాలోని అన్ని రాష్ట్రాల్లో పాఠశాలలను అధికారులు మూసి వేశారు. ఈ మంచుతుఫాను ప్రభావం విద్యుత్ సరఫరాపై కూడా తీవ్ర ప్రభావం చూపింది. తుఫాను వల్ల లక్షలాది మంది ప్రజలు అంధకారంలో చిక్కుకున్నారు. ఒక్క ఒరెగాన్ రాష్ట్రంలోనే 75 వేలఇళ్లకు విద్యుత్ సరఫరా ఆగిపోయింది. దీంతో ఆరాష్ట్ర గవర్నర్ అత్యవసర పరిస్థితిని ప్రకటించారు.

మరోవైపు చలిగాలులతీవ్రత కారణంగా 1.5కోట్ల మంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ తుఫాను కారణంగా వెయ్యికిపైగా విమానాలు రద్దయ్యాయి. మరో 8వేల విమానాలు ఆలస్యంగా రాకపోకలు సాగిస్తున్నాయి. పలు విమానాల ల్యాండింగ్, టేకాఫ్‌ను నిలిపివేశారు. వందలాది మంది ప్రయాణికులు గంటల తరబడి విమానాశ్రయాల్లో చిక్కుకుపోయారు. ఈ వారాంతంలో మంచు ప్రభావం అధికంగా ఉంటుందని ఆ దేశ వాతావరణ విభాగం తెలిపింది.

# జమిలి ఎన్నికలకు వెళ్తే.. ప్రతి 15యేళ్లకు రూ.10 వేల కోట్ల వ్యయం

## ఎన్నికల సంఘం అంచనా



**న్యూఢిల్లీ, జనవరి 20:** లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహించేందుకు కేంద్రం కసరత్తు ముమ్మరం చేసిన విషయం విదితమే. దీనిపై కేంద్ర ఎన్నికల సంఘం (సిఇసి) అభిప్రాయం తెలియజేసింది. జమిలి ఎన్నికలకు వెళితే.. ప్రతి 15 యేళ్లకు ఓసారి కొత్త ఇవిఎంలు కొనుగోలు చేయాల్సి వస్తుందని, అందుకు రూ. 10వేల కోట్ల చొప్పున ఖర్చు అవుతుందని అంచనా వేసింది. జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు కేంద్ర న్యాయ శాఖ .. ఎన్నికల సంఘానికి ప్రశ్నావళిని పంపింది. దానికి ఇసి ఇటీవల సమాధానం తెలియజేసింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. ఎలక్ట్రానిక్స్ ఓటింగ్ యంత్రాలు గరిష్ఠంగా 15 యేళ్లు పనిచేస్తాయి. జమిలి ఎన్నికలను నిర్వహిస్తే.. ఒక సెట్ యంత్రాలను వాటి జీవిత కాలంలో మూడుసార్లు ఉపయోగించాల్సి ఉంటుంది. ఒకవేళ జమిలి ఎన్నికలకు వెళ్తే.. ప్రతి పోలింగ్ కేంద్రానికి రెండు సెట్ల ఇవిఎంలు కావాలి. ఒకటి లోక్‌సభ స్థానానికి, మరొకటి అసెంబ్లీ స్థానానికి అవసరం. అయితే గత అనుభవాలను పరిశీలిస్తే.. సమస్యాత్మక యంత్రాల స్థానంలో కొత్త వాటిని భర్తీ చేసేందుకు కొన్ని కంట్రోల్ యూనిట్లు (సియు), బ్యాలెట్ యూనిట్లు (బియు), వివిప్యాట్ మెషిన్లను అదనంగా రిజర్వు చేయాల్సి ఉంటుంది. కనీసం ఒక ఇవిఎంకు ఒక బియు, సియు, వివిప్యాట్ అవసరం. జమిలి ఎన్నికలకు వెళితే కనిష్ఠంగా 46,75,100 బ్యాలెట్ యూనిట్లు, 33,63,300 కంట్రోల్ యూనిట్లు, 36,62,600 వివిప్యాట్ యంత్రాలు కావాలి. 2023 ప్రారంభం నాటికి ఇవిఎం ధరను పరిశీలిస్తే.. ఒక్కో బ్యాలెట్ యూనిట్ ధర రూ. 7900. కంట్రోల్ యూనిట్ ధర రూ. 9,800, వివిప్యాట్ ధ రూ. 16 వేలుగా ఉంది. ఈ లెక్కన, జమిలి ఎన్నికలకు వెళ్తే ప్రతి 15 యేళ్లకు ఓసారి కొత్త ఇవిఎంలను కొనాలి. వాటికి రూ. 10 వేల కోట్ల చొప్పున ఖర్చవుతుంది. ఇక ఒకేసారి ఎన్నికలను నిర్వహించాలనే అదనపు పోలింగ్, భద్రతా సిబ్బంది, ఇవిఎంల స్టోరేజీ సదుపాయాలు, మరిన్ని వాహనాలు అవసరమవుతాయని ఎన్నికల సంఘం పేర్కొంది. కొత్త యంత్రాల తయారీ, రవాణా, ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకుంటే 2029 నుంచే జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యమవుతుందని అభిప్రాయపడింది. ఒకే దేశం- ఒకే ఎన్నిక కోసం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కేంద్రం కమిటీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు ఈ కమిటీ సన్నాహాలు ప్రారంభించింది. ఇందుకోసం ఇటీవల ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించింది.

# ఇండో మైన్మార్ సరిహద్దుకు కంచె నిర్మాణం

## అసోంలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా



**గువాహతి,జనవరి 20:** మైన్మార్‌వైపునుంచి భారత్‌లోకి స్వేచ్ఛగా జరుగుతున్నచొరబాట్లను అరికట్టేందుకు మైన్మార్‌తో భారత్ సరిహద్దు మొత్తం కంచె నిర్మిస్తున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వెల్లడించారు. మైన్మార్ జుంటా ప్రభుత్వ హయాంలో అక్కడ తెగలమధ్య జరుగుతున్న ఘర్షణలనుంచి తప్పించుకునేందుకు వందల సంఖ్యలో సైనికులు భారత్‌లోకి వచ్చేస్తున్నారని, దీనివల్ల వలసల సమస్య ఎదురవుతోందని, పౌరసత్వ సమస్యలు కూడా పెరుగుతున్నాయని అమిత్‌షా అన్నారు. బంగ్లాదేశ్‌తో భారత్‌కు ఉన్న సరిహద్దులో కంచె నిర్మించిన తరహాలోనే మైన్మార్ సరిహద్దుకు కూడా కంచె నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. సుమారు 600కిపైగా మైన్మార్ సైనికులు గడచిన మూడేళ్లగా భారత్‌లోకి వచ్చారని, మిజోరమ్‌లోని లాంగ్ట్‌లాయ్ జిల్లాలో వారంతా ఆశ్రయం పొందుతున్నారని ఆయన అన్నారు. మైన్మార్‌లో వారి సైనిక స్థావరాన్ని అరకాన్ ఆర్మీ మిలిటెంట్లు స్వాధీనంచేసుకోవడంతో సాయుధ తిరుగుబాటుకు జడిని సైనికకులు అక్కడినుంచి పరారయి భారత్‌లోకి వచ్చేస్తున్నట్లు తెలిపారు. పశ్చిమ మైన్మార్‌ప్రాంతంలోని రాఖైన్‌నుంచి ఎక్కువ మంది సైనికులు తరలివస్తున్నారన్నారు. వీటిని అరికట్టేందుకు సరిహద్దు వెంబడి పూర్తిగా కంచెను నిర్మించనున్నట్లు చెప్పిన కేంద్ర హోంమంత్రి దీనితో స్వేచ్ఛగా భారత్‌లో ప్రవేశించడాన్ని కట్టడిచేయగలు గుతామన్నారు. 1970 నుంచి ఈప్రాంతంలో స్వేచ్ఛగా వలసవచ్చే ప్రాంతంగా మారుతోం దన్నారు. భారత్ మైన్మార్ సరిహద్దుల్లోని కుటుంబాల్లో అటునుంచి ఇటు ఇటునుంచి అటుస ంబంధాలు కలిగి ఉన్నవారేనన్నారు. అలాగే మిజోరమ్‌ప్రభుత్వం కూడా ఇతర దేశాలనుంచి వస్తున్న సైనికులను వారి స్వదేశానికి పంపించేందుకు సత్వర ఏర్పాట్లుచేయాలని ఒత్తిడి తెస్తున్నదని, వాస్తవ పరిస్థితుల దృష్ట్యా అందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. 2021లో తిరుగుబాటుతో మైన్మార్ సైనిక జనరల్స్ విషమ పరీక్షను ఎదుర్కొంటున్నారు. గత ఏడాదిఅక్టోబరునుంచి మైనార్టీ తెగకు చెందిన సాయుధ తిరుగుబాటు మిలిటెంట్లు సైనిక చర్యను ఎదుర్కొంటుండటంతో కొన్ని పట్టణాలు, మిలిటరీ స్థావరాలు కూడా వారిపరం అయ్యాయి. దీనితో సైనికులు విధిలేనిపరిస్థితుల్లో అక్కడినుంచి సరిహద్దుదేశాల్లోని సురక్షిత స్థావరాలకు చేరుకుంటున్నారు.

# అయోధ్యలో వివిపి ఉచిత ప్రసాదం అంటూ ఆన్‌లైన్ మోసాలు!




**లక్నో, జనవరి 20:** జనవరి 22 సోమవారం అయోధ్య రామ మందిరాన్ని అట్టహాసంగా ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించి ఆలయ అధికారులు, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ సిబ్బంది అన్ని ఏరాట్లు దాదాపు పూర్తి చేశారు. అయితే రామాలయం ప్రారంభోత్సవానికి ముందు, సోషల్ మీడియాలో వివిధ రకాల ఆన్‌లైన్ మోసాల గురించి కొన్ని వార్తలు బయటకొచ్చాయి. ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్స్‌లలో ప్రసాదం, వివిపి ఎంట్రీ పేరుతో సైబర్ నేరగాళ్లు చాలామంది ప్రజలను మోసం చేయడం ప్రారంభించారు. ఇలాంటి మోసాల పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని సైబర్ నిపుణులు సూచిస్తున్నారు. అయోధ్య రామ మందిరంలో వివిపి పాస్ జారీ చేస్తున్నట్లు, ఇటీవల వాట్సాప్‌లో మెసేజ్ చక్కర్లు కొడుతున్నాయి. రామ మందిర్ అభియాన్ పేరుతో ఉన్న ఎపికె ఫైల్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని యూజర్లను కోరుతున్నారు. అయితే ఇదంతా అవాస్తవమని పొరపాటున కూడా ఆ లింకుపై క్లిక్ చేయకూడదని దాన్ని ఎవరూ డౌన్‌లోడ్ చేసుకోవద్దని సైబర్ నిపుణులు వెల్లడించారు. ఎందుకంటే ప్రభుత్వం రామ మందిరానికి సంబంధించి ఇప్పటి వరకు ఎలాంటి యాప్‌ను రూపొందించలేదు. కాబట్టి వివిపి ఎంట్రీ పాస్ గురించి వస్తున్న మెసేజ్‌ల గురించి జాగ్రత్తగా ఉండాలని అధికారులు కోరారు. ఒకవేళ మీరు ఈ యాప్‌ను ఫోన్లో డౌన్‌లోడ్ చేస్తే మీ వ్యక్తిగత డేటా చోరీకి గురయ్యే అవకాశం ఉంది. సోషల్ మీడియాలో రామ మందిరం పేరిట అనేక నకిలీ పేజీలు క్రియేట్ అయ్యాయని విశ్వ హిందూ పరిషత్ అధికార ప్రతినిధి వినోద్ బన్సాల్ తెలిపారు. అక్కడ రామ మందిర నిర్మాణానికి సంబంధించి యూజర్లనుంచి విరాళాలు తీసుకుం టున్నారు. ఇలాంటి ఫేక్ సోషల్ మీడియా పేజీల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. రామ మందిరం ప్రసాదం ఉచితంగా లభిస్తుందా? అంటే అవుననే సమాధానం వినిపించడం గమనార్హం. ఇందుకు సంబంధించి తాజాగా ఓ వెబ్‌సైట్ అలాంటి క్లెయిమ్ చేసింది. డెలివరీ ఫీజుగా 50రూపాయలు వసూలు చేస్తున్నారు. అయితే మీడియా నివేదికల ప్రకారం, వెబ్‌సైట్‌ప్రభుత్వానికి లేదా ఆలయ అధికారులకు సంబంధించింది కాదు. కాబట్టి ఏదైనా వెబ్‌సైట్లో డబ్బు లేదా వ్యక్తిగత సమాచారం ఇచ్చే ముందు అన్నింటినీ ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకోవాలి. వివిధ ఈ కామర్స్ వెబ్‌సైట్స్ రామ మందిరం ప్రసాదం పేరుతో ప్రసాదం ప్యాకెట్లను విక్రయించడం ప్రారంభించాయి. ఆలయ ప్రారంభోత్సవానికి ముందే డబ్బులు కాజేసేందుకు మోసగాళ్లు కుట్రలు పన్నుతున్నారు. అయితే జనవరి 22వ తేదీ తర్వాతే అయోధ్యలో రామ మందిరం ప్రారంభోత్సవం తర్వాతే ప్రసాదం అందుబాటులో ఉంటుందని చెబుతున్నారు. ఫేస్‌బుక్, వాట్సాప్‌లో రామ మందిరం కోసం విరాళాలు పంపమని అభ్యర్థనలు, క్యూఆర్ కోడ్ వస్తుంటే వాటిని అసలు నమ్మకండి. ఇవి పూర్తిగా అవాస్తవం. రామ మందిరం పేరిట ఈ రకమైన నకిలీ క్యూఆర్ కోడ్ మల్టీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్‌లో వ్యాపించింది. జనవరి 22వ తేదీ సోమవారం రామ మందిరాన్ని ప్రారంభించనున్నారు. ఆ తర్వాతే సాధారణ భక్తులకు, ప్రజలకు ఆలయంలో దర్శనానికి అనుమతి లభిస్తుంది. అందుకోసం ప్రభుత్వం, ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు. ఆలయం ప్రారంభమయ్యేంతవరకు ఎలాంటి ఆన్‌లైన్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు.

# అయోధ్య రాముడి వైరల్ ఫొటోలు నిజం కాదా?

## ప్రధాన అర్చకుడి సంచలన వ్యాఖ్యలు!

**అయోధ్య, జనవరి 20:** అయోధ్యలో రామ మందిర ప్రారంభోత్సవానికి మరో 24 గంటలు మాత్రమే మిగిలి ఉంది. రామాలయంలో రామ్ లల్లా విగ్రహాలు ప్రాణప్రతిష్ఠ కోసం ఎదురు చూస్తున్నాయి. ఈ మహాఘట్టాన్ని తిలకించేందుకు దేశంలో కోట్లాది మంది ప్రజలు ఎదురు చూస్తున్నారు. అదే సమయంలో అయోధ్యలో ప్రతిష్టించే రాముడి విగ్రహం ఇదేనంటూ కొన్ని ఫోటోలు వైరల్ అయ్యాయి. దేశవ్యాప్తంగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ ఫోటోల్ని చూసి భక్తులు కూడా తరిస్తున్నారు. ఈ సమయంలో అయోధ్య ట్రస్టు ప్రధాన అర్చకుడు బాంబు పేల్చారు. అయోధ్యలో రాముడి విగ్రహం పేరుతో వైరల్ అవుతున్న ఫోటోలు నిజం కాదంటూ శ్రీ రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ప్రధాన అర్చకుడు ఆచార్య సత్యేంద్ర దాస్ వెల్లడించారు. ప్రాణ ప్రతిష్ఠ పూర్తికాకముందే రాముడి విగ్రహం కళ్లు బయటపడలేవన్నారు. రాముడి కళ్లు కనిపించే విగ్రహం అసలు విగ్రహం కాదన్నారు. కళ్లు కనిపిస్తే ఆ కళ్లు ఎవరు బయటపెట్టారనే దానిపై విచారణ జరగాలన్నారు. అసలు ఈ విగ్రహం ఫోటోలు ఎలా వైరల్ అవుతున్నాయని దాస్ ప్రశ్నించారు. ఇవి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో ఈ ఫోటోలు వైరల్ అవుతుండడంతో పలువురు విఐపిలు కూడా వీటిని షేర్ చేశారు. అయితే విశ్వహిందూ పరిషత్‌తో పాటు అయోధ్య ఆలయ ట్రస్ట్ ఆఫీస్ బేరర్లు కూడా ఈ చిత్రాల లీక్‌ను ఖండించారు. ఇలా లీక్ అయిన ఓ ఫోటోలో కర్ణాటక నుంచి తెచ్చిన నల్లరాతితో చెక్కిన విగ్రహం కళ్ళు



కప్పబడి ఉంది. మరొక దానిలో విగ్రహం ముఖం కప్పబడి ఉంది. దీంతో భక్తుల్లో గందరగోళం నెలకొంది. అయితే విగ్రహాన్ని ఆలయంలో వైరల్ అవుతుండడంతో పలువురు విఐపిలు కూడా వీటిని షేర్ చేశారు. అయితే విశ్వహిందూ పరిషత్‌తో పాటు అయోధ్య ఆలయ ట్రస్ట్ ఆఫీస్ బేరర్లు కూడా ఈ చిత్రాల లీక్‌ను ఖండించారు. ఇలా లీక్ అయిన ఓ ఫోటోలో కర్ణాటక నుంచి తెచ్చిన నల్లరాతితో చెక్కిన విగ్రహం కళ్ళు కప్పబడి ఉంది. మరొకదానిలో విగ్రహం ముఖం కప్పబడి ఉంది. దీంతో భక్తుల్లో గందరగోళం నెలకొంది. అయితే విగ్రహాన్ని ఆలయంలో ఉంచడానికి కొన్ని రోజుల ముందు తీసిన చిత్రాలు ఇప్పుడు ప్రచారంలో ఉన్నాయని విహెచ్‌పి అధికారులు చెబుతున్నారు. పూర్తి విగ్రహం తొలి చిత్రాలు జనవరి 22న మాత్రమే అందుబాటులో ఉంటాయన్నారు.



# అయోధ్యకు పాక్ 'జైషే' ఉగ్ర ముఠా బెదిరింపులు

**అయోధ్య, జనవరి 20:** ఉత్తరప్రదేశ్‌లోని ఆధ్యాత్మిక నగరి అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠకు ముహూర్తం సమీపిస్తున్న వేళ వరుసగా బెదిరింపులు రావడం కలకలం రేపుతోంది. నిన్నటికి నిన్న అయోధ్యలో విధ్వంసం సృష్టిస్తామని ఖలిస్థానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూ హెచ్చరించాడు. తాజాగా పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రముఠా జైషే మహ్మద్ బెదిరింపులకు పాల్పడింది. బాబ్రీ మసీదు కూల్చివేత ఘటనలను ప్రస్తావిస్తూ, కల్లోల పరిస్థితులు ఉంటాయని హెచ్చరించింది. దీంతో భద్రతా బలగాలు అప్రమత్తమయ్యాయి. అయోధ్యలో హైఅలర్ట్ ప్రకటించారు. ప్రస్తుతానికి పరిస్థితులు అదుపులోనే ఉన్నాయని, భద్రతా పరంగా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని నిఘా వర్గాలు వెల్లడించాయి. అటు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉగ్రదాడులు జరిగే ముప్పు ఉండడంతో ఇప్పటికే దేశవ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేసినట్లు పేర్కొన్నారు. గతేడాది జనవరిలోనూ జైషే ఇలాంటి బెదిరింపులకు పాల్పడిన విషయం విదితమే. రామమందిర ప్రారంభోత్సవం నేపథ్యంలో అయోధ్యలో భద్రతను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న ఉత్తరప్రదేశ్ యాంటీ టెర్రరిజం స్క్వాడ్, ఇటీవల ముగ్గురు ఖలిస్థానీ సానుభూతిపరులను అరెస్టు చేసింది.

# పన్నూ హత్యకు కుట్రకేసు.. నిఖిల్ గుప్తా అప్పగింతకు చెక్‌రిపబ్లిక్ కోర్టు అనుమతి




**వాషింగ్టన్, జనవరి 20:** ఖలిస్థానీ ఉగ్రవాది, నిషేధిత 'సిఖ్స్ ఫర్ జస్టిస్' నేత గురుపత్వంత్ సింగ్ పన్నూ హత్యకు కుట్ర కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న భారతీయుడు నిఖిల్ గుప్తాను అమెరికాకు అప్పగించేందుకు చెక్‌రిపబ్లిక్ కోర్టు అనుమతించింది. దీనికి సంబంధించిన తుది నిర్ణయాన్ని ఆ దేశ న్యాయ మంత్రిత్వ శాఖకు వదిలేసింది. అమెరికా గడ్డపై పన్నూ హత్యకు కుట్ర జరిగిందని, దాన్ని తాము భగ్నం చేశామని ఇటీవల అగ్రరాజ్యం వెల్లడించిన విషయం విదితమే. ఈ కుట్ర కేసులో భారత్‌కు చెందిన నిఃల్ గుప్తా ప్రమేయం ఉందంటూ కొద్ది నెలల క్రితం అమెరికా అటార్నీ కార్యాలయం ఆరోపించింది. ఇందుకోసం అతడికి ఓ భారత ప్రభుత్వ అధికారి నుంచి ఆదేశాలు అందాయని యుఎస్ ఆరోపణలు చేసింది. దీన్ని భారత్ తీవ్రంగా పరిగణించింది. ఈ కేసులో అత్యున్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసి విచారణ జరుపుతామని ప్రకటిం చింది. మరోఐవపు 52 యేళ్ల నిఃల్ గుప్తాను గత యేడాది జూన్‌లో చెక్‌రిపబ్లిక్ అధికారులు అరెస్టు చేశారు. ప్రస్తుతం అతడు ప్రాగ్‌లోని ఓ జైల్లో ఉన్నాడు. నిఃల్‌ను తమకు అప్పగించాలని ఆ దేశంపై అమెరికా ఒత్తిడి తెస్తోంది. ఈ క్రమంలోనే చెక్‌రిపబ్లిక్ కోర్టు నుంచి అనుమతి లభించింది. దీనిపై అక్కడి న్యాయమంత్రిత్వ శాఖ ప్రతినిధి మీడియాతో మాట్లాడారు. ఈ అప్పగింతపై న్యాయమంత్రి తుది నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. దీనిపై మంత్రికి ఏవైనా సందేహాలు ఉంటే, సమీక్షనిమిత్తం సుప్రీంకోర్టుకు వెళ్లేందుకు అవ కాశముందని తెలిపారు. గుప్తా తరపు న్యాయవాదులు కూడా అప్పగింతకు వ్యతిరేకంగా ఇతర న్యాయ మార్గాలను ఆశ్రయించడానికి వీలుందని చెప్పారు.

# జార్ఖండ్ సీఎం నివాసంలోనే ఇడి విచారణ షురూ

## ఏక్షణంలోనైనా అరెస్టు చేసే అవకాశం

**రాంచి, జనవరి 20:** మనీలాండరింగ్ అభియోగాలపై ఏడుసార్లు సమన్లు జారీచేసినా హాజరుకాని జార్ఖండ్ సీఎం హేమంత్‌సోరెన్‌ను ఈడీ అధికారులు రాంచిలోని ఆయన అధికారిక నివాసంలోని సంబంధించి అందిన అనుచిత లబ్ధిని ఇతర మార్గాల్లోమళ్లించారన్న అభియోగాలు హేమంత్ సోరెన్‌పై నమోదయ్యాయి. 48 ఏళ్ల సోరెన్ జార్ఖండ్ ముక్తిమోర్చాకు ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ఏడుసార్లు ఈడీ సమన్లను పట్టించుకోని జార్ఖండ్ సీఎం ఎనిమిదవ సారి జారీచేసిన సమన్లకు స్పందించి ఆయన నివాసంలో విచారించవచ్చని తెలిపారు. దీనితో శనివారం మధ్యాహ్నంనుంచి ఈడీ అధికారులు సోరెన్‌ను ఆయన నివాసంలోనే విచారణచేస్తున్నారు. ఎలాంటి అనుచిత సంఘటనలు చోటుచేసుకోకుండా ఈడీ అధికారులకురక్షణగా సిఐఎస్ఎఫ్ బందోబస్తు ఏర్పాటుచేసారు. అలాగే ఎక్కువ రిజొల్యూషన్ కలిగిన బాడీ కెమేరాలు కూడా రప్పించారు. సోరెన్ నివాసం చుట్టూ జరిగే సంఘటనలను పట్టుకునేందుకు ఈకెమేరాలతో ఉన్న సిబ్బందిప నిచేస్తారు. అలాగేజెఎంఎం పార్టీకూడా తమ ఎమ్మెల్యేలతోకలిసి సిఎం నివాసంలోనేసమావేశం ఏర్పాటు చేసారు. ఈడీ సోరెన్‌జీని విచారిస్తోందని, మేం కూడా మా సమావేశం నిర్వహించుకున్నామని, భవిష్యత్తు కార్యాచరణపైచర్చలుజరిపామని ప్రశ్నలు తర్వాత చరనయలపైనే ఫోకస్ పెట్టినట్లు జెంఎంఎం ప్రధాన కారనయదర్శి సుప్రియో భట్టాచార్య తెలిపారు. జాంతారా ఎమ్మెల్యే ఇర్ఫాన్ అన్సారి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పార్టీ కార్యకర్తలనుసంయమనంతో ఉండాలని



చెప్పారన్నారు. తనను చూడగానే ఉద్వేగానికి లోనయ్యారని, పార్టీకేడర్ మొత్తం ఓర్పుతో ఉండాలనిచెప్పారన్నారు. ఈడీకి సమన్లజారీ, విచారణ అంశాలకు సంబంధించి గిరిజనులు నిరసనప్రదర్శనలు నిర్వహించడంపై భట్టాచార్య మాట్లాడుతూ అప్పటికప్పుడు జరిగిన సంఘటన అనిఅన్నారు. పార్టీపరంగా ఎలాంటి పిలుపు ఇవ్వలేదన్నారు. సీఎం నివాసానికి వంద మీటర్ల దూరంలో విల్లు, బాణాలతో అనేకమంది పార్టీకార్యకర్తలు కనిపించారు. జార్ఖండ్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేశ్ ఠాకూర్ మాట్లాడుతూ పార్టీ ఎమ్మెల్యేలు కూడా సోరెన్‌కు మద్దతుగా నిలిచారన్నారు. జార్ఖండ్ అడ్వకేట్ జనరల్ రాజీవ్‌రంజన్ డిజిపి అజయ్‌కుమార్‌సింగ్, డిప్యూటి కమిషనర్ రాహుల్ కుమార్ సిన్హా, ఎస్ఎస్‌పి చందన్‌కుమార్ సిన్హాలు కూడా సోరెన్ నివాసంలోనే ఉన్నారు. జార్ఖండ్‌లోని భూమాఫియాకు అక్రమంగా చట్టవిరుద్ధంగా భూమి బదలాయింపు జరిగిందని ఈడీ దర్యాప్తు చేస్తోంది. ఈకేసులో ఇప్పటివరకూ 14 మందిని అరెస్టుచేసారు. 2011 బ్యాచ్‌ఐఎఎస్ అధికారి ఛావిరంజన్ కూడా వీరిలో ఉన్నారు. ఆసమయంలో సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటి కమిషనర్‌గా వ్యవహరించారు. జార్ఖండ్ హైకోర్టు, ఢిల్లీ సుప్రీంకోర్టుల్లో హేమంత్‌సోరెన్ పిటిషన్‌దాఖలు చేసారు. ఈడీ చర్యల నుంచి తనకు రక్షణ కల్పించాలన్నారు. అయితేరెండు కోర్టులుకూడా వీటిని డిస్మిస్ చేసాయి. జార్ఖండ్ గవర్నర్ సిపి రాధాకృష్ణన్ ఈవారంలోనే మాట్లాడుతూ ఈడీ తన డ్యూటీ చేస్తోందని, సోరెన్ ఇందుకు సరైన సమాధానాలు ఇస్తే సరిపోతుందన్నారు. 81మంది సభ్యులున్న జార్ఖండ్ అసెంబ్లీలో అధికార సంకీర్ణనికి 47 స్థానాలున్నాయి. 29 మంది ఎమ్మెల్యేలు జెఎంఎం, 17మంది కాంగ్రెస్, ఆర్జేడి, సిపిఎంఎల్‌నుంచి ఒక్కొక్కరు చొప్పున ఎమ్మెల్యేలు కూటమి ప్రభుత్వంలో ఉన్నారు.

# దేశంలో కరోనా తాజా కేసులు-313

## మరో ముగ్గురు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జనవరి20:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొన సాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 313 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ముగ్గురు మరణించారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,23,461కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,87,992మంది కోలుకోగా 2041మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,428కు చేరినట్లు కేంద్ర ప్రభు త్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,74,705కి చేరగా, 80,25,671 మంది వరకు కోలుకున్నారు. 1,48,579 మంది ప్రాణాలు కోల్పోయారు.

# ముంబయి ఎయిర్‌పోర్టులో 6.2 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం

**ముంబయి, జనవరి 20:** ముంబయి ఎయిర్‌పోర్టులో పెద్ద ఎత్తున డిఆర్ఐ అధికారులు నిర్వహించినసోదాల్లో డ్రగ్స్ పట్టుబడ్డాయి. 628 గ్రాముల కొకైన్‌ను గుర్తించిన అధికారులు మార్కెట్లో వీటి విలువలు 6.2 కోట్లుగా ఉంటుందని వెల్లడించారు. వెనిజులా నుంచి ఛత్రపతి శివాజీ మహారాజ్ ఇంటర్నేషనల్ విమానాశ్రయంలో దిగిన ప్రయాణీకుడిని సోదాచేయడంతో ఇదంతా పట్టుబడింది. ఇదొక ఇంటర్నేషనల్ మాఫియా సిండికేట్ అని తదుపరి భాగస్వాములుకోసం దర్యాప్తును కొనసాగిస్తున్నట్లు తెలిపారు. భారత్‌కు విదేశాలనుంచి అక్రమంగా డ్రగ్స్‌ను సరఫరా చేయడంపై డిఆర్ఐ అధికారులు ఇటీవలి కాలంలో పెద్ద ఎత్తున నిఘా పెంచారు. అన్ని ఎయిర్ పోర్టుల్లోను సోదాలు పెంచడంతో స్మగ్లర్లు పట్టు బడుతున్నారు. విశ్వసనీయ సమాచారం అందుకోవడంతో వెనిజులా ప్రయాణీకుడిని తనిఖీచేసిన డిఆర్ఐ అధికారులకు ఆతడు డ్రగ్స్ రవణా చేస్తున్నట్లు తెలిసింది. మొత్తం 57 గుళికల రూపంలో 628 గ్రాముల కొకైన్ ఆతనివద్ద లభించింది. వీటివిలువ మార్కెట్లో 6.2 కోట్ల వరకూ ఉంటుందని తేలింది. నార్కోటిక్స్ డ్రగ్స్ అండ్ సైకోట్రోఫిక్ సబ్‌స్టాన్సస్ యాక్ట్ ఎన్‌డిపిఎస్ చట్టం పరిధిలోకేసు నమోదు చేసి అరెస్టుచేసారు. ప్రస్తుతం జ్యుడిషియల్ కస్టడీలో ఉన్నట్లు అధికారులు తెలిపారు.

## పొట్టకూటికై వలసవెళ్లి..తనువుచాలించి..!



కొయ్యూరు, జనవరి20, ప్రభాతవార్త

పొట్టకూటికై వలసవెళ్లిన ఓ కూలీ మృతిచెందిన సంఘటనిది. మండలంలోని అంతాడ పంచాయితీ, మునసల గ్రామానికి చెందిన పొటుకూరి వెంకటస్వామి కూలీపనికోసం గత ఏడాది డిసెంబర్2న నంద్యాల జిల్లాకు వెళ్లడం జరిగింది. అయితే అటుపై వెంకటస్వామి అదృశ్యమైనట్టు కుటుంబసభ్యులు ఆందోళనచెందుతూ పలుచోట్ల అతని ఆచూకికై ప్రయత్నించడం జరిగింది. అయితే నందికొట్కూరు బస్‌స్టేషన్‌లో జనవరి9న వెంకటస్వామి మృతిచెందినట్టు అక్కడి పోలీసు విచారణలో నిర్ధారణైనట్టు మృతుని కుటుంబీకులు తెలిపారు. అయితే మృతుని కుమారుడైన మండల ఎపిగిరిజనసమాఖ్య కార్యదర్శి వెంకీ, అలాగే నానాజీ, దేముడు మేస్త్రీ తదితరులు నంద్యాల వెళ్లిన తరువాత ఈ విషయం వెల్లడైనట్టు కుటుంబీకులు వివరించారు. కాగా పొట్టకూటికని వలస వెళ్లిన వెంటకస్వామి ఇలా దిక్కులేని చావుకు గురవడంపై గ్రామంలో విషాధఛాయలు అలముకున్నాయి.

## 23మంది అంగనవాడీలు విధుల్లో చేరిక!

### చేరకపోతే నిబంధనల మేర చర్యలు : సిడిపిఓ విజయకుమారి

కొయ్యూరు, జనవరి20, ప్రభాతవార్త



కొయ్యూరు ప్రాజెక్టులోని 241మంది కార్యకర్తలు, హెల్పర్లలకుగాను ఈనెల 20తేదీ సాయంత్రానికి 23మంది విధుల్లో చేరినట్టు కొయ్యూరు ఐసిడిఎస్ సిడిపిఒ విజయకుమారి తెలిపారు. మండలకేంద్రంలో అంగనవాడి కార్యకర్తలు, హెల్పర్లు గతకొన్నిరోజులుగా నిర్వహిస్తున్న దీక్షాశిబిరం వద్దకు సూపర్‌వైజర్లు, సిబ్బందితో కలిసి వెళ్లిన సిడిపిఒ విజయకుమారి ఉన్నతాధి కారుల యొక్క ఆదేశాలను వివరించారు. ఈనెల20తేదీ సాయంత్రానికల్లా విధుల్లో చేరనివారి స్థానే కొత్తవారిని రిక్రూట్ చేయడం జరుగుతుందంటూ వివరించారు. అయితే ఈనేపథ్యంలో సాయంత్రానికల్లా ఒక్కొక్కరుగా కార్యకర్తలు,హెల్పర్లు మొత్తంమీద 23మంది విధుల్లో చేరినట్టు సిడిపిఒ విజయకుమారి వివరించారు. సూపర్‌వైజర్లు కొండమ్మ, సునీత, ప్రవీణ్, నాయుడు పాల్గొన్నారు.

### విధుల్లో ఎవరూ చేరలేదు : సిఐటియునేత ఎస్.సూరిబాబు

ఇదిలా ఉండగా 23మంది వర్కర్లు, హెల్పర్లు విధుల్లో చేరారనడంలో ఎటువంటి వాస్తవంలేదని, ఇది కేవలం అధికారుల అభూతకల్పన మాత్రమేనని మండల సిఐటియునేత ఎస్.సూరిబాబు తెలిపారు.మండలంలోని అందరు వర్కర్లు, హెల్పర్లను వాకబుచేసామని, విధుల్లో చేరామని ఎవరూ చెప్పలేదని ఆయన వివరించారు. సుమారు 10మంది వివిధ వ్యక్తిగత,అనారోగ్య కారణాలతో మాత్రమే నిరశన కార్యక్రమంలో శనివారం పాల్గొనలేదని ఎస్.సూరిబాబు తెలిపారు.

## క్రికెట్‌లో 'చీడిపాలెం'..వాలీబాల్‌లో 'బూదరాళ్ల'

### రసవత్తరంగా సాగిన 'ఆడుదాం..ఆంధ్ర' ఫైనల్స్

కొయ్యూరు, జనవరి20, ప్రభాతవార్త



గతకొన్నిరోజులుగా మండల కేంద్రంలో నిర్వహి స్తున్న 'ఆడుదాం..ఆంధ్ర' క్రీడాపోటీల్లో భాగంగా శనివారం క్రికెట్, వాలీబాల్, కబడ్డీ ఫైనల్స్ పోటీలు రసవత్తరంగా సాగాయి. క్రికెట్ ఫైనల్స్ చీడిపాలెం, ఆడాకుల జట్లమద్య జరగ్గా, చీడిపాలెం విన్నర్స్‌గా నిలిచారు. అలాగే వాలీబాల్ బూదరాళ్ల, కొయ్యూరు జట్లమద్య జరగ్గా బూదరాళ్ల విన్నర్స్‌గా నిలిచారు. కబడ్డీ ఎం.మాకరవం, కొండగోకిరి జట్లమద్య సాగగా, కొండగోకిరిజట్టు విజేతగా నిలిచింది. ఇంకా షటిల్ ఫైనల్ పోటీలు శనివారం నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేసారు. ఇలా ఉండగా క్రికెట్ విన్న ర్స్‌గా నిలిచిన చీడిపాలెం టీంను సర్పంచ్ నత్తూరు సోమన్నదొర అభినం దించారు. వాలీ బాల్‌లో విజేతగా నిలిచిన బూద రాళ్లటీం ను పిఎసి ఎస్‌చైర్మన్ సుమర్ల సూరిబాబు అభినం దనలతో ముంచెత్తారు.


# CLASSIFIEDS

వార్త VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ **I, Bandari Ravi Sankar** S/o Bandaru Viswanadham R/O 19-34-1/A, Rangireeju Veedhi, Vizag changing my name from Bandari Ravi Sankar to Bandaru Ravi Sankar S/o Bandaru Viswanadham henceforth being called as **Bandaru Ravi Sankar** for all purposes.

(Ro.No.45827)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



**పంజాబ్ నేషనల్ బ్యాంక్ punjab national bank** (భారత ప్రభుత్వరంగ సంస్థ)

సర్కిల్ శాస్త్రా సెంటర్, డి నెం.9-1-45/2/9/1, 8వ అంతస్తు, ఎమ్‌విఆర్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003.

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు**

టు:

**(1). దూపగుంట్ల రమేష్ మరియు దూపగుంట్ల రాధిక**, బ్లాక్ సి-C-501, వసంత్ విహార్, కొమ్మాది, మధురవాడ, విశాఖపట్నం-530048. **(2). దూపగుంట్ల రమేష్ మరియు దూపగుంట్ల రాధిక**, హేమ అబోడ్స్, మెలోడిక బ్లాక్, ఫ్లాట్ నెం. 701, 7వ అంతస్తు, సర్వే నెం 3/4, ఎస్‌హెచ్ 5, డోర్ నెం. 39-6-71, బొత్స స్క్వేర్ అపార్ట్‌మెంట్, బిర్లా జంక్షన్ దగ్గర, మురళీనగర్, కప్పరాడ ఏరియా, విశాఖపట్నం.

డియర్ సర్/మేడమ్,

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (SARFAESI)లో సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు**

**విషయం:** పూర్వం ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ ఇప్పుడు పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఆశీలమెట్ట బ్రాంచ్ నుండి మీరు పొందిన హౌసింగ్‌లోన్ అకౌంట్ నెం. 10566011001872. మా ఆశీలమెట్ట బ్రాంచ్ నుండి దూపగుంట్ల రమేష్ మరియు దూపగుంట్ల రాధిక పొందిన ఋణసౌకర్యములు వివరములు దిగువన పేర్కొనబడినవి.

| లోన్ సౌకర్యం | లోన్ పరిధి | వడ్డీ రేటు | 31.12.2023 నాటికి బకాయి మొత్తం |
|---|---|---|---|
| హౌసింగ్ లోన్ 10566011001872 | రూ. 65,00,000/- | 9.50% | రూ. 66,12,026.60 + తేది 01.01.2024 నుండి తదుపరి వడ్డీ |

రిజర్వు బ్యాంకు వారి మార్గదర్శకాల ప్రకారం సదరు బకాయి వాయిదాలు/వడ్డీ/అసలు చెల్లించుటలో విఫలమైనందున సదరు ఖాతా (NPA) నిరర్థక ఖాతాగా తేది. 30.12.2023న వర్గీకరించడమైనది. 01.01.2024 తేదీ నాటి లెటర్ ప్రకారం పైన తెలిపిన ఋణసౌకర్యములకు సంబంధించి వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి మొత్తం బకాయిను, చెల్లించవలెనని కోరుచున్నాము/ఆదేశిస్తున్నాము.

తేది. 31.12.2023 నాటికి బ్యాంక్‌కు మీరు చెల్లించవలిసిన బకాయి మొత్తము **రూ. 66,12,026.60 (అక్షరాల అరవై ఆరు లక్షల పన్నెండు వేల ఇరవై ఆరు రూపాయలు మరియు అరవై పైసలు)** మరియు తేది. 01.01.2024 నుండి పూర్తి చెల్లింపు తేదీ వరకు కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం వడ్డీ & ఇతర ఛార్జీలు. పై సౌకర్యాల యొక్క బకాయి సెక్యూర్డ్ అయ్యేందుకు మీరు దిగువ **ఆస్తులు/అసెట్స్ తనఖా ద్వారా సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఏర్పరచినారు.**

గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, విశాఖపట్నం, ద్వారకానగర్ రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా మరియు జాయింట్ ఎస్‌ఆర్‌ఓ, కప్పరాడ గ్రామం, సర్వే నెం. ¾ భాగం, డోర్ నెం. 39-6-71, మొత్తం 4452.11 చ॥గ॥ లేదా 3722.54 చ॥మీ॥ స్థలంలో 1522.60 చ॥గ॥ లేదా 1273.09 చ॥మీ॥లలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 30 చ॥గ॥ లేదా 25.083 చ॥మీ॥ల వాటాతో 'మెలోడికా', సెమీ కమర్షియల్ మరియు రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్, 7వ అంతస్తులో ప్లింత్ ఏరియా 2400 చ॥అ॥ (ఉమ్మడి ఏరియాలు మరియు బాల్కనీలు కలుపుకొని), సబ్-సెల్లార్‌లో (రెసిడెన్షియల్ ఏరియా దిగువున) 100 చ॥అ॥ ఒక కారు పార్కింగ్ కలిగి శ్లాబ్ లెవల్ వరకు నిర్మించిన ఫ్లాట్ నెం. 701. ఫ్లాట్ ఆస్తికి హద్దులు: తూర్పు: శూన్యాకాశం, దక్షిణం: ఫ్లాట్ నెం 702, పడమర: ఉమ్మడి లాబీ మరియు లిఫ్ట్, ఉత్తరం: శూన్యాకాశం. మెలోడిక అపార్ట్‌మెంట్‌కు హద్దులు: తూర్పు: బొత్స స్క్వేర్ కాంప్లెక్స్, దక్షిణం: కమర్షియల్ టవర్ ఎక్సోటికా, పడమర: డ్రెయిన్‌తో రోడ్డు, ఉత్తరం: డిల్లేశ్వరరావు & కృష్ణారావుకు చెందిన స్థలం.

మేము మీకు SARFAESI చట్టం 2002 ప్రకారం ఈ నోటీసు జారీచేయుచూ మిమ్ములను మొత్తం బకాయి బకాయి మొత్తము **రూ. 66,12,026.60 (అక్షరాల అరవై ఆరు లక్షల పన్నెండు వేల ఇరవై ఆరు రూపాయల అరవై పైసలు)** మరియు తేది. 01.01.2024 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం వడ్డీ & ఇతర ఛార్జీలు పూర్తి చెల్లింపు తేదీ వరకు లెక్కించి ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలెనని కోరుచున్నాము.

అట్లు చేయక విఫలమైనచో చట్టబద్ధంగా బ్యాంకుకు గల ఇతర అధికారములు ఉపయోగించుటతో పాటు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (SARFAESI) లో సెక్షన్ సెక్షన్ 13(4) లోని ఏదైనా లేదా అన్ని హక్కులు ఉపయోగించుటకు బ్యాంకు వారు నిర్ణయించినారు.సెక్యూర్డు బకాయి చెల్లించనట్లయితే బ్యాంకువారు చర్యలు తీసుకొనుటకు నిర్ణయించిన ఆస్తులు వివరములు పైన తెలుపబడినవి.

సెక్షన్ 13, సబ్-సెక్షన్(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

దయచేసి గమనించవలసినది ఏమనగా సెక్షన్ 13(13) లోని నియమాల ప్రకారం మీరు నోటీసు స్వీకరించిన తదుపరి పై సెక్యూర్డు ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతరములు గా బదిలీచేయరాదు. అట్లు చేయుటకు బ్యాంకు అనుమతి తప్పనిసరి, దీనికి వ్యతిరేకంగా వ్యవహరించినచో సదరు చట్ట ప్రకారం స్టాట్యూటరీ ఇంజక్షన్ / రిస్ట్రెయింట్ ఉపయోగించబడును.


ఏదైనా కారణంగా సెక్యూర్డు ఆస్తులను సాధారణ వ్యాపారం కాక వేరే విధంగా అమ్మిన లీజుకి ఇచ్చిన దానివల్ల పొందిన సొమ్మును లేదా ఆదాయాలను బ్యాంకుకు డిపాజిట్/చెల్లింపులు చేయవలెను. అట్లు రాబట్టే సొమ్ములను ప్రత్యేకంగా ఖాతా నిర్వహించవలెను.


* మాకు ఇతర సెక్యూర్డు ఆస్తులపైకూడా చర్య తీసికొను హక్కు కలదు. * దయచేసి ఈ నోటీసులోని డిమాండ్ ప్రకారం అనుసరించి మీకు ఇబ్బందిలేకుండా చూసుకోవలెను. ఒకవేళ మీరు దీనికి వ్యతిరేకంగా వ్యవహరించినచో, తగిన చర్యలు తీసికొని మీ వద్ద నుండి బకాయి మొత్తం ఖర్చులు అయిన ఛార్జీలు కలిపి అన్నీ రాబట్టుకొనబడును. దీనికి మీరు బాధ్యులు. * ఈ నోటీసును ఎటువంటి పక్షపాతం లేకుండా, బ్యాంకు వారు డిఆర్‌టి/కోర్టు వారి ఎదుట చట్టబద్ధంగా చర్యలు తీసుకొనుటకు గల హక్కులకు భంగం లేకుండాను జారీచేయబడినది. * డిఆర్‌టి/కోర్టులో పెండింగ్‌లో ఉన్న దావా/వ్యాజ్యంపై బ్యాంక్ హక్కులకు ఎటువంటి భంగం కలుగకుండా ఈ నోటీసును ఎటువంటి పక్షపాతం లేకుండా జారీచేయబడినది.

తేది: 04.01.2024, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్


# ఘనంగా ఆడారి ఆనంద్‌కుమార్ పుట్టినరోజు వేడుకలు















విశాఖపట్నం, జనవరి 20, ప్రభాతవార్త

పారిశ్రామిక ప్రాంతంలోని 7వ వార్డులకు సంబంధించి వార్డు కార్పొరేటర్లు అధ్యక్షులు ఇన్చార్జిలు ఆధ్వర్యంలో 60వ వార్డు శ్రీహరిపురం గాంధీ మార్కెట్ వద్ద 60వ వార్డు కార్పొరేటర్ పి వి సురేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన వైసీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ కు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన పుట్టిన రోజు వేడుకల్లో ఆయన కేక్ కట్ చేసి అందరికీ అభినందనలు తెలియజేశారు. మీ అభిమానం కలకాలం ఉండేలా నన్ను ఆశీర్వదించి ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకునే విధంగా దీవించాలని అన్నారు. ఈకార్యక్రమంలో మాట్లాడుతూ వక్తలందరూ ఉక్తకంఠంతో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ మంచి సుగుణాలు ఉన్న వ్యక్తి ఎంతోమందికి విద్యా, ఆరోగ్య యువతకు ఉపాధి, క్రీడ సంబరాలు, మహిళ అక్కచెల్లెమ్మలకు దసరా, సంక్రాంతి, సంబరాలతో కానుకలు సొంత నిధులతో పేదలకు పెన్షన్ కులమతాలకతీతంగా ప్రతి పండుగలో తన వంతుగా ఎన్నో కార్యక్రమాలను చేస్తున్న ఆపద్బాంధవుడు ఆయన ఆడారి ఆనంద్‌కుమార్ అని కొని యాడారు. భవిష్యత్తులో ఇలాంటి వ్యక్తిని చట్టసభల్లో శాసన సభకు ఎన్నుకొని మన ఋణం తీర్చుకోవాలని పాల్గొన్న నాయకులు అందరూ ఆడారి ఆనంద్‌కుమార్‌కి నాయకత్వాన్ని బలపరిచి రాబోయే ఎన్నికల్లో మంచి మెజారిటీలతో గెలిపిస్తామని జన్మదిన సందర్భంగా పారిశ్రామిక ప్రాంత కార్పొరేటర్లు, నాయకులు, అందరూ కలిసి ఇచ్చే గిఫ్ట్ ఇది అని తెలియజేశారు. వైఎస్ఆర్ టియుసి జిల్లా అధ్యక్షులు కలిదిండి బద్రీనాధ్, స్థానిక కార్పొరేటర పివి సురేష్, జివిఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు బల్ల లక్ష్మణరావు, కార్పొరేటర్లు, గుండపు నాగేశ్వరరావు, గులివెందుల లావణ్య కొణతాల సుధా, మార్కెట్ కమిటీ చైర్మన్ బి ఎస కృష్ణ, జెసిఎస్ కన్వీనర్ మాజీ కార్పొరేటర్ పిల్ల కన్నబాబు, మండల క్లస్టర అధ్యక్షులు ఆంగరాం ప్రసాద్ మాజీ కార్పొ రేటర్‌లు పెద్ద ఎత్తున పార్టీ అభి మానను లు, మహిళలు, స్థానిక ప్రజలు, జింక్ ఆంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ జి కృష్ణ మూర్తి కనక మహా లక్ష్మీ దేవస్థానం ధర్మ కర్తల మండల సభ్యు లు మల్ల ధనలత, మార్కెట్ కమిటీ డైరె క్టర్లు చుక్క వరలక్ష్మీ తోనంగి వెంకట రమణి పాల్గొన్నారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

SME దొండపర్తి బ్రాంచ్, 43-9-193, మణి రెసిడెన్సీ, 2వ అంతస్తు, శ్రీకన్య థియేటర్ ఎదురుగా, రైల్వే న్యూ కాలనీ, విశాఖపట్నం-530016.

**స్వాధీనత నోటీసు**

(రూల్-8(1)) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా, **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME దొండపర్తి బ్రాంచ్ (కోడ్ : 63648), విశాఖపట్నం-530016** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ అక్టు 2002 ప్రకారము & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 3తో చదివే సెక్షన్ 13(12) ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు : 1) మెస్సర్స్ ఇండో ఇంజనీరింగ్ వర్క్స్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు పార్ట్‌నర్ శ్రీ ముక్కామల శ్రీహరి రావు,** డి.నెం.7(బి), బి-బ్లాక్, APIE, ఆటోనగర్, గాజువాక, విశాఖపట్నం-530012. **2) మెస్సర్స్ ఇండో ఇంజనీరింగ్ వర్క్స్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు పార్ట్‌నర్ శ్రీ ముక్కామల అమర్ రావు, తండ్రి. ఎమ్. శ్రీహరి రావు,** డి.నెం.50-50-29, బాలయ్య శాస్త్రి లే-అవుట్, విశాఖపట్నం-530013. **3) మెస్సర్స్ ఇండో ఇంజనీరింగ్ వర్క్స్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు పార్ట్‌నర్ శ్రీ ముక్కామల శ్రీహరి రావు,** డి.నెం.49-53-1/3/3, ఫ్లాట్ నెం.103, విష్ణు హిల్ వ్యూ అపార్ట్‌మెంట్, బి.ఎస్ లే-అవుట్, విశాఖపట్నం-530013. **4) శ్రీ ముక్కామల శ్రీహరి రావు పార్ట్‌నర్, ఇండో ఇంజనీరింగ్ వర్క్స్,** డి.నెం.49-53-1/3/3, ఫ్లాట్ నెం.103, విష్ణు హిల్ వ్యూ అపార్ట్‌మెంట్, బి.ఎస్. లే-అవుట్, విశాఖపట్నం-530013. **5) శ్రీ ముక్కామల అమర్ రావు, తండ్రి. ఎమ్. శ్రీహరి రావు,** డి.నెం.49-53-1/3/3, ఫ్లాట్ నెం.103, విష్ణు హిల్ వ్యూ అపార్ట్‌మెంట్, బి.ఎస్. లే-అవుట్, విశాఖపట్నం-530013. **హామీదారు : డా॥ మండవ రాజశ్రీ రావు అలియాస్ రాజశ్రీ, భర్త. శ్రీ కృష్ణ,** డోర్ నెం.8-6-54, ఎమ్.ఆర్.ఓ ఆఫీస్ వెనుక, గొల్లమూడి వారి వీధి, సత్తెనపల్లి-522403, గుంటూరు జిల్లా. **(ABL - CC A/c No.38474726087, GECL1.0 A/c No.39398303060, GECL .Extn. A/c No.40951256907)** వారు **తేది.19.10.2023** నాటికి చెల్లించవలసిన **బకాయి రూ.1,15,42,114.62 పై (అక్షరాల ఒక కోటి పదిహేను లక్షల నలభై రెండు వేల నూట పద్నాలుగు రూపాయల అరవై రెండు పైసలు మాత్రమే)** మరియు **తేది.20.10.2023** నుండి తదుపరి వడ్డీతో కలిపి చెల్లించవలెను ఒప్పందపూర్వక వడ్డీ రేటుతోనూ మరియు సంబంధిత ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥వి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా కోరుతూ **తేది.31.10.2023 న డిమాండ్ నోటీసు మరియు తేది.16.11.2023 న సంక్షిప్త డిమాండ్ నోటీసును** జారీ చేసినారు

ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 8తో చదివే సదరు చట్టంలో సెక్షన్ 13(4) ప్రకారము **తేది.17.01.2024** న దిగువ పేర్కొన్న ఆస్తిని **నిర్మాణాత్మకంగా స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఋణగ్రహీత/హామీదారు(ల)కు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తితో జరిపే ఏ లావాదేవి అయినా **తేది.19.10.2023 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.1,15,42,114.62 పై (అక్షరాల ఒక కోటి పదిహేను లక్షల నలభై రెండు వేల నూట పద్నాలుగు రూపాయల అరవై రెండు పైసలు మాత్రమే)** మరియు **తేది.20.10.2023** నుండి తదుపరి వడ్డీతో కలిపి చెల్లించవలెను ఒప్పందపూర్వక వడ్డీ రేటుతోనూ మరియు సంబంధిత ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥వి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా కోరుతూ **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME దొండపర్తి బ్రాంచ్ (కోడ్ : 63648), విశాఖపట్నం-530016** వారి చార్జీకి లోబడి ఉంటాయి.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తి విడిపించుకొనుటకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించగలరు.

**భాగం-1 :** నిల్వలు మరియు స్వీకరించదగినవి యొక్క హైపోథికేషన్

**భాగం-2**

**స్థిరాస్తి వివరములు**

**ఐటమ్ నెం.1 :** గుంటూరు జిల్లా, నరసన్నపేట రిజిస్ట్రేషన్ జిల్లా, సత్తెనపల్లి సబ్ జిల్లా, సత్తెనపల్లి టౌన్ మున్సిపల్ పరిధిలోని, ఫ్లాట్ నెం.9, డి.నెం.2-1-44 దగ్గర, 2వ వార్డు, డి.నెం.218/బి2, సత్తెనపల్లి వద్ద గల 484 చ॥గ॥లు లేదా 406.56 చ॥మీ॥లు విస్తీర్ణంలోని నివాసయోగ్యమైన ఖాళీ స్థలం **డా॥ మండవ రాజశ్రీ, భర్త. శ్రీకృష్ణ గారి పేరున ఉన్న రిజిష్టర్ అమ్మకం దస్తావేజు నెం.2391/2001 తేది.16.07.2001** ప్రకారం **హద్దులు : తూర్పు :** పరిటాల లక్ష్మయ్య ఇతరులు యొక్క స్థలం - 88 అ॥లు, **దక్షిణం :** మున్సిపల్ బజార్ - 49.6 అ॥లు, **పడమర :** తుమ్మల గురునాథం ఇతరులు యొక్క స్థలం - 88 అ॥లు, **ఉత్తరం :** రైల్వే రోడ్డు లంక - 49.6 అ॥లు.

**ఐటమ్ నెం.2 :** సత్తెనపల్లి, డి.నెం.195/IAIAI, పాత డి.నెం.160, కొత్త డి.నెం.8-7-71, 72, 1వ వార్డు, అసెస్‌మెంట్ నెం.1027000407 లోని 226.33 చ॥గ॥లు లేదా 189.25 చ॥మీ॥లు విస్తీర్ణంతో గల నివాసయోగ్యమైన ఖాళీ స్థలం మరియు ఎసిసి షీట్ ఇల్లు **శ్రీ మండవ వెంకటేశ్వర్లు గారి పేరున ఉన్న రిజిష్టర్ అమ్మకం దస్తావేజు నెం.542/1975, తేది.25.03.1975** ప్రకారం ఆస్తి హోల్డర్ యొక్క వాటా ప్రకారం **డా॥ మండవ రాజశ్రీ, భర్త. శ్రీకృష్ణ గారి పేరున ఉన్న Bk-III/140 యొక్క రిజిష్టర్ తేది.18.06.2014 సత్తెనపల్లి యొక్క ఎస్.ఆర్.ఓ** ప్రకారం **హద్దులు : తూర్పు :** ఈ ఐటమ్ వైపు గుండ కృష్ణ మూర్తి ఇతరులు యొక్క స్వంత గోడ - 48.6 అ॥లు, **దక్షిణం :** మండవ రమాదేవి గారి స్వంత గోడ - 42 అ॥లు, **పడమర :** సొంటినేని వెంకట శివశంకర కుమార్ ఇతరులు యొక్క స్థలం - 48.6 అ॥లు, **ఉత్తరం :** మున్సిపల్ బజార్ - 42 అ॥లు.

తేది : 17.01.2024 — సం/- అధీకృత అధికారి

ప్రదేశం : విశాఖపట్నం — స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME దొండపర్తి బ్రాంచ్


## అప్పన్న పుష్కరణి అభివృద్ధికి ధర్మకర్తల మండలికి ప్రతిపాదన

### ఈఓ, ఈఈలకు గంట్ల వినతిపత్రం



విశాఖపట్నం, జనవరి 20, ప్రభాతవార్త

సింహాచలం కొండ దిగువన ఉన్న వరహా పుణ్య పుస్కరణీని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని కోరుతూ అప్పన్న ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు కోరారు. ఇందుకు సంబంధించి ఈఓ శ్రీనివాసమూర్తి ఈఈలు శ్రీనివాసరాజు, రాంబాబులకు శనివారం శ్రీనుబాబు వినతి పత్రం సమర్పించారు. సింహాచలం ఆలయ చరిత్రలో కొండ దిగువునున్న వరాహ పుణ్యపుష్కరణీ అత్యంత ప్రాచుర్యం పొందిందని శ్రీను బాబు వివరించారు. తొలుత భక్తులంతా ఈ పుష్కరణిలో పవిత్ర స్నానాలు ఆచరించి అనంతరం భైరవ స్వామిని దర్శించుకుని మెట్ల మార్గం ద్వారా సింహగిరికి చేరుకొని సిరిలోలికించే సింహాద్రినాధుడిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అయితే చాలా కాలం నుంచి ఈ పుష్కరణి అభివృద్ధికి నోచుకోలేదని తక్షణమే వరహా పుష్కరణిని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి ఉద్యానవనం గా మార్పు చేయాలని వినయపూర్వకంగా కోరతున్నామన్నారు. భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలని అంతేకాకుండా అడవివరం శ్మశాన వాటికకు వెళ్లే ప్రధాని రహదారిని కూడా నిర్మించేందుకు మహా విశాఖ నగరపాలక సంస్థ మండలి సమావేశం అజెండాలో పొందుపరచాలని సభ్యుల అభిప్రాయాలను తీసుకొని పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కోరడం జరిగింది అని వివరించారు.

## నా తల్లి డెత్ సర్టిఫికేట్ అందించి న్యాయం చేయండి

### బాధితుడు ధనాల శంకరరావు డిమాండ్

విశాఖపట్నం, జనవరి 20, ప్రభాతవార్త



నా తల్లి చనిపోయి మూడేళ్లు దాటిన నేటి వరకూ తనకు మరణ ధృవీకరణ పత్రం ఇచ్చే విషయంలో జీవీఎంసీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తక్షణమే తమకు ఆయా డెత్ సర్టిఫికేట్ అందించి తనకు న్యాయం చేయాలని బాధిత కుమారుడు ధనాల శంకరరావు కోరారు. శనివారం నగరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాతల్లీ జీవీఎంసీ లోని శానిటేషన్ విభాగంలో స్వీపర్‌గా విధులు నిర్వహిస్తూ మే 4వ తారీఖు 2021న మరణించారని ఆ తర్వాత స్మశాన వాటికలో ఇచ్చిన పత్రం ఆధారంగా జీవీఎంసీ లో మరణ ధృవీకరణ పత్రం కోసం దరఖాస్తు చేస్తే నేటికి జీవీఎంసీ అధికారులు పత్రాన్ని అందించకుండా తల్లి ధనాల లక్ష్మీ పేరును కోనా లక్ష్మీగా నకిలీ ఆధార్‌కార్డు ద్వారా మార్పు చేశారు. వాస్తవానికి నా తల్లి నా ఇంటిలోనే మరణిస్తే వేరే ప్రాంతంలో మరణించినట్లు తప్పుడు మరణ ధృవీకరణ పత్రం అందించారని దీంతో నాకు ఉద్యోగం అవకాశం లేకుండా నిరుద్యోగిగా ఉండిపోయానని తక్షణమే అధికారులు స్పందించి తన తల్లి డెత్ సర్టిఫికేట్ ను అందించాలని కోరారు. అయితే తనకు న్యాయం చేయాలని కలెక్టర్ స్పందన కార్యక్రమంలో మూడు సార్లు ప్రతివారం జీవీఎంసీ స్పందనలో స్థానిక ఎమ్మెల్యే వాసుపల్లి కు సైతం కలిసి ఫిర్యాదు చేశామని అయినా నేటికి తమకు న్యాయం చేశామని నేటికి తమకు న్యాయం జరిగలేదని ఇప్పటికైన తమకు న్యాయం జరిగేలా చూడాలని తక్షణమే తన తల్లి డెత్ సర్టిఫికేట్ ను ఇవ్వాలని కోరారు. బాధిత కుమారుడు శంకరరావు, కోడలు వరలక్ష్మీ కోరారు.

## ఆడారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నగర మేయర్


8లో

## ఘనంగా ఆడారి ఆనంద్‌కుమార్ పుట్టినరోజు వేడుకలు



9లో

## ప్రభుత్వ నియమకాల్లో ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీలే ఉన్నారు




జగదాంబ, జనవరి 20, ప్రభాతవార్త

మన ప్రభుత్వంలో రాజకీయ నియామకాలు, పదవులు, ఉద్యోగాల్లో సగానికి పైగా నా ఎస్సీ, నా ఎస్టీ,నా బిసి, నా మైనార్టీలే ఉన్నారని విజయ సాయిరెడ్డి పేర్కొన్నారు. రెండు లక్షల 10 వేలకు పైగా ఇచ్చిన ప్రభుత్వ ఉద్యోగాల్లో ఏకంగా 80 శాతం నా ఎస్సీ,నా ఎస్టీ,నా బిసి, నా మైనార్టీలే ఉన్నారని చెప్పటానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అంటున్నారని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. దళితుల అసైన్డ్‌భూములు కాజేసి..రియల్ ఎస్టేట్ రాజధానిలో పేదలకు చోటు లేకుడా చేయడం కూడా రూపం మార్చుకున్న అంటరాని తనమేనన్నారు. రూపం మార్చుకున్న అంటరాని తనం. పేదల ఇళ్ళ నిర్మణానికి భూములు ఇస్తే..సామాజిక సమతుల్యం దెబ్బతింటుందని కేసులు వేసి అడ్డుకోవడంకూడా రూపం మార్చుకున్న అంటరాని తనమేనని రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.


9లో

# టిడిపి అధికారంలోకి వస్తే స్థానికులకే ఉద్యోగాలు




## గడ్డెల ద్వారా సముద్రంలో చేరుతున్న మురుగు వల్ల తీరానికి నష్టం

సాగర ఘోష కార్యక్రమంలో జీవీఎల్ పాదయాత్ర


8లో

## నేను మెగాస్టార్ కావడానికి కారణం యండమూరి నవలలే

నా ఆటో బయోగ్రఫీ కూడా యండమూరి రాస్తారు -విశాఖ వస్తే బీచ్‌రోడ్డులో డ్యాన్సులు గుర్తుకొస్తాయి -బీచ్‌రోడ్డులో యురేకా సకామికా ఒక మాసిపోని మార్కు : లోక్‌నాయక్ పురస్కార సభలో మెగాస్టార్


8లో

## అప్పలరాజుపురంలో గడపగడపకు డిప్యూటీ సీఎం బూడి

పలురోడ్లు, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు ప్రారంభం -దివంగత మహానేత డా.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరణ


8లో

# జననేత సమావేశం విజయవంతం చేయాలి

భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పిలుపు




8లో

## ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయండి

రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు పిలుపు


8లో

## ఆపద్బాంధవుడు మా దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి

జేజేలు పలుకుతున్న స్థానికులు -11మందికి రోగులకు రూ.55వేలు అందజేత -సాయం అని కలవండి మీ ముందుంటా..! స్పష్టం చేసిన ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్


8లో

## రెచ్చిపోతున్న అక్రమార్కులు

అధికారులే మాకు అండ.. అంటున్న మాఫియాలు -ఉన్నతస్థాయి అధికారులకు తెలిసి కూడా చోద్యం చూస్తున్న వైనం -మండల కేంద్రంలో అసలు ఏమి జరుగుతుంది -మాఫియాకు అడ్డుకట్ట పడేనా..?



## టిడిపి అరకు అసెంబ్లీ అభ్యర్థిగా సివేరి దొన్నుదొర

8లో

## వికలాంగులకు చెవిటి మిషన్లు, వీల్ చైర్లు పంపిణీ

పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి


8లో

ఆడుదాం ఆంధ్రా నియోజకవర్గం స్థాయి

## క్రీడాపోటీలను ప్రారంభించిన ముత్తంశెటి


8లో

జగనన్న పాలనలో అర్హులకు

## దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరుటమే జగనన్న ప్రభుత్వ లక్ష్యం

22వ రోజు 8కిలోమీటర్ల మేర కొనసాగిన పాదయాత్ర : ఎంపీ ఎంవివి సత్యనారాయణ


8లో

## విశ్వవిద్యాలయం అభివృద్ధి ప్రదాత : ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి

ప్రతిభను గుర్తించి ప్రోత్సహించిన రాష్ట్ర ప్రభుత్వం-విశ్వవిద్యాలయానికి జాతీయ స్థాయిలో ఖ్యాతిని తెచ్చిన దార్శనికులు -నేడు రెండవ పర్యాయం ఉపకులపతిగా బాధ్యతల స్వీకరణ


8లో

## జననేత సమావేశం విజయవంతం చేయాలి

విశాఖపట్నం, జనవరి 20, ప్రభాతవార్త

విజయం కోసం పోరాడే సైనికులకు ప్రతీ రోజు ఓ ముద్దం లాంటిదే అంటున్న మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దాబోతువున్న ఎన్నికలు తరునాన్ని దృష్టిలో ఉంచుకుని 175నియోజకవర్గాల్లో నూతన ఉత్తేజం తీసుకువచ్చి బలోపేతం చేయాలనే ఆలోచనతో సమావేశాలు నిర్వహించాలనే ఆలోచన తో సమావేశాలు నిర్వహించాలనే నేపథ్యంలో మొట్టమొదటిగా మూడు జిల్లాల ఆత్మీయ సమావేశం భీమిలి నియోజకవర్గంలో ఈనెల 25వ తేదీన పెట్టాలని నిర్ణయించడం జరిగింది. ఆత్మీయ సమావేశం నిమిత్తం శనివారం భీమిలి నియోజకవర్గం రూరల్ అర్బన్ నాయ కులు కార్యకర్తలు అభిమానులు ప్రజా ప్రతినిధులుతో సమీక్షా సమావేశం ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. సమావేశంలో భాగంగా ముత్తంశెట్టి వైసీపీ శ్రేణులుతో మాట్లాడుతూ విజయం కోసం పోరాడే సైనికులకు ప్రతీ రోజు ఓ యుద్ధం లాంటిదే ఇది మన వైసీపీ శ్రేణులు ఏ క్షణం మరవకూడదని, జగనన్న చేసే యుద్ధం ప్రజల పక్షాన నిలిచి సంక్షేమం అభివృద్ధి వివక్ష చూపని పాలన అనే మూడు రకాల ఆయుధాలతో పెత్తందారులుతో చేస్తున్న ప్రజా పరిపాలనా ముద్ధం ఆయన గెలిచేది ఆయన ఒక్కడే కాదు ఆయనతో పాటు మనం మనతో పాటు జనం కనుక మనలో ప్రతీ ఒక్కరు నేనే ఉన్నానా అనే పదాన్ని ఆలోచనను విడిచి మనం అనే దృడమైన సంకల్పంతో గెలిచేది ఏమైనా మమ్మల్నీ గెలిపించేది మీరు కనుక భారంగా కాకుండా ప్రతీ ఒక్కరు బాధ్యతగా తీసుకుని రాబోయే ఎన్నికలుకు సిద్ధం కావాలిని దానికి స్ఫూర్తిని నింపే ఈ చక్కటి అవకాశంతో కూడిన ఈ ఆత్మీయ సమావేశంని విజయవంతం చేయాలని ఉన్నది మూడు నెలలు అని కాకుండా మూడు రోజులుగా భావించి ప్రతీ ఒక్కరు తమ తమ ఊళ్ళలోవార్డులలో పని చేయాలని దానితో పాటు ఈసమావేశంని విజయవంతం చేయాలని పిలుపు నిస్తూ మాట్లాడుతూ మీరు నింపిన స్ఫూర్తితో మాలో నూతన ఉత్సాహం వచ్చిందని జగనన్న మిమ్మల్ని గెలిపించేందుకు ఆహర్నిశలు శ్రమిస్తామని భీమిలి నియోజకవర్గం వైసీపీ శ్రేణులు ముక్తకంఠంతో పలకడం జరిగిది. రూరల్ అర్బన్ వైసీపీ శ్రేణులు ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు సచివాలయం కన్వినర్‌లు గృహ సారధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఆడారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నగర మేయర్

విశాఖపట్నం, జనవరి 20, ప్రభాతవార్త

విశాఖ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ విశాఖ నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శనివారం ఆమె 52వ వార్డు డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ ఇంటి వద్ద జరిగిన కార్యక్రమంలో నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి ముఖ్య అతిధిగా పాల్గొని ఆడారి ఆనంద్‌కుమార్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపుతూ పూలభోకేతో అందించారు. అనంతరం డిప్యూటీ మేయర్ తో కలిసి భర్తేడే కేకును కట్ చేసారు. ఈ సందర్భంగా నగర మేయర్ ఆనంద్‌కుమార్ ఇటువంటి జన్మదినాలు ఎన్నో జరుపుకోవాలని ఆ భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు అందించాని కోరుకుంటూ రాజకీయంగా ఆయన ఎన్నో ఉన్నత పదవులలో ప్రజలకు సేవ చేయాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## వికలాంగులకు చెవిటి మిషన్లు, వీల్ చైర్లు పంపిణీ

విశాఖపట్నం, జనవరి 20, ప్రభాతవార్త

వైఎస్ఆర్సీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా గోపాలపట్నం కుమారి కళ్యాణ మండపంలో గోపాలపట్నం, ప్రాంతానికి చెందిన మణికంఠ సాయి, సోమరాజులకు చెవుట మిషన్లు, అదే విధంగా జాన్ విటల్ లక్ష్మీకాంతంకు వీల్‌చైర్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని తన లక్ష్యమని ఆదిశగానే ప్రయాణం సాగించడం జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు, మండల పార్టీ ప్రెసిడెంట్లు, జెసిఎస్ క్లస్టర్ కన్వీనర్లు, వార్డు అధ్యక్షులు సచివాలయం కన్వీనర్లు, నాయకులు కార్యకర్తలు గృహసారధులు జేసి ఎస్ సైన్యం సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ యువత మహిళలు పాల్గొన్నారు.

## ఆపద్భాంధవుడు మా దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి

విశాఖపట్నం, జనవరి 20, ప్రభాతవార్త

ఇంటికొచ్చి ఆర్థిక సాయంతో పాటు భరోసా కల్పిస్తున్న ఆపద్బాందవుడు తమ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ అంటూ ప్రజలు జేజేలు పలుకుతున్నారు. మళ్ళీ ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని స్థానికులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఎంతమంది వచ్చినా ఎప్పుడు ప్రజల కోసమే పని చేసే నాయకుడు మాకు కావాలంటూ అక్కడి నాయకులు కార్యకర్తలు జే వాసుపల్లింటూ నినాదాలు చేశారు. ప్రతివారం బాధితులను పరామర్శిస్తూ రూ. 5వేల రూపాయలు అందజేసే కార్యక్రమం శనివారం జరిగింది. మొత్తం 11మంది బాధితులకు రూ.55వేలు ప్రతి ఇంటికి వెళ్ళి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ స్వయంగా పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. 33వ వార్డు వెంకటేశ్వరమెట్ట నాయిబ్రామీణ కులంకి చెందిన గుడింటి కిషోర్ కుమార్ (39) వెంకటశ్వర మెట్ట గ్రంధాలయం దగ్గర వడ్రంగి కులంకి చెందిన బొబ్బిలి నాగరాజు(51) 32వ వార్డు పకోడీ సందు చిన్నకాపు కులంకి చెందిన బొద్దు నూకాలమ్మ, 35వ వార్డు వేలంపేట చిన్న కాసు కులం చెందిన జెరిపోతుల నూకరాజు, 35వ వార్డు వేలం పేట అయ్యారక కులంకి చెందిన కర్రీ రమణ , 5వేల చొప్పున ఇంటికి వెళ్లి ఇచ్చారు అలాగే 30వ వార్డు జాలరిపేట పెద్ద అమ్మవారి గుడి దగ్గర జాలరి కులంకి చెందిన వాడమోదుల మూతిరాజు, 37వ వార్డు కొత్త అగ్రహారం వాడబలిజ కులంకి చెందిన పల్లెటి తులసమ్మ 37వ వార్డు కొత్త అగ్రహారం వాడబలిజ కులంకి చెందిన అర్జల్ల సురేంద్ర, 39వ వార్డు కుర్పాం మార్కెట్ తియ్యలి వారి వీధి క్రిస్టియన్ మేరీ జునియానా డి క్రజ్ రు ద్రవారి వీధి వాడబలిజ కులంకి చెందిన బోద్దు సూర్యారావు, వీరంతా దీర్ఘకాలిక వ్యాధులతో మంచాన పట్టిన రోగులను వారి కుటుంబ సభ్యులకు కలిసి ధైర్యాన్ని నింపారు. అలాగే 33వ వార్డు వెంకటేశ్వరమెట్ట పినగాడి వెంకటరావు ఇటీవల చనిపోగా పెద్ద కర్మ నిమిత్తం వారి కుటుంబసభ్యులకు ఆర్థిక సాయం చేశారు. ప్రజా సమస్య ఏదైనా తనకు తెలియజేయాలని పరిష్కార దిశగా ఎల్లప్పుడు అందుబాటులో ఉండి పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు కార్పొరేటర్లు, మండల ప్రెసిడెంట్లు వార్డు ప్రెసిడెంట్లు, క్లస్టర్ ఇంచార్జెస్, స్టేట్ డైరెక్టర్లు స్టేట్ జిల్లా సీనియర్ నాయకుడు ఆలయ చైర్మన్లు, సచివాలయం సిబ్బంది, కన్వీనర్లు, గృహసారధులు తదితరులు పాల్గొన్నారు.

## గడ్డెల ద్వారా సముద్రంలో చేరుతున్న మురుగు వల్ల తీరానికి నష్టం

విశాఖపట్నం, జనవరి 20, ప్రభాతవార్త

భారతీయ జనతాపార్టీ , మత్స్యకార సంక్షేమ సమితి ఆధ్వర్యంలో డ్రైనేజీ గెడ్డలు నేగుగా సముద్రంలో కలవడం వలన సముద్ర జలాలను కలుషితమవుతున్నాయని జాలరి ఎండాడ నుంచి జీవీఎంసీ కార్యాలయం వరకు పాదయాత్రకు వెళ్లి జీవీఎంసీ కమిషనర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు, బీజేపీ విశాఖపట్నం, పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి విచ్చేసారు. ఈసందర్భంగా జీవీఎల్ నరసింహారావు మాట్లాడుతూ విశాఖ విశిష్ట కలిగించి వస్తోటి చెప్పిన సహజ వనరులు మన భారతదేశంలోనే సాగరాన్ని విశాఖ వాసులు గంగాదేవిగా భావించి పూజలు సమర్పిస్తూ ఉంటారాన్ని విషయం మీకు విధితమేనని అన్నారు. విశాఖ సాగర తీరం ప్రతి సంవత్సరం లక్షలది దేశ విదేశీ పర్యటకులను ఆకర్షిస్తుందని ఇటువంటి విశిష్ట మరియు ప్రాముఖ్యత కలిగిన మన సాగర తీరం గెడ్డల ద్వారా పారుతున్న మురుగు నీరు ఘన వ్యర్ధాల వలన భయంకరమైన మురికి కూపంలా మారి ప్రజలకు నగరాన్ని విచ్చేసే పర్యాటకులకు తీవ్ర అసౌకర్యాన్ని కలుగజేస్తుందని తెలిపారు. ఇటువంటి పరిస్థితుల వలన సముద్ర జీవులకు మత్స్యసంపదకు మత్స్యకారులకు తీవ్రమైన నష్టం వాటిల్లుతుందని అదేవిధంగా తీర ప్రాంతాల్లో నివసిస్తూ సముద్రాన్ని జీవనాధారంగా చేసుకున్న మత్స్యకార ప్రజలు అనారోగ్యానికి గురవుతూ కాక ఆర్థికంగా కూడా నష్టపోతున్నారని అన్నారు. మత్స్యకారులు పడవలకు తరచు వ్యర్థాలు అడ్డపడి వాటి మరమ్మత్తులకు కారణమవుతున్నాయని తెలుపుతూ పెంకులు ఇనుప మేకులు, వంటి వ్యర్థాలు మత్స్యకారులకు పర్యాటకులకు గాయాలు చేస్తున్నాయని అన్నారు. నియంత్రణ లేకుండా గెడ్డల ద్వారా సముద్రంలోకి చేరుతున్న మురుగునీరు ప్లాస్టిక్ డబ్బాలు, ప్లాస్టిక్ ప్యాకెట్స్, పాత బట్టలు, సీసాలు, వైద్యసార వ్యర్థాలను సముద్రంలోకి వదులుతున్నాయని పేర్కొన్నారు. తీర ప్రాంతం పర్యాటక రంగం పైన తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. బీజేపీ విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి మాట్లాడుతూ సముద్రంలోకి నేరుగా మురుగునీరు, ఇతర వ్యర్థాలను వదలరాదన్న జీఆర్జెడ్ నిబంధనలను ఉల్లంఘించడం వలన ఈ విధమైన తీవ్ర నష్టం జరుగుతున్నదని విశాఖ జిల్లా భారతీయ జనతా పార్టీ నిర్వహించిన సాగర ఘోష కార్యక్రమంలో నిర్ధారించుకుందని తెలిపారు. తక్షణమే జీవిఎంసీ మురుగునీరు, వ్యర్థాలను నిరోధించే విధంగా జీఆర్ జెడ్, స్మార్ట్ సిటీ నిబంధనలను అమలు చేయాలని మత్స్యకార సంక్షేమ సమితి, విశాఖ బీజేపీ డిమాండ్ చేస్తుందన్నారు. బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులు ఉమ్మిడి సుజాత రాజ్, మత్స్యకార సంక్షేమ సమితి నాయకులు ఉమ్మడి మహేష్ ముల్లయ్య సత్యయ్య బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరంగం ధనేశ్వరరావు బీజేవైఎం జిల్లా అధ్యక్షులు భోని నాగరాజు, తాతపూడి ప్రదీప్‌కుమార్ మత్స్యకారులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయండి

విశాఖసిటీ, జనవరి 20, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో ఈనెల 25న భీమిలి నియోజకవర్గంలో జరుగనున్న భారీ బహిరంగ సభను ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర సెట్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈమేరకు శనివారం విశాఖ ఉత్తర నియోజకవర్గంలో గల కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు వార్డు అధ్యక్షులు డైరెక్టర్లు, ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మండల పార్టీ అధ్యక్షులు కటుమూరి సతీష్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనుక్, కార్పొరేటర్లు కె అనిల్‌కుమార్ రాజు సాడి పద్మారెడ్డి, సారిపల్లి గోవింద్, ఆళ్ల లీలావతి, కె వి ఎన్ శశికళ, కోఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, వార్డు అధ్యక్షులు పైడి రమణ, సీలి రవి, కె పి రత్నాకర్, జెసిఎస్ మండల కన్వీనర్లు బులుసు జగదీష్, కర్రి మురళీ క్రిష్ణ రెడ్డి వసంత అప్పారావు, డైరెక్టర్లు నూకరాజు యన్ రవికుమార్, సీనియర్ నాయకులు గురవోజీ, బొడ్డేటి కిరణ్, బల్లా శ్రీనివాస్, సానబోయిన సురేష్, ఆళ్ల గోపి తదితరులు పాల్గొన్నారు.

## దారి తప్పిన చంద్రబాబు హెలికాప్టర్

విశాఖసిటీ, జనవరి 20 ప్రభాతవార్త



రా...కదలిరా అనే కార్యక్రమంలో పాల్గొనేందుకు టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అరకు వెళ్ళేందుకు శనివారం హెలికాప్టర్‌లో బయలుదేరారు. దీంతో కొంతసేపు గందరగోళం నెలకొంది విశాఖ నుండి అరకు వెళ్లడానికి నిర్దేశిత మార్గంలో కాకుండా మరో మార్గంలోకి హెలికాఫ్టర్ ప్రయాణించ చడంతో అధికారులు కొంత ఆందోళన చెందారు. సంసిద్ధమైన అధికారులు పైలెటిసు ఏటీసీ సూచనలు అందించడంతో అప్రమత్తమైన పైలెట్ హెలికాఫ్టర్ సరైన మార్గంలోకి హెలికాఫ్టర్‌ను మళ్లించారు. ఎందుకు రూట్ మారింది అనే విషయంపై అధికారులు ఆరా తీస్తున్నారు వివరాలు తెలియాల్సి ఉంది

## ఆడుదాం ఆంధ్రా నియోజకవర్గం స్థాయి

విశాఖపట్నం , జనవరి 20, ప్రభాతవార్త

భీమిలి మండల పరిషత్ కార్యాలయంలో ఆడుదాం ఆంధ్రా నియోజకవర్గ స్థాయి క్రీడల పోటీలు ను భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఆడుదాం ఆంధ్రా క్రీడల పోటీలులో భాగంగా మయంచి ప్రతిభ కనబరిచి మన నియోజకవర్గం నుంచి రాష్ట్ర స్థాయిలో టీమ్‌లు ఆడాలని కోరుకుంటున్నాను అని ఆకాంక్షించారు ముత్తంశెట్టి. కార్యక్రమంలో భాగంగా మండల వార్డు స్థాయి నుంచి నియోజకవర్గం స్థాయి ఆటలు పోటీలను ఎంపికైన టీమ్‌లకు శుభాకాంక్షలు తెలిపి వారికి క్రీడా కిట్టులను ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేసారు. అనంతరం కార్యక్రమంను ఉద్దేశించి ముత్తంశెట్టి మాట్లాడుతూ మండలస్థాయిలో వార్డు స్థాయిలో జరిగిన క్రీడలులో గెలుపుపొందిన ఈ టీమ్‌లు ఇప్పుడు నియోజకవర్గం స్థాయిలో ఆడి అందులో ఎన్నిక కాబడిన టీమ్‌లు జిల్లా స్థాయిలో ఆడుతారని మన నియోజకవర్గం నుంచి కూడా రాష్ట్ర స్థాయి పోటీల్లో ఆడాలని కోరుకుంటున్నాను అని క్రీడలు అనేవి పలు ప్రాంతాలు మధ్య విభిన్న మనస్తత్వాలు కలిగిన క్రీడాకారులు మద్య మద్య మంచి స్నేహ బంధాలును పెంపొందిస్తామని ఆటలో గెలుపు ఓటములు సహజం ఓడిన వారు బాగా లేదు అనే భావన పక్కన పెట్టి ఓటమి రాబోయే గెలుపుకు నాందిగా భావించాలని అలాగే క్రీడాకారులకు గెలుపు కంటే అతి ప్రాముఖ్యమైనది క్రమశిక్షణతో కూడిన క్రీడా స్ఫూర్తిని మైదానంలో కనబడం అనేది మరవకూడదని హితవు పలికారు. ప్రతిభా వంతులైన క్రీడాకారుల్లో ఉన్న నైపుణ్యతను గుర్తించి వారిని పైకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి క్రీడలకు నిధులు మంజూరు చేసి క్రీడలకు పెద్దపీట వేసారని ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులను విద్యతో పాటు పాఠశాల దశ నుంచే క్రీడల వైపు మక్కువ చూపేలా ప్రోత్సహించి వారిలో ఉన్న ప్రతిభకు సరైన గుర్తింపు వచ్చేలా చేయాలని ఈరోజు నేను ప్రాతినిధ్యం వహిస్తున్న భీమిలిలో అంతర్ జిల్లాల ఫుట్ బాల్ టోర్నమెంట్ జరగడం చాలా సంతోషంగా ఉందని నియోజకవర్గ స్థాయిలో జరుగుతున్న పోటీలకు వచ్చిన క్రీడాకారులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించి ఎలాంటి లోటు రానీయకుండా చూడాలని ఆర్గనైజేషన్ వారికి ఆదేశాలు జారీ చేస్తూ గెలుపు ఓటములకు అనుగుణంగా క్రీడాకారులు క్రీడ స్ఫూర్తిని కనపరడాలని అన్నారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు జివిఎంసీ 1, 2, 3, 4 వార్డు వైసీపీ శ్రేణులు మూడు మండలాల ప్రజా ప్రతినిధులు నాయకులు, ఆయా పదవుల్లో ఉన్నవారు సచివాలయం కన్వీనర్లు, గృహసారధులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## జగనన్న పాలనలో అర్హులకు

విశాఖపట్నం, జనవరి 20, ప్రభాతవార్త

ప్రతి గడపగడపకు సంక్షేమం ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డితోనే సాధ్యమని విశాఖ పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ ఈమేరకు 22వ రోజు శనివారం స్థానిక జీవీఎంసీ 10వ వార్డు 24, 25, 26,వ సచివాలయం పరిధి ఎస్ ఐ జి నగర్, వివేకానంద నగర్ సుందర్ నగర్, ఆదర్శ నగర్ ప్రాంతాలలో పాదయాత్ర నిర్వహించామని ప్రతి గడపగడపకు వెళ్లి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నామన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి ప్రతి సంక్షేమ పథకం ప్రజల ముంగిటికే అందే విధంగా చేయాలనే ఉద్ధేశంతో గ్రామ వార్డు సచివాలయం వ్యవస్థ ఏర్పాటు చేసి సత్ఫలితాలు సాధించిన ఈ ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. ఏపీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు విద్య వైద్య రంగాల్లో ఎంతో అత్యున్నత స్థాయిలో దేశంలోనే అగ్రస్థాయి సంపాదించుకొని ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. కావున వచ్చే ఎన్నికలలో మీ అందరి దీవెనలు మీ అందరి మద్దతు అందజేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మరలా ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో బొండా శ్రీను, బోణి శివరామకృష్ణ, చొక్కార శేఖర్‌రావు, పతివాడ వెంకటలక్ష్మి, కనకరాజు, కన్నబాబు, వైదా నారాయణరావు కర్రి ప్రసాద్, ముద్దాడ కృష్ణ, కనకల కృష్ణ, గురువులు, రామకృష్ణ, చలం సాయి , నల్లా కృపా జ్యోతి , కారి శ్రీలక్ష్మి, సాగరిక శిరిష షకీన గ్రామ పెద్దలు కన్వీనర్లు అధిక సంఖ్యలో మహిళలు పార్టీ శ్రేణులు అభిమానులు పలు కార్పొరేషన్ డైరెక్టర్లు చైర్మన్లు, వివిధ అనుబంధ సంఘాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అప్పలరాజుపురంలో గడపగడపకు డిప్యూటీ సీఎం బూడి

విశాఖపట్నం, జనవరి 20, ప్రభాతవార్త

ప్రభుత్వం ఏర్పడిని నాటి నుంచి నేటి వరకు సంక్షేమ పథకాల ప్రత్యేక్ష, పరోక్ష ప్రయోజనం ద్వారా గ్రామానికి 24,58,43,885/-కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల జెడ్పిటీసీ కురచా జయమ్మ, లాలం జానికి, పార్టీ అధ్యక్షులు, స్వామినాయుడు, మండల, గ్రామస్థాయి నాయకులు, అధికారులు పార్టీ అభిమానులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## నేను మెగాస్టార్ కావడానికి కారణం యండమూరి నవలలే

విశాఖసిటీ, జనవరి 20 ప్రభాతవార్త

తన ఎదుగుదలలో మెగాస్టార్ కావడానికి ప్రధాన కారణం యండమూరి వ్రాసిన నవలలే అని మెగా స్టార్ చిరంజీవి అన్నారు. రుషికొండలో జరిగిన లోక్‌నాయక్ పురస్కార సభకు ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ లోక్‌నాయక్ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ యార్లగడ్డ లక్ష్మిప్రసాద్ తో ఎప్పటినుండో సన్నిహిత్యం ఉందని తెలిపారు. 1980 సంత్సరాలలో అభిలాష నవలలో హీరో చిరంజీవి అని అప్పట్లో తన ఆ నవల పేరు ప్రస్తావిస్తూ కథ వివరించారని చిరంజీవి చెప్పారు. కొద్దిరోజుల తర్వాత తాను చెన్నైలో ఉన్నప్పుడు కేఎస్ రవికుమార్, ఇళయరాజా, కోదండరామిరెడ్డి అభిలాష నవల్నే సినిమా చేస్తున్నామని చెప్పగానే ఆశ్చర్యం వేసిందని కానీ ఆయన సూచనల మేరకు ప్రయత్నించామని ఈ రోజుకూ ఆ సినిమాకు మంచి ఆధరన పొందిందని ఆయన తెలిపారు. తాను విశాఖ వస్తే యూరేకా సకామికా వంటి పాటలు డాన్సులు గుర్తుకు వస్తాయని తెలిపారు. స్టార్ రైటర్ అయిన ఆయన త్వరలో తన ఆటో బయోగ్రఫీ కూడా రాస్తారని సుప్రీంహీరో అన్నారు. విశాఖలో అవార్డులు ఫంక్షన్ అనగానే ఆనందం అనిపించిందని ఫంక్షన్‌కి పంచెకండువా కట్టుకోవాలని సర్దుకున్నానని తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ప్రముఖ నవలా రచయిత యండమూరి వీరేంద్రనాథ్‌కు రూ. 3లక్షల నగదు బహుమతితో సాహిత్య పురస్కారం , జీవన సాఫల్య పురస్కారం జీవన సాఫల్య పురస్కారాల కింద మానిసిక వైద్యులు డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి పర్యాటక నిపుణులు విల్సన్ సుధాకర్ తుల్లుమిల్లి బెంగళూరు తెలుగు సమాఖ్య అధ్యక్షులు రాధాకృష్ణ రాజుకు రూ. 50వేలు చొప్పున నగదు పురస్కారాలు అందజేశారు. విశిష్ట అతిధులుగా ఏపీ హైకోర్టుసీనియర్ న్యాయమూర్తి జస్టిస్ ఆకుల శేషసాయి, నరసారావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు (విజ్ఞాన్ రత్తయ్య కుమారుడు) తదితరులు హాజరై మాట్లాడారు ఈసందర్భంగా తెలుగు భాషా వ్యాప్తి కృషికి డాక్టర్ వైఎల్పీ ని అందరూ అభినందించారు. కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఆడియో విజువల్స్ (ఏవీ) అందర్నీ అలరించింది ఎన్‌టీఆర్ , ఏఎన్ఆర్ ల జీవిత విశేషాలతో పాటు మెగాస్టార్ చిరంజీవి కార్యక్రమానికి విచ్చేసిన అతిధులు పురస్కార గ్రహీతల జీవిత విశేషాల్ని ఆ ఏవీలో యార్లగడ్డ తెలిపారు. ఇదిలా ఉంటే తనకు అందజేసిన రూ. 2లక్షల రూపాయల నగదు పురస్కారాన్ని ప్రముఖ సేవా సంస్థలు, అనాధలకు ఆకలి తీర్చే అభయ ఫౌండేషన్, వెంకటేశ్వర అకాడమీ నిర్వాహకులకు చిరంజీవి చేతుల మీదుగా ఈ మొత్తాల్ని అందజేసి యండమూరి శెభాష్ అనిపించుకున్నారు. ఈ సందర్భంగా యండమూరి వీరేంద్రనాద్ మాట్లాడుతూ అప్పట్లో తన సాహిత్య సేవలకు దివంగత ప్రధాని పీవీ నరసింహారావు చేతుల మీదుగా కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్నానని, ఇంతమంది పెద్దల సమక్షంలో లోక్‌నాయక్ అవార్డు అందుకోవడం తనకు సంతోషంగా ఉందని తనకిది అది పెద్ద రెండో పురష్కారం అని తెలిపారు. 40ఏళ్ల తర్వాత ఇలా పురష్కారం అందుకోవడం గొప్ప అనుభూతి అన్నారు. తాను రాసిన తొలి నవలను తన తండ్రికి అంకిత మిచ్చానని రెండో నవలను తన శ్రీమతికి, మూడో నవలను మాత్రం మోగాస్టార చిరంజీవికే అంకిత మిచ్చానన్నారు. తన నవలలో చిరంజీవే హీరో అని, అందుకే అభిలాష నవలలో కూడా హీరో పాత్రకు ఆయన పేరే పెట్టానని తర్వాత అదే పేరుతో సినిమా కూడా వచ్చిందని తనకు కూడా నవల అంత స్థాయికి తీసుకువెళ్లిందన్నారు.

## సిడిఎస్ఎల్ బహుభాషా కార్యక్రమాలను ప్రారంభించిన సెబీ చైర్‌పర్సన్


అల్లిపురం, జనవరి 20, ప్రభాతవార్త

తమ రజతోత్సవ సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆసియాలో మొట్టమొదటి లిస్టెడ్ డిపాజిటరీ ఆయన సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ (సిడిఎస్ఎల్) క్యాపిటల్ మార్కెట్ ల్యాండ్ స్కేప్‌లో ఇంక్లూజివిటీ, యాక్సెసిబిలిటీకి తన నిబద్ధతను వెల్లడించడానికి రెండు ప్రత్యేకమైన బహుభాషా కార్యక్రమాలను ప్రారంభించడానట్లు వెల్లడించింది. ఇటీవల జరిగిన రజతోత్సవ కార్యక్రమం లో ఈకార్యక్రమాలను సెబీ చైర్మపర్సన్ మాధబి పూరి బుచ్ ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎండిసీఈఓ నెహాల్ వోరా మాట్లాడుతూ మేముమా అదు భ్తమైన ప్రయాణం 25సంవత్సరాలను వేడుక చేసుకుంటున్న వెళ సెబీ చైర్‌పర్సన్ యొక్క కీలకమైన కార్యక్రమాలను ప్రారంభించడం గౌరవం గా భావిష్తున్నాము ఇంక్లూజివిటీ యొక్క మా ప్రధాన విలువ ద్వారా మార్గనిర్దేశం చేయబడిన ఈ కొత్త ఆవిష్కరణలు మాకు కీలక మైలురాయిగా నిలుస్తాయి ఇన్‌క్లూజివ్ ట్రస్ట్‌ని నిర్మించడానికి పెంచడానికి అవసరమైన ప్రతిరంగంలోకి ప్రవేశించాలనేది మా ఆకాంక్ష అని అన్నారు.

## టిడిపి అరకు అసెంబ్లీ అభ్యర్ధిగా సివేరి దొన్నుదొర

### రా..కదలి రా ... బహిరంగ సభలో చంద్రబాబు ప్రకటన

అరకులోయ, జనవరి 20, ప్రభాతవార్త




టిడిపి అరకు అసెంబ్లీ అభ్యర్ధిగా సివేరి దొన్నుదొర పేరు ను ఆ పార్టీ అదినాయకుడు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. శనివారం అరకులోయ నియోజకవర్గం డుంబ్రిగుడ మదలం జైపూర్ జంక్షన్ సమీపంలో రా..కదలి రా..బహిరంగ సభ జరిగింది. ఈ సభలో పాల్గొన్న నారా చంద్రబాబు నాయుడు ఆద్యంతం ఉగ్రూతలూగించే ప్రసంగం చేసారు. యువతను ఉత్సాహపరచగా, మహిళలకు పలు హామీలు ఇచ్చారు. అనంతరం త్వరలో జరగబోయ సార్వత్రిక ఎన్నికల్లో అరకు అసెంబ్లీ అభ్యర్ధిగా సివేరి దొన్నుదొర పోటీ చేస్తారని ప్రకటించారు. టిడిపి గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, వైసిపి అరాచక పాలనకు స్వస్తి పలకాలని పిలుపు నిచ్చారు. వైసిపి పాలనకు కౌంట్ డౌన్ ప్రారంభమయ్యిందని, మరో 81 రోజులు మాత్రమే ఉందన్నారు. సివేరి దొన్నుదొర గెలుపు కు నియోజకవర్గం నాయకులు,కార్యకర్తలు ఐకమ్యతం గా పనిచేయాలని చెప్పారు. పార్టీ లో ఉన్న కిడారి శ్రావణ్ కుమార్, సివేరి అబ్రహం కు ఉన్నత స్థానం కల్పిస్తానని చెప్పారు. వారిద్దరికి పార్టీ లో గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఇదిలా ఉండగా అరకు అసెంబ్లీ అభ్యర్ధిగా సివేరి దొన్ను దొర పేరు ను ప్రకటించడంతో ఆయన అనుచర వర్గం ఆనందోత్సవాలను జరుపుకుంది. జై చంద్రబాబు, జైజై దొన్ను దొర అంటూ నినాదాలతో హోరెత్తిం చారు. కాగా రా..కదలి రా..బహిరంగ సభకు పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు వస్తున్నారని తెలియడం తో తెలుగు తమ్ముళ్ళు వేలాదిగా తరలి వచ్చారు. ఎక్కడ చూసినా పసుపు మయమే దర్శనమిచ్చింది.

## విశ్వవిద్యాలయం అభివృద్ధి ప్రధాత : ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి

విశాఖపట్నం, జనవరి 20, ప్రభాతవార్త

ఏయూ ఖ్యాతిని జాతీయ స్థాయిలో ఇనుమడింప చేసిన ఘనత ఆయన సొంతం విద్యార్థులే తన కుటుంబం అంటూ వారి అభ్యున్నతే తనకు ప్రధానమని విశ్వసించిన నిస్వార్ధ ఆచార్యులాయన గత నాలుగు సంవత్సరాలుగా ప్రతీ క్షణం వర్సిటీ ప్రగతికే వెచ్చించిన వ్యక్తి త్వం విశ్వవిద్యాలయం ప్రతిష్టను ఇనుమడింపచేస్తూ నవ్య ఆలోచనలతో పనిచేస్తూ నూతన ప్రాజెక్టులను నిర్వహింస్తూ విశ్వవిద్యాలయ ప్రగతికి బాటలు వేసిన అసామాన్యులు ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి రెండవ పర్యాయం ఏయూ ఉపకులపతిగా శనివారం ఏయూ పరిపాలనా భవనంలో వీసీ కార్యాయలయం నుంచి ఆయన బాధ్యతలను చేపట్టి సేవలు కొనసాగిస్తారు. ఏయూ జాతీయ స్థాయిలో నాక్ డబుల్ ప్లస్ గ్రేడ్‌ని సాధించింది. దీనితో పాటు 3.74సిజిపిఏ తో సరికొత్త రికార్డును నమోదు చేసింది. ఆచార్యుల కొరత ఉన్న సమయంలో కూడా ఏయూ ఇంతటి విశిష్ట ర్యాంకింగ్ ను సాధించడం జాతీయ స్థాయిలో తొలి మూడు విశ్వవిద్యాలయాలలో ఒకటిగా ఏయూని నిలపడం వెనుక ఆచార్య ప్రసాదరెడ్డి నాలుగు సంవత్సరాల అవిశ్రాంతి కృషి ఉంది. రాష్ట్ర విశ్వవిద్యాలయాలకే కాకుండా కేంద్రీయ విశ్వవిద్యాలయాల కంటే మెరుగైన స్కోర్ ఏయూ సాధించడం సర్వసాధరణ విషయం కాదు అభివృద్ధిని స్వయంగా వీక్షించిన నాక కమిటీ చైర్మన్‌తో సహా సభ్యులు వర్సిటీ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి కార్యదీక్షతనున కొనియాడారు. అదేవిధంగా నాక్ గుర్తింపు ఏయూకు 2030వరకు వర్తిస్తుందని నాక్ పేర్కొంది. కోవిడ్ వంటి విపత్కర్ సమయాలలో సైతం సకాలంలో పరీక్షలు పూర్తిచేసి ఫలితాలను నిర్దేశిత సమయం కంటే ముందుగానే అందించారు. పేద మధ్యతరగతి విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యను మరింత చేరువ చేసే విధంగా వర్సిటీ వీసీగా పదవీ బాధ్యతలు చేపట్టిన వెంటనే ఇంజనీరింగ్ కళాశాలలో సీట్లు సంఖ్య రెట్టింపుచేశారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో గతంలో లేని విధంగా సొంతంగా ఒక స్టార్టప్ ఇంక్యుబేషన్ సెంటర్ ఆ హబ్‌ను తీర్చిదిద్దారు. నేడు 150కి పైగా స్టార్టప్ సంస్థలు ఇక్కడ నుంచి సేవలు అందిస్తూ వేలాదిమంది యువతకు ఉపాధిని సైతం అందిస్తున్నాయి. జియో ఇంజనీరింగ్‌కు పెరుగుతున్న అంతర్జాతీయ ప్రాధాన్యతను ముందుగానే గుర్తించి జియో ఇంజనీరింగ విభాగాన్ని పటిష్టం చేస్తూ సింగపూర్ కి చెందిన సంస్థతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ని దాదాపు రూ. 2కోట్ల వ్యయంతో ఏర్పాటుచేస్తున్నారు. మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థినులకు నూతన హాస్టల్ కల్పిస్తూ ప్రయోగశాలలు మౌళిక వసతులుతో సుసంపన్నం చేశారు. 98సంవత్సరాల వర్సిటీ చరిత్రలో ఫార్మశీ కళాశాల విద్యార్థినులుకు తొలిసారిగా ప్రత్యేక హాస్టల్ భవనాన్ని కళాశాలకు చేరువలో నిరి మ్మించి అందుబాటులోకి తీసుకువచ్చిన ఘనత ఆచార్య ప్రసాదరెడ్డికే సొంతం.ప్రతీ హాస్టల్ ని ఆధునీకరించి కొత్తవాటిలా తీర్చిదిద్ది విద్యార్థులకు ఉపయుక్తంగా నిలిపారు. అదే విధంగా ప్రతీ విభాగంలో టాయిలెట్స్ రెస్ట్‌రూమ్‌లను పూర్తిగా మార్పుచేశారు. కేవలం నాలుగు సంవత్సరాల కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను సమర్ధవంతంగా ప్రారంభించి పూర్తిచేసిన ఘనత ప్రసాదరెడ్డికే సాధ్యం ఏయూ పనిచేసిన ఆచార్యులు విభిన్న విశ్వవిద్యాలయాలకు ఉపకులపతులుగా సేవలందించిన ఉపకులపతులు సైతం ఇటీవల ఆచార్య ప్రసాదరెడ్డిని ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. అమెరికాలోని ప్రఖ్యాత సంస్థ ఎఫ్‌డిఏ డైరెక్టర్ ను ఏయూకు ఆహ్వానించి ఫార్మ రంగ పరిశ్రమలతో సమావేశం ఏర్పాటు చేసిన ఘనత ప్రసాదరెడ్డికే సాధ్యపడింది. కేంద్రీయ అనుబంధాన్ని మరింత బలోపేతం చేశారు. ఏయూలో నెలకొల్పిన టిడిఆర్ హబ్ నూతన విద్యవిధానాన్ని ఆచరణలో చూపుతోంది. ఐపిఆర్ చైర్ రాష్ట్రానికి నోడల్ ఏజన్సీగా సేవలు అందిస్తోంది ఐపిఆర్‌ని ఒక కోర్సుగా కూడా ఇప్పటికే ఏయూ అందిస్తోంది. గడచిన నాలుగు సంవత్సరాల కాలంలో ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి దార్శికతతో ఏయూలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తూ రానున్న మూడు సంవత్సరాలలో మరింత ప్రగతిని సాధిస్తుందని ఆచార్యులు విద్యార్థులు ఉద్యోగులు అశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీ గౌరీ పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న బుద్ధ నాగజగదీష్



అనకాపల్లి, జనవరి 20, ప్రభాతవార్త

శ్రీ గౌరీ పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో వేల్పుల వీధి గౌరమ్మ మహోత్సవ వేడుకలు సందర్భంగా శనివారం ఉదయం తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీశ్వర రావు గౌరి పరమేశ్వరి అమ్మవారి దర్శనకు కమిటీ వారి ఆహ్వానం మేరకు అర్చక స్వాములు దర్శనం చేయించి తీర్థప్రసాదములు అందించారు. అనంతరం కమిటీ వారు ఆయనను శాలువాతో సత్కరించి మెమొంటో ను బహుకరించారు. అదేవిధంగా పట్టణ శాఖ అధ్యక్షులు డా.కే కే వి ఏ నారాయణరావు, శాలువతో సత్కరించారు తెలుగుదేశం పార్టీ నాయకులు బొడ్డేడ మురళి జంపా మల్లికార్జునరావు విల్లూరి రమణబాబు, బొద్దపు ప్రసాదు వాకాడ బాబు కమిటీసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రెచ్చిపోతున్న అక్రమార్కులు...

ఎటపాక, జనవరి 20, ప్రభాతవార్త

రక్షకులే భక్షకులు అయితే సామాన్యుల పరిస్థితి ఏమిటి అనేది మండల ప్రజల ప్రశ్న? ఎటపాక మండల కేంద్రంలో జరుగుతున్న అక్రమాలకు హద్దు లేకుండా పోతుంది.దీనికి అధికారులే అండ అని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వివిధ రకాల వ్యాపారుల సిండికేట్‌లను చూసి ఉండవచ్చు విచిత్రంగా ఏటపాక మండల కేంద్రంలో మాత్రం ఒకే వర్గానికి చెందిన కొందరు అక్రమార్కులు అలాగే తెలంగాణకు చెందిన కొందరు అక్రమార్కులు కలిసి మాఫీయా సిండికేట్‌గా ఏర్పడి రాత్రి పగలు అనే తేడా లేకుండా విచ్చల విడిగా జోరుగా మట్టి ఇసుకను అక్రమ రవాణా చేస్తూ కాసులు దండుకుంటున్నారు. ఇదేమిటి అని ప్రశ్నించే వారు లేకపోవడంతో వారి వ్యాపారం ముదు మువ్వులు ఆరు కాయలుగా సాగిపోతుంది. ఎటపాక మండలంలో పట్టపగలే లారీలతో అక్రమంగా మట్టి ఇసుక రవాణాతో పాటు యాష్ బూడిదను సైతం అక్రమ రవాణా చేస్తూ చెబులు నింపుకుంటు ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు. ఇన్ని అక్రమాలు జరుగుతున్నా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు అని విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఇంత జరుగుతున్నా అక్రమార్కుల ఆగడాలను అరికట్టే వారు లేరా? అనే ప్రశ్న తలెత్తింది. అధికారులకు తెలిసే ఈ అక్రమాలు జరుగుతున్నాయి అని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. మైనింగ్ అధికారుల జాడే లేదు. మండల కేంద్రానికి దగ్గరలోని ఇంతకు జరుగుతుంటే అధికారుల మౌనం పలు అనుమానాలకు దారి తీస్తుంది. మాఫియా డాన్‌లు రెచ్చిపోతూ అంతా మా ఇష్టం..! మమ్ముల్ని ఆపేదెవరు..? మాకు అడ్డొచ్చేదెవరు...? అంటూ బహిరంగంగానే అధికార యంత్రాంగానికి మీడియాకు సవాల్ విసురుతున్నారు. ఇటువంటి అక్రమాల గురించి మీడియాలో కథనాలు వస్తే మాఫియా వ్యక్తులు బెదిరింపులకు పాల్పడుతున్నారు. మా వద్ద మీరు డబ్బులు డిమాండ్ చేశారు. మమ్ముల్ని మా సిబ్బందిని దూషించారు. మీ అంతు చూస్తాం, మీపై కేసులు పెడతామంటూ విలేకరులపై ముందస్తు బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారు. దీంతో వారి ఆగడాలు శృతి మించిపోతున్నాయి. ప్రభుత్వ భూముల్లో చెరువుల్లో పగలు రాత్రి అనే తేడా లేకుండా అక్రమ మట్టిని తవ్వి సరిహద్దు ప్రాంతం అయిన భద్రాచలంలో అమ్ముకొని కాసులు దండుకుంటున్నారు. మండల కేంద్రంలో కొందరు అనధికార ఇసుక ర్యాంపు తయారు చేసుకుని యద్దేచ్ఛగా రాత్రిపూట అక్రమ ఇసుక రవాణాను సాగిస్తున్నారు. ఇంత జరిగినా అధికారులు ఏమి చేయలేని పరిస్థితి లో ఉన్నారు అని అర్థం అవుతుంది. అసలు అక్రమార్కులకు వెనుక ఉన్న అనకొండ ఎవరు? ఎవరి కనుసన్నల్లో జరుగుతుంది. ఇటు అధికారులను అటు అక్రమార్కులకు నడిపించేది ఎవరు? అనేది అంతు చిక్కని ప్రశ్నగా మిగిలిపోతుంది. దీంతో మండల ప్రజలు, ప్రజా సంఘాలు వారు అక్రమార్కుల అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ మాఫియా ముఠా అధిపతికి ప అధికార పార్టీ అండదండలా? ముడుపుల మాయనా? ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇటువంటి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు ప్రజలు కోరుతున్నారు. మండల కేంద్రంలో భూ కబ్జాలు అక్రమ వ్యాపారాలు జరుగుతున్న అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. కోర్టు తీర్పులు సైతం లెక్కచేయకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగుతోంది. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి అక్రమార్కుల పై కఠిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ప్రజా ఉద్యమాలు తప్పవు అని అన్నారు.



## ఘనంగా ఆనంద్ జన్మదిన వేడుకలు

గోపాలపట్నం, జనవరి 20, ప్రభాతవార్త



పశ్చిమ నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమ న్వయకర్త, ఏపిఎంఎస్ఎంఐడిసి ఛైర్మెన్ ఆడారి ఆనంద్ కుమార్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరుపు కున్నారు. స్థానిక కుమారి కళ్యాణమండపంలో జివిఎంసి కోఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో వేలాది మంది హాజరయి ఆనంద్‌ను గజ మాలలు, పుష్ప గుచ్చాలు, శాలువలతో ముంచెత్తారు. ఆనంద్ మాట్లాడుతూ ఆడారి ఛారిటబుల్ ట్రస్టు ద్వారా ప్రజలకు సేవలందించడం తనకు ఎంతగానో సంతృ ప్తినిస్తుందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తన మీద నమ్మకం వుంచి పశ్చిమ ఇంఛార్జి బాధ్యతలను అప్పగించి మరింత సేవ చేసేందుకు అవకాశమిచ్చారన్నారు. తనకు అవకాశమున్నంతవరకు బడుగు బలహీన వర్గాలకు అండగా వుంటానని, అలాగే పశ్చిమ నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. బెహరా భాస్కరరావు మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గానికి మంచి నాయకుడిని, స్పురధృపిని, మితభాషిని అందించిన జగన్మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. రానున్న కాలంలో ఆనంద్‌ను శాసనసభ్యునిగా ఎన్నికయ్యేలా ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడు పనిచేయాలని కోరారు. ఈ సంధర్భంగా పాతగోపాలపట్నంకు చెందిన జాన్ విక్టర్, బాజీ జంక్షన్‌కు చెందిన లక్ష్మీకాంతంలకు వీల్‌చైర్లను, లక్ష్మీనగర్‌కు చెందిన సాయి మణికంఠ, సోమరాజులకు చెవిటి మిషన్లను ఉచితంగా అందజేసారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యురాలు పేడాడ రమణికుమారి, మార్కెటింగ్ ఛైర్మెన్ కృష్ణ, కార్పొరేటర్ సురేష్, గునిశెట్టి శ్రీనివాసరావు గేదెల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులకు స్థలసేకరణ

గోపాలపట్నం, జనవరి 20, ప్రభాతవార్త

మహా విశాఖ 92 వార్డు పరిదిలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శనివారం జివిఎంసి కోఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు రెవెన్యూ అధికారులతో కలిసి పర్యటించి స్థల సేకరణ జరిపారు. వెంకటాపురం స్మశానవాటిక, పద్మనాభనగర్ స్మశానవాటిక, కంపరపాలెం పార్కుల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి స్థలాలను సేకరించారు. పర్యటనలో డిఎ విజయ్‌కుమార్, ఇఇ.రమణమూర్తి, సర్వేయర్ అప్పన్న, టిపిఓ తేజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రహదారి ప్రమాద ప్రాణ రక్షణకు రూ.5 వేలు : జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

### జాతీయస్థాయి ప్రాణదాతలకు రూ.లక్ష అవార్డు -కరపత్రాలను ఆవిష్కరించిన కలెక్టర్



అనకాపల్లి, జనవరి 20, ప్రభాతవార్త

ప్రాణాంతక రహదారి ప్రమాదాలలో క్షతగాత్రులను గోల్డెన్ అవర్ సమయంలో ఆసుపత్రి లేదా ట్రామాకేర్ సెంటర్‌కు తరలించి తగిన చికిత్సను అందించడం ద్వారా ప్రాణాలను కాపాడిన ప్రాణ దాతలకు ప్రభుత్వం రూ.5వేల నగదు, ప్రశంసా పత్రం ఇస్తారని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. శనివారం ఆయన తన చాంబర్లో నిర్వహించిన కార్యక్రమంలో సురక్షితమైన రహదారి మీ జీవితానికి రక్ష, ప్రాణదాతల రక్షణ కొరకు మార్గదర్శకాలు అనే కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనంపై వెళ్లే ప్రతి ఒక్కరూ హెల్మెట్ పెట్టుకోవాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ తు.చ. తప్పక పాటించాలన్నారు. ఎక్కడైనా ప్రమాదం జరిగినట్లయితే వారికి తగిన సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి.దయానిధి, జిల్లా రవాణా అధికారి కె.వి.ప్రకాష్‌రావు, రవాణా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్ డి-అడిక్షన్ సెంటర్‌లో ఉద్యోగాలకు ఆహ్వానం

### జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఎస్.శ్రీనివాస్

అనకాపల్లి, జనవరి 20, ప్రభాతవార్త

జిల్లా ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో డ్రగ్ డి అడిక్షన్ సెంటర్‌లో ఖాళీగా ఉన్న మూడు పోస్టులకు ఒక సంవత్సరం తాత్కాలిక ప్రాతిపదికన జరిపే నియామకాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఎస్.శ్రీనివాస్ తెలిపారు. వైద్యాధికారి, కౌన్సిలర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టులకు అర్హత గలవారు తమ అన్ని సర్టిఫికెట్లను దరఖాస్తునకు జతపరిచి సూపరింటెండెంట్ వారి కార్యాలయం జిల్లా ఆసుపత్రి అనకాపల్లిలో ఈనెల 30వ తేదీ సాయంత్రం గం.5-00ల లోపు అందించాలని చెప్పారు. పోస్టులన్నీ ఓపెన్ కాంపిటీషన్ (ఓసి) కేటగిరిలో నింపబడతాయన్నారు. దరఖాస్తు ఫారాలను డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.అనకాపల్లి.ఏపి.జిఓవి.ఇన్‌లో డౌన్లోడ్ చేసుకోవాలని తెలిపారు.

## అంగన్వాడీలు సమ్మెపై ప్రభుత్వ వైఖరి మార్చుకోవాలి



నక్కపల్లి, జనవరి 20, ప్రభాతవార్త

అంగన్వాడీలు రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న సమ్మె నేటికి నలభై రోజులు పూర్తి అయ్యింది. ఈ సందర్భంగా నక్కపల్లిలో అంగన్వాడీ ప్రోజెక్టు కార్యాలయం వద్ద జరుగుతున్న సమ్మె శిబిరాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కోటేశ్వరరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.దేముడునాయుడులు సందర్శించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత నలభై రోజులుగా రాజ్యాంగ బద్దంగా శాంతియుతంగా రాష్ట్ర వ్యాప్తంగా లక్షా ఆరు వేల మంది అంగన్వాడీలు సమ్మె చేస్తుంటే ప్రభుత్వం స్పందించకపోవడం అత్యంత దారుణమైన చర్య అన్నారు. ప్రభుత్వం పంతాలకు పట్టింపులకు పోకుండా వెంటనే స్పందించి అంగన్వాడీలకు కనీస వేతనాలు, గ్రాట్యుటీ అమలు చేయాలని కోరారు, అధికారులు తమ వైఖరి మార్చుకోవాలని బెదిరింపులకు దిగిడం మానుకావాలని కోరారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం.అప్పలరాజు, యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం.దుర్గారాణి, యూనియన్ ప్రోజెక్టు అధ్యక్షులు బి.సుబ్బలక్ష్మి, కవిత, నూకరత్నం, లక్ష్మి రాజ్యం, తులసి, సత్యవేణి, లక్ష్మి, సీతారత్నం, వెంకటలక్ష్మి, భవాని తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డా.బంగారయ్య జన్మదిన వేడుకలు



నక్కపల్లి, జనవరి 20, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గం వైఎస్ఆర్సిపి నాయకులు, ప్రజా వైద్యులు కె.జి.హెచ్ విశ్రాంతి ఆర్.ఎం.వో. డా.బంగారయ్య పుట్టినరోజు వేడుకలు పార్టీ కార్యకర్తలు అభిమానులు శనివారం ఘనంగా నిర్వహించారు. జన్మదిన స్వామి పురస్కరించుకొని ఆయన అభిమానులు శనివారం నక్కపల్లి మండలం, ఉపమాక గ్రామంలో వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నంతరం నక్కపల్లి 100 పడకల ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. సాయంత్రం డా.బి.బి.ఆర్ ప్రజా వైద్యశాల వద్ద కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. నియోజకవర్గంలో పలు గ్రామాల్లో పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. గణేష్, నరేంద్ర, మహేష్, ఈశ్వరావు, సూర్య, చక్రి, మణికంఠ, శ్రీను, హరీష్ పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా డ్రైవర్లకు కంటిపరీక్షలు....



నక్కపల్లి, జనవరి 20, ప్రభాతవార్త

రోడ్డు భద్రత నెలలో భాగంగా ఈనెల 15 నుండి 14.02.2024 వరకు మేము ఆరోగ్య తనిఖీలో భాగంగా డ్రైవర్లకు సిబ్బందికి కంటి పరీక్షలు శనివారం నిర్వహించారు. ఈ కంటి పరీక్షల్లో టోల్ ప్లాజా సిబ్బందితోపాటు నేషనల్ హైవే సిబ్బంది, టోల్ ఐటిఎల్ సిబ్బంది, ఎన్.హెచ్.ఎ, స్థానిక ప్రజలు ఎన్‌హెచ్ఎ పారామెడికల్ సిబ్బందికి హేమ నేత్ర సంరక్షణ కేంద్రం ద్వారా ఆరోగ్యం ఈ పరీక్షలు నిర్వహించారు. ఈ కంటి పరీక్షలకు విశేష స్పందన లభించింది ఈ శిబిరాన్ని ఎన్ హెచ్ పిడి సురేంద్రనాథ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఎనిడబ్ల్యుస్ పిఎం బాల సుబ్రమణ్యం, నాగేశ్వరరావు, ఎనిడబ్ల్యుస్ పిఎం సునేని శ్రీనివాస్, ఎనిడబ్ల్యుస్ సేఫ్టీ మేనేజర్ అశోక్ రావుల్, టోల్ మేనేజర్ కృష్ణ, పవన్ నారాయణ, టిఎంటి మేనేజర్ సత్యనారాయణ, ఆఫీసర్ ప్రేమ్ కుమార్, ఐటిఎల్ సిబ్బంది పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా నవోదయ పరీక్షలు



నక్కపల్లి, జనవరి 20, ప్రభాతవార్త

నక్కపల్లి ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలలో శనివారం ఉదయం జరిగిన నవోదయ ఎంట్రెన్స్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. అందుకు సంబంధించి ఎంఈఓ నరేష్ పర్యవేక్షణలో పటిష్టమైన చర్యలు తీసుకున్నారు. 240 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 203 మంది హాజరయ్యారు పరీక్ష నిర్వాహణ సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశారు.

## ఉత్తరాంధ్ర ఎన్నికల నిర్వహణ జనసేన కమిటీలో బోడపాటికి చోటు...



నక్కపల్లి, జనవరి 20, ప్రభాతవార్త

జనసేన పార్టీ 2024 ఎన్నికల నిర్వహణ ఉత్తరాంధ్ర జోనల్ కమిటీ సభ్యులుగా పాయకరావుపేట నియోజకవర్గం చెందిన జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్తను పార్టీ రాష్ట్ర కమిటీ ఎంపిక చేసింది. జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్, నాయకత్వంలో రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ నేతృత్వంలో ఈ కమిటీ ప్రకటించిన జాబితాలో ఆయనకు చోటు లభించింది. శివదత్ మాట్లా డుతూ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఏ నమ్మకంతోనైతే ఈ కమిటీలో అవకాశం కల్పించారు. ఆ విధంగానే 2024లో జరిగే ఎన్నికల్లో కష్టపడి పని చేస్తానని, గ్రామ గ్రామాన పార్టీ అభివృద్ధి కృషి చేస్తామని అందరినీ కలుపుకొని ముందుకు సాగుతామని చెప్పారు. తనని ఎంపిక చేయడం పట్ల పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్‌తో పాటు రాష్ట్ర పార్టీ నాయకులకు, జిల్లా పార్టీ అధ్యక్షులు రమేష్ బాబు, నియోజకవర్గ నాయకులు గెడ్డం బుజ్జిలతోపాటు జిల్లా కమిటీ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అందరు సహకారంతో ముందుకు నడిపిస్తామని చెప్పారు. ఉత్తరాంధ్ర జోనల్ ఎన్నికల కమిటీలో చోటు లభించిన పట్ల జనసేన పార్టీ నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు ఆయనను అభినందించారు.

## గుమ్మడివానిపాలెం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు నేడు అంతరాయం

పీఎం పాలెం, జనవరి 20, ప్రభాతవార్త

21న ఆదివారం 33/11కెవి గిడిజాల లైన్ మెయింటెనెన్స్ కొరకు,ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును. ఈ కారణంగా గుమ్మడివానిపాలెం, సొంట్యాం, గిడిజాల, వేమగొట్టిపాలెం, ముచ్చర్ల, తంగుడుబిల్లి, దిబ్బడిపాలెం, మీందివానిపాలెం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలివేయబడునని పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం తెలిపారు.



మండలంలోని దొంకాడ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాల్లో స్వామివారికి మొక్కుబడులు తీర్చుకుంటున్న మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, నక్కపల్లి ఎంపిటిసి సభ్యురాలు వీసం దేవి ఉన్న దృశ్యం. (నక్కపల్లి, ప్రభాతవార్త)

## ఎమ్మెల్యే అభ్యర్ధి రేసులో కనిగిరి విశ్వేశ్వర రావు...



ఎటపాక, జనవరి 20, ప్రభాతవార్త

రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్ధి రేసులో కనిగిరి విశ్వేశ్వర రావు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.ఏజన్సీ ప్రాంతంలో జడేరు గ్రామం గంగవరం మండలంలో ఒక సామాన్య రైతు కుటుంబంలో పుట్టి అంచలంచెలుగా ఎదిగి ముప్పై నాలుగు ఏండ్లుగా సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయ వృత్తిలో రాణించి అనంతరం నియోజకవర్గం ప్రజలకు సేవ చేయాలి అనే దృఢ సంకల్పంతో ఉపాధ్యాయ వృతికి వాలంటీర్ రిటైర్మెంట్ తీసుకొని రాజకీయ రంగంలో ప్రవేశించి ఏజన్సీ ప్రాంత అభివృద్ధికి కష్టపడాలి అని తన వంతుగా ప్రజాబివృద్ధికి దోహద పడాలి అన్న ఆలోచనతో ఉన్నారని తెలుస్తుంది. ఒక మేధావి విద్యావంతుడు సమర్ధత కలిగిన వ్యక్తిగా గుర్తింపు ఉన్న వ్యక్తి గా ఈ ప్రాంత ప్రజల సుపరిచితుడుగా తన ప్రాంత ప్రజల రుణం తీర్చుకోవడానికి ఎమ్మెల్యే అభ్యర్ధి రేసులో ఉన్నారని ఇటువంటి వ్యక్తి ఎమ్మెల్యేగా ఉంటే ఏజన్సీ ప్రాంత ప్రజలకు అందుబాటులో అభివృద్ధి విద్యతో పాటు ఇక్కడ ప్రాంత వాసులకు కావాల్సిన మెడికల్ కాలేజ్ సెంట్రల్ వేటర్ని యూనివర్సిటీ గిరిజన మహిళ ఉపాధ్యాయ కళాశాల విటితో పాటు గిరిజన లా సెంట్రల్ యూనివర్సిటీ వంటి వాటికి కృషి చేసి వాటినీ స్థాపించి మా ప్రాంత వాసులకు విద్యను అందించే విద్యావంతుడు అయిన వ్యక్తి కనిగిరి విశ్వేశ్వరరావు అందుకే ఎమ్మెల్యే అభ్యర్ధిగా తాను ఉంటే బాగుంటుంది అని ఏజన్సీ ప్రాంత ప్రజలు నాయకులు వివిధ ప్రజా సంఘాల వారు కోరుతున్నారు. విద్య వైద్యం త్రాగు నీరు సాగునీరు వంటి అభివృద్ధి పథకాలు పురోగతి సాధిస్తాయి అని నియోజకవర్గ ప్రజలు తనపై మంచి విశ్వాసంతో ఉన్నారు అని సమాచారం. కోమరంబీమ్ జిల్లాకు అలాగే పోలవరం నిర్వాసితులకు తగు న్యాయం జరుగుతుంది అని మా గోడును అసెంబ్లీలో గళం వినిపిస్తారు అని నమ్మకం. ఇటువంటి వ్యక్తి కే ఎమ్మెల్యే సీటు దక్కాలని నియోజకవర్గ ప్రజలు ఎదురుచూస్తున్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన అంగన్వాడీ టీచర్ పాంగి సౌభాగ్యలక్ష్మి





ముంచంగిపుట్టు, జనవరి 20, ప్రభాతవార్త

మండలంలోని దారేలా పంచాయితీ దారేల గ్రామానికి చెందిన పాంగి సౌభాగ్య అంగన్వాడి టీచర్‌గా కొనసాగుతూ సమ్మెలో చురుకుగా పాల్గొన్న ఆమె సోమవారం అనారోగ్యంతో కేజీహెచ్‌లో చేరి ఆరోగ్య పరిస్థితి విషమించి శుక్రవారం రాత్రి మరణించడం మండల అంగన్వాడీలు శోకసంద్రంలో మునిగిపోయారు. సమ్మె శిబిరంలో ఆమె చిత్రపటాన్ని పూలమాలలు వేసి నివాళులు అర్పించి మౌనం పాటించారు. అనంతరం సిఐటియు మండల కార్యదర్శి కే శంకర్ రావు, సత్యవతి మాట్లాడుతూ ఆమె మరణానికి బాధ్యత జగన్ ప్రభుత్వానిదేనని, అంగన్వాడీల సమ్మె నేటికీ 40 రోజులు కొనసాగుతున్న ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం వారి న్యాయమైన న్యాయమైన డిమాండ్స్ స్పందించకుండా మొండి వైఖరి వహిస్తూ, అంగన్వాడీలపై ఎస్మా చట్టం ప్రయోగించడం, షోకస్ నోటీసులు ఇవ్వడం, టెర్మినేషన్ వంటి నోటీసులు ఇవ్వడంతో పాటు అనేక విధలుగా భయభ్రాంతులకు లోనై షుగర్, బీపీ, వంటి వ్యాధులకు గురై ఆకాల మరణానికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. సౌభాగ్య కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా 25 లక్షలు ఇవ్వాలని, కుటుంబానికి ప్రభుత్వమే ఆదుకోవాలని, మరణించిన కుటుంబానికి ఒక ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పి.భీమరాజు, అంగన్వాడీ యూనియన్ నాయకులు కాంతమ్మ, దేవి, చిలకమ్మ, అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్లు, మినీలు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్ సౌభాగ్య మరణం ప్రభుత్వ హత్యాయే

### కుటుంబానికి 25 లక్షలు నష్ట పరిహారం చెల్లించాలి : దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి డిమాండ్




ముంచంగిపుట్టు, జనవరి 20, ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండలం దారెల గ్రామానికి చెందిన పాంగి సౌభాగ్యవతి అంగన్వాడీ టీచర్ మృతి చెందడం వైసిపి ప్రభుత్వ నిర్లక్ష్యమేనని దారెల సర్పంచ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని ప్రతిరోజు మండల కేంద్రానికి వెళ్లి అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేస్తున్న తరుణంలో సొమ్మసిల్లి పడిపోయి ముంచం పుట్టు నుండి పాడేరు పాడేరు నుంచి విశాఖ కేజిహెచ్‌కి సౌభాగ్యని తీసుకు వెళ్లడం జరిగిందని అయితే అంగన్వాడి సిబ్బందిపై వైసీపీ ప్రభుత్వం ఎస్మా ప్రయోగించిన తర్వాత అనేకమంది అంగన్వాడి కార్యకర్తలు మానసిక ఇబ్బందులకు లోనఅవుతూ ఆర్థిక ఇబ్బందులు పడుతూ న్యాయబద్ధమైన కోరికలు పరిష్కరించాలని కోరుతున్నప్పటికీ ప్రభుత్వంలో చలానం లేకపోవడం ఇంకోపక్క జగన్ ప్రభుత్వం ఇబ్బంది పెట్టడం వల్లనే అంగన్వాడి టీచర్ సౌభాగ్య చనిపోయిందని దీనికి పూర్తి బాధ్యత జగన్ ప్రభుత్వం వహించాలని సౌభాగ్య కుటుంబానికి ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని 25 లక్షలు ఎక్స్‌గ్రేసే ప్రకటించాలని వైసిపి ప్రభుత్వాన్ని సర్పంచ్ పాండురంగ స్వామి డిమాండ్ చేశారు. సౌభాగ్య కుటుంబానికి ప్రగాఢ సంతాప సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అధిక గ్రామస్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గాజువాకలో శంకర్ ఫౌండేషన్ సేవలు మరింత విస్తృతం

### -పారిశ్రామిక ప్రాంత ప్రజలకు అందుబాటులో అత్యాధునిక కంటి వైద్యం



గాజువాక, జనవరి 20,ప్రభాతవార్త

కంటి వైద్య శిబిరాలు నిర్వహణ ద్వారా పేదలకు సేవలందిస్తున్న శంకర్ ఫౌండేషన్ తన సేవలను గాజువాక పారిశ్రామిక ప్రాంతంలో మరింతగా విస్తరించనుంది. ఈ మేరకు శనివారం కొత్త గాజువాక, బీసీ రోడ్డులోని శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి జనరల్ మేనేజర్ కె రాధాకృష్ణన్ మాట్లాడుతూ వైద్య సేవలను విస్తరించడంలో భాగంగా గాజువాకలో రెండు అల్ట్రా మోడ్రన్ ఆపరేషన్ థియేటర్లు, 20 పడకల సౌకర్యం, అత్యాధునిక రోగ నిర్ధారణ విధానాలు, ల్యాబ్, ఆప్టికల్, ఫార్మసీ వంటి వాటిని అందుబాటులోకి తెస్తున్నట్లు తెలిపారు. అనేక పరిశ్రమల చుట్టూ ఉన్న ఈ పారిశ్రామిక ప్రాంత ప్రజలు కంటికి సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్నా ఫౌండేషన్‌ను సంప్రదించవచ్చని కోరారు. నిష్ణాతులైన కంటి వైద్య నిపుణలతో ప్రస్తుతము గాజువాక సెంటర్ అవుట్ పేషెంట్లకు సేవలు అందిస్తోంది. ఫౌండేషన్ స్థాపించిన 1997 నుంచి నేటి దాకా 4,33,268 సర్జరీలు చేశామని, 25 లక్షల మంది అవుట్ పేషెంట్లకు సేవలు అందించామని 3,18,316 మంది స్కూల్ పిల్లలకు స్కీనింగ్ టెస్టులు జరిపినట్లు ఆసుపత్రి డిప్యూటీ జనరల్ మేనేజర్ (పి.ఆర్ ) కె.బంగారు రాజు వివరించారు. పిల్లల్లో అంధత్వ నివారణకు అనేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ ఆధునిక కంటి వైద్య సదుపాయాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని అంధత్వ నివారణకు కృషిచేయాలని కోరారు.

## ఆటో డ్రైవర్లకు అండగా వుంటా : బీజేపి ఎంపి జీవీఎల్ హామీ



గాజువాక, జనవరి 20,ప్రభాతవార్త

గాజువాక ఆటో డ్రైవర్స్, ఓనర్స్ వెల్ఫేర్ సంఘం అధ్యక్షులు గొలగాని అప్పలరాజు వురఫ్ నాయుడు తదితరులు నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో బీజేపి ఎంపి జీవీఎల్ నరసింహారావుని ఆయన క్యాంపు కార్యాలయంలో శనివారం కలసి ప్రతి బస్టాప్‌కి వంద మీటర్ల దూరంలో ఆటోలు నిలిపే స్థలం అధికారికంగా కేటాయించాలని, పోలీసు వారు అక్రమ కేసులు పెట్టకుండా చూడాలని, ప్రైవేటు ఫైనాన్సు వారి వేధింపుల నుండి రక్షించాలని, లోను వాయిదాలు పూర్తిగా జమ చేసి మూడేళ్లయినా తమ పేరున ఆటో రిజిస్టరు చేయడం లేదని, తమకు ఈఎస్ఐ, పిఎఫ్ వర్తించే విధంగా కృషి చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎంపి జీవీఎల్ సంబంధిత అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని నరసింగరావు చెప్పారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఆటో డ్రైవర్స్ సంఘం ప్రతినిధులు, ఆటో డ్రైవర్స్ ఉన్నారు.

## సర్పంచ్ బొజ్జయ్యకు కృతజ్ఞతలు తెలుపుతున్న గ్రామస్తులు....



రంపచోడవరం, జనవరి 20, ప్రభాతవార్త

రంపచోడవరం సర్పంచ్ మంగా బొజ్జయ్యకు గ్రామ స్థులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు వివరాల్లోకి వెళితే రంపచోడవరంలో గత కొన్ని నెలలుగా కోతులతో గ్రామస్తులు నానా ఇబ్బందులు పడుతున్నారు. కోతులతో ఇబ్బందులు భరించలేక గ్రామస్తులు పంచాయితీ అధికారులను సంప్రదించగా సర్పంచ్ మంగా బొజ్జయ్య కోతులపై ప్రత్యేక దృష్టి పెట్టి కోతులను పట్టుకోవడం జరుగుతుంది. రంపచోడవరంలో రంప రోడ్డు, గంగాలమ్మ గుడి వీధి, సంత మార్కెట్ వీధులలో సుమారు 500 కోతులను పట్టుకోవడం జరిగింది. ఇంకో 20 రోజులు పాటు రంపచోడవరం పంచాయితీ పరిధిలో ఉన్న కోతులను పట్టుకొని దూరంగా అటవీ ప్రాంతంలో వదిలేయడం జరుగుతుందని తెలిపారు. కోతులను పట్టించి ప్రజల సమస్యలు తీరుస్తున్న సర్పంచ్ బొజ్జయ్యపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా విశాఖ పశ్చిమ వైకాపా సమన్వయ కర్త ఆడారి జన్మదిన వేడుకలు



గాజువాక, జనవరి 20,ప్రభాతవార్త

పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త విశాఖ డైరీ చైర్మన్ ఎంఎస్ఎం ఈ కార్పొరేషన్ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ జన్మదిన వేడుకలు పారిశ్రామిక ప్రాంతం 60వ వార్డు అశోక్ నగర్‌లో శనివారం వైకాపా నగర కార్యదర్శి సరగడం పత్నిరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేకులు కట్ చేసి స్థానికులకు పంచిపెట్టి ఆడారి ఆనంద్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పత్నిరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పరుస్తున్నారని ఆయన పాలనలో వివిధ సంక్షేమ పథకాలపై రాష్ట్ర ప్రజలందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. రఫాల్ శ్రీను, మడక శ్రీనివాసరావు, కే.మని, సుబ్బలక్ష్మితో పాటు పలువురు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం...





నక్కపల్లి, జనవరి 20, ప్రభాతవార్త

మండలంలోని దొంకాడ గ్రామంలో ప్రతిష్టాత్మంగా సంక్రాంతి వెళ్లిన వారంలో జరిగే వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు శనివారం ఘనంగా నిర్వహించారు. కళ్యాణానికి భక్తులు చుట్టుపక్కల గ్రామాల నుంచి చేరుకొని పూజా కార్యక్రమంలో నిర్వహించారు. గ్రామానికి చెందిన పలువురు దంపతులతో కలిసి కల్యాణంలో భాగస్వాములు అయ్యారు. అనంతరం నిర్వహించిన అన్నదాన సమారాధన కార్యక్రమంలో భక్తులు పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు. ఈ మేరకు వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాల్లో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ సర్పంచ్ కొండలరావు లతోపాటు పలువురు పెద్దలు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను సద్వినియోగించుకోవాలి...



పీఎం పాలెం, జనవరి 20, ప్రభాతవార్త

రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారు భీమునిపట్నం పరిదిలో గల కోరాడ గ్రామంలో సందర్శించి, జగనన్న ఆరోగ్య సురక్ష ఫోల్డర్, కేస్ షీట్‌లను పరిశీలించి అక్కడ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ వైద్య శిబిరాల్లో స్పెషలిస్ట్ డాక్టర్ సేవలు, డెంటల్ తో సహా ప్రజలందరూ వినియోగించుకోవాలని తెలిపారు. స్పెషలిస్ట్ డాక్టర్స్ గైనకాలజీ, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, డెంటల్‌కు సంబంధించి చూస్తారని తెలిపారు. ఈ శిబిరాల్లో ముఖ్యంగా ఉచిత నేత్ర వైద్యం, కంటి శుక్లాలను గుర్తించి ఉచితంగా ఆపరేషన్ చేసి కళ్ళద్దాలు ఇస్తారు. కనుక ఈ ప్రాంత ప్రజలందరూ కూడా ఈ జగనన్న ఆరోగ్య వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని, రక్త పరీక్షలు, వివిధ రకాలైన పరీక్షలు కూడా చేస్తారని, అనేకరకాల మందులు కూడా ఉచితంగా అందచేస్తారని తెలియచేసారు. ఈ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు జూన్ వరకు కొనసాగుతాయని ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్శనలో డా.బి.ఉమావతి, జిల్లా నోడల్ అధికారి, స్థానిక వార్డు సభ్యులు, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, జివిఎంసి అధికారులు, ఆరోగ్య సిబ్బంది, నాగభూషణం, ఎంపిహెచ్ఈఓ పాల్గొన్నారు.

## ఇంటినే వ్యవసాయ క్షేత్రంగా మార్చుకోవాలి

### టెర్రస్‌పై సేంద్రియ వ్యవసాయం శుభపరిణామం -ప్రతీ ఒక్కరూ మొక్కలను పెంచి పర్యావరణాన్ని కాపాడాలి :విశాఖ రూరల్ తహశీల్దార్ సనపల రమణయ్య



పీఎం పాలెం, జనవరి 20, ప్రభాతవార్త

ప్రతీ ఇంటిని వ్యవసాయ క్షేత్రంగా మార్చుకోవడం ద్వారా రాబోయే తరాలకు ఆరోగ్యాన్ని అందిచే వాళ్ళు అవుతారని విశాఖ రూరల్ తహశీల్దార్ సనపల రమణయ్య అన్నారు. శనివారం 7వ వార్డులో రైతునేస్తం పురస్కార గ్రహీత బంగారు ఝాన్సీ మిద్దెతోటను సతీసమేతంగా సందర్శించారు. కేవలం 60 గజాల మిద్దె మీద అనేక రకాల పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, ఔషధ, స్పైసెస్ మొక్కలను పెంచుతున్న ఝాన్సీని అభినందించారు. ఝాన్సీని ప్రతీ ఒక్కరూ అందర్శంగా తీసుకొని కొంచెం సమయం వెచ్చించి సేంద్రియ పద్ధతుల్లో ఎవరికి కావాల్సిన కూరగాయలు, ఆకుకూరలు, పండ్లను పండిచుకొని ఆరోగ్యంగా జీవించాలని సూచించారు. నగరం కాంక్రీట్ జంగిల్‌గా మారుతున్న తరుణంలో ఇటువంటి చాల అవసరమని చెప్పారు. ప్రతీ ఒక్కరూ ఇలాంటి పద్దతుల ద్వారా ఆరోగ్యంతో పాటు పర్యావరణం పరిరక్షణలో భాగస్వామ్యులు కావాలని సూచించారు. ప్రభుత్వం కూడా దీనికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. మిద్దె తోట నిర్వహణలో తాను అవలంభిస్తున్న పూర్వీకుల నాటి సేంద్రియ పద్ధతులను టెర్రస్ గార్డెనర్ బంగారు ఝాన్సీ తహశీల్దార్ రమణయ్యకు వివరించారు. రసాయనిక అవశేషాలు లేని ఆకుకూరలు, కాయలు, పండ్లు పండిస్తూ తన కుటుంబ సభ్యులకు ఆరోగ్యం అందించడంతో పాటుగా సేంద్రియ వ్యవసాయం పట్ల అందరిని చైతన్యం చేస్తున్నాని తెలిపారు. తనను చూసి కొందరైన మిద్దె తోటలను సేంద్రియ విధానంలో పండిచుకొని ఆరోగ్యంగా జీవించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ ప్రేమికులు బంగారు ప్రకాష్, తెంటు మాధవి తదితరులు పాల్గొన్నారు.

## డా.బి.ఆర్.అంబేద్కర్ సామాజిక న్యాయశిల్పం ఆవిష్కరణకు హాజరైన లోచల సుజాత



గొలుగొండ, జనవరి 20, ప్రభాతవార్త

విజయవాడ నడిబొడ్డున ప్రపంచంలోనే అతి పెద్దదైనా భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ సామాజిక న్యాయశిల్పం ఆవిష్కరణకు హాజరైన ఏ.ఎల్.పురం మేజర్ పంచాయితీ సర్పంచ్ అనకాపల్లి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు లోచల సుజాత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ ఇలాంటి మహోన్నతమైన చారిత్రాత్మక కార్యక్రమా నికి నేను రావటం చాలా సంతోషంగా ఉందన్నారు. అంబే ద్కర్ చేసిన కృషి అందించిన న్యాయ పరజ్ఞానం నేటికీ మనం స్మరించుకొంటున్నామని ఆ కృషీవలుడు సాధించిన విజయాలను తెలిపే ఈ గౌరవ చిహ్నం నేటి తరముతో పాటు భావితరాలకు స్ఫూర్తిగా ఉంటుందన్నారు. అదేవిధంగా ఇంత ఎత్తయినా విగ్రహాన్ని అయన ఆశయాలను ముందుకు తీసుకువెళుతున్న మన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారి చేతులు మీదగా ప్రారంభించబడటం సంతోషించి తగిన విషయం అన్నారు. అలాగే ఇంతటి అద్భుతమైన విగ్రహ నిర్మాణములో భాగస్వాము లైన్ ప్రతీ ఒక్కరికి, పర్యవేక్షణలో ముఖ్య భూమిక వహించిన మన రాష్ట్ర సాంఘిక శాఖ మాత్యులు మేరుగ నాగార్జునకి స్మృతి వన ప్రాంగణంలో పుష్ప గుచ్ఛాన్నందించి కృతజ్ఞతలు తెలిపారు.

## టిడిపి అధికారంలోకి వస్తే ...

### నాడు టిడిపి గిరిజనులకు కోసం జిఓ నెం.3ను తీసుకు వస్తే వైసిపి రద్దు చేసింది -ఏడేళ్ళలో వైసిపి చేసింది ఏమీ లేదు -నాడు టిడిపి కాఫీని పరిచయం చేస్తే - నేడు వైసిపి గంజాయిని పరిచయం చేసింది -ఎస్టీల కోసం వైసిపి మాటలు కోటలు దాటుతున్నాయి- చేతలు మాత్రం గడపలు దాటవు -భవిష్యత్‌లో అరకు కాఫీని ప్రపంచ వ్యాప్తం చేసే భాధ్యత టిడిపి దే -ఐదేళ్ళలో 20 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం -అరకు అసెంబ్లీ అభ్యర్ధిగా దొన్ను దొర పేరును ప్రకటన

అరకులోయ, జనవరి 20, ప్రభాతవార్త

రా ష్ట్రంలో త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అదికారంలోకి వస్తే స్థానిక గిరిజనులకే ఉద్యోగాలు వచ్చేలా జిఓ నెంబర్ 3 ను తిరిగి తీసుకువస్తామని ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు, పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శనివారం అరకులోయ నియోజకవర్గం డుంబ్రిగుడ మండలం జైపూర్ జంక్షన్ సమీపంలో టిడిపి అరకులోయ నియోజకవర్గం ఇన్‌చార్జి సివేరి దొన్నుదొర ఆద్వర్యం లో రా..కదలి రా..జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం తథ్యమని అన్నారు. త్వరలో వైసిపి పార్టీ ఖాళీ అయిపోతుందని, ఇప్పటికే సగం ఖాళీ అయిపోయిందన్నారు. సైకో పాలనను సాగనంపడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని చెప్పారు. గిరిజనుల అభ్యన్నతి కోసం నాడు తెలుగుదేశం పార్టీ సంక్షేమ పథకాలను ప్రవేశపెడితే నేడు 16 పథకాలను వైసిపి ప్రభుత్వం రద్దు చేసిందని చెప్పారు. గిరిజన పిల్లలు చదువు కోవడం జగన్ కు ఇష్టం లేదన్నారు. గిరిజన బిడ్డలకు ఐఎఎస్, ఐపిఎస్ కోచింగ్ ఇప్పంచిన ఘనత టిడిదే నన్నారు. టిడిపి జిఓ నెంబర్ 3 ను తీసుకువస్తే వైసిపి రద్దు చేసిందన్నారు. బీఈడి,టిటీసీ పాస్ కాకపోయినా, గిరిజన ప్రాంతంలో స్థానికులకే ఎస్టీఆర్ టీచర్ పోస్టులిచినట్లు తెలియజేసారు. టిడిపి గిరి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తే జగన్ ప్రభుత్వం మాత్రం గిరిజనుల పొట్టగొడుతున్నారని చెప్పారు. జిఓ నెంబర్ 3 ను ఎందుకు రద్దు చేసిందో వైసిపి సమాదానం చెప్పాలన్నారు. బటన్ నొక్కడ తప్ప గిరిజనులకు జగన్ చేసిందేమి లేదన్నారు. ఐదేళ్ళ పాలనలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేసింది ఏమీ లేదని చెప్పారు. వైసిపి అరాచకపాలనపై ప్రజలు అసంతృప్తి తో ఉన్నారని, ఎప్పుడు ఎన్నికలు వస్తాయా ? వైసిపి ని సాగనంపుదామా అని ప్రజలు ఉన్నారన్నారు. అరకు కాఫీని టిడిపి ప్రపంచానికి పరిచయం చేసిందని, ప్యారిస్ లో అరకు కాఫీ ఉందంటే అదంతా టిడిపి కృషే నన్నారు. భవిష్యత్ లో ప్రపంచ వ్యాప్తంగా అరకు కాఫీని మరింత దగ్గర చేసే భాద్యత తాను తీసుకుంటానని చెప్పారు. తనకు ఎంతో నచ్చిన ప్రాంతం అరకు ప్రాంతమని, ప్రకృతి రమణీయతకు, ప్రశాంతతకు అరకు నెలవు అని అన్నారు. అరకు లో పండించే పంటలకు గిట్టుబాటు ధర దక్కడం లేదన్నారు. జాబ్ క్యాలెండర్ అన్నాడు, ఉద్యోగం ఇచ్చాడా ఎవరికైనా అని చం ద్రబాబు ప్రశ్నించారు. వైసిపి గొంతు కోసే పార్టీ అని, టిడిపి మంచి కోరే పార్టీ అని చంద్రబాబు అన్నారు. టిడిపి తోనే రాష్ట్ర ప్రజలకు స్వర్ణయుగం వస్తుందని చం ద్రబాబు అన్నారు. టిడిపి హయంలో టెక్నాలిజి పెరిగిందన్నారు. ప్రజలు టిడిపి పాలనను కోరుకుంటున్నారని, ప్రజల అశ్వీలతో అదికారంలోకి వస్తుందని చంద్రబాబు ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. ఇదిలా ఉండగా సభ చివరిలో చంద్రబాబు అరకు అసెంబ్లీ అభ్యర్ధిగా సివేరి దొన్ను దొర ను ప్రకటించి, ప్రతి ఒక్కరూ ఐకమత్యంగా పార్టీని గెలిపించాలన్నారు. కాగా రా..కదలి రా.. బహిరంగ సభకు టిడిపి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ అధ్యక్షత వహించారు. బారీ బహిరంగ సభకు వేలాది గా ప్రజలు తరలి రావడంతో ఆ ప్రాంగణం పసుపు మయంగా మారింది. జై చంద్రబాబు, జై జై తెలుగుదేశం అని నినాదాలు హోరెత్తాయి. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నక్కా ఆనందబాబు, గుమ్మడి సంధ్యారాణి, దువ్వాడపు రామారావు, గవిరెడ్డి రామానాయుడు, వంతల రాజేశ్వరి, వంతల నాగేశ్వరావు, సివేరి అబ్రహ ం,పెట్టెలి దాసుబాబు,యువనాయకుడు కిల్లో శ్యాం, టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టగుళ్ళి సుబ్బారావు, రా ష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, సర్పంచ్ కొట్టగుళ్ళి ఉషారాణి, వంజంగి కాంతమ్మ, మాజీ మంత్రి మణి కుమారి, అరకు నియోజకవర్గం మీడియా కో ఆర్డినేటర్ నాగరాజు, జగన్, రాజేకుమార్, వెంకట, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## బాబుష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ



విజయనగరం అర్బన్, జనవరి 20 ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, జనసేనపార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఉమ్మడిగా బాబుష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ అనే పథకం ద్వారా ప్రజలకు చేరువయ్యే కార్యక్రమాన్ని రూపొందించారు. అందులో భాగంగా శనివారం విజయనగరం పట్టణంలో గల 2,3 డివిజన్ పూల్‌బాగ్ ప్రాంతంలో నియోజకవర్గ ఇన్‌చార్జి పూసపాటి అదితి గజపతిరాజు పర్యటించారు. ఈ కార్యక్రమంలో ఆమె ఇంటింటికి వెళ్ళి బాబుష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ ప్రజలకు తెలుగుదేశంపార్టీ అందించే పథకాలను వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్-6 హామీలను తుచా తప్పకుండా తెలుగుదేశం పార్టీ అమలు చేస్తుందని పేర్కొన్నారు. గతంలో కూడా తెలుగుదేశంపార్టీ హయాంలోనే బీసీ కాలనీ, పూల్‌బాగ్ కాలనీ వంటి అతిపెద్ద కాలనీలు నిర్మించబడ్డాయని వీటిన్నింటినీ అన్న నందమూరి తారకరామారావు, నారాచంద్రబాబునాయుడు హాయంలోనే బలహీన వర్గాలకు అందజేయడం జరిగిందన్నారు. మళ్ళీ నారా చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్ ఉమ్మడిగా మేలు చేయడానికి సిద్దంగా ఉన్నారని ఉమ్మడి అభ్యర్థులను గెలిపించి చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వి.మణికుమార్, కిలాన పార్వతి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అప్ రాష్ట్ర ఇన్‌చార్జి పర్యటన



విజయనగరం అర్బన్, జనవరి 20 ప్రభాతవార్త

ఆమ్ ఆద్మీపార్టీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జి ఆర్.మణినాయుడు రాష్ట్ర పర్యటనకు రానున్నట్లు పార్టీ అధికార ప్రతినిధి కె.దయానంద్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఆయన ఆమ్ ఆద్మీ పార్టీ కార్యాలయంలో పర్యటన వివరాలను ప్రకటించారు. ఈ నెల 22,23,24న చంద్రగిరి, నెల్లూరు జిల్లాలో జరిగే పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. 25న తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు, రాజానగరంలో పర్యటిస్తారని, 26న ఉదయం కోనసీమ జిల్లా రావులపాలెంలోను, మధ్యాహ్నం అనకాపల్లిలోను పర్యటిస్తారన్నారు. 27న ఉదయం అల్లూరిసీతారామరాజు జిల్లాలోను, మధ్యాహ్నం విశాఖపట్నంలో జరిగే పార్టీ సమావేశాల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ పర్యటనలో రానున్న ఎన్నికల ఆమ్ ఆద్మీ పార్టీ భవిష్యత్ కార్యాచరణకు సంబందించి శ్రేణులకు దిశ, నిర్దేశం చేయనున్నారని ఆయా జిల్లా కన్వీనర్ల ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమాలకు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఈ నెల 22నపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో దీపోత్సవం



విజయనగరం అర్బన్, జనవరి 20 ప్రభాతవార్త

అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి ఆదేశాల మేరకు 22వతేదీ సోమవారం శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయం వద్ద దీపోత్సవం కార్యక్రమాన్ని రూపొందించామని ప్రాజెక్టు చైర్మన్ కుమ్మరిగుంట శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 22 సోమవారం సాయంత్రం 5 గంటల నుంచి దేవాలయం వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటం, తెప్పట గుళ్ళు, సన్నాయిమేళం, శ్రీరామచంద్ర సంకర్తీనలను ఆలపిస్తారని తెలిపారు. కమిటీ సభ్యులు, భక్తులు, దాతలు సహాయ సహకారాలతో దీపోత్సవం అనంతరం ప్రసాద వితరణ పట్టణంలో 25 కూడళ్లలో ఉచితంగా పుల్కాలు వితరణ కార్యక్రమం ఉంటుందన్నారు. భక్తుల అందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. దీపోత్సవానికి అవసరమైన సామాగ్రిని దేవాలయం వారు ఉచితంగా ఇస్తారని దేవాలయం కన్వీనర్ పెంటపాటి కామరాజు తెలిపారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి



విజయనగరం అర్బన్, జనవరి 20 ప్రభాతవార్త

ప్రజల్లో అవగాహన కల్పించడం ద్వారా జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి రోడ్డు రవాణాశాఖాధికారులను కోరారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను శనివారం ప్రారంభించారు. దీనికి సంబందించిన గోడప త్రికలను, కరపత్రాలను కలెక్టర చాంబర్‌లో ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వశాఖల ఆదేశాల మేరకు జనవరి 20 నుంచి ఫిబ్రవరి 19 వరకు రహదారి భద్రత మాసోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. రహదారి భద్రత నియామాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం దావ్రా కొంతవరకు నివారించవచ్చని ఆమె సూచించారు. దీనిలో భాగంగా వివిధ వర్గాల వారికి యువతకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయాలని సూచించారు. ఉప రవాణాశాఖ కమిషనర్ జి.ఆర్.రవీంద్రనాద్ మాట్లాడుతూ మాసోత్సవాల షెడ్యూల్‌ను కలెక్టర్‌కు వివరించారు. ప్రతీయేటా దేశంలో సుమారు నాలుగున్నరలక్ష రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు. లక్షా యాభైవేల రహదారి మరణాలు జరుగుతున్నాయన్నారు. ఇవి దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయన్నారు. ఎంతో మంది కుటుంబ యజమానులు, యువకులు మరణించడంతో ఆ కుటుంబీలకు శోకం లభిస్తుందన్నారు. ప్రతీయేటా రహదారి భద్రత మాసోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్లు దుర్గాప్రసాద్, వి శ్రవ్య ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల చేస్తున్న న్యాయమైన పోరాటానికి సంఘీభావం



బలిజిపేట, జనవరి 20 ప్రభాతవార్త

అంగన్వాడీల చేస్తున్న న్యాయమైన పోరాటానికి సంఘీభావం తెలియజేస్తూ సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, రైస్‌మిల్ కార్మికుల సంఘం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం బలిజిపేటలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యమ్మల మన్మధరావు మాట్లాడుతూ గత 40 రోజుల నుంచి అంగన్వాడీలు తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలని పెరుగుతున్న ధరలకు అనుకూలంగా జీతాలు పెంచాలని గ్రాడ్యుటీ ఇవ్వాలని చట్టబద్ధంగా ప్రభుత్వానికి అధికారులకు సమ్మె నోటీసులు ఇచ్చి సమ్మె చేస్తుంటే సమస్య పరిష్కారం చేయాలేని ప్రభుత్వం అంగన్వాడీలను భయపెట్టి నస్మా చట్టం జీవో నెంబర్ రెండు తీసుకొచ్చి అత్యంత దారుణంగా షోకజ్ నోటీసులు జారీ చేసి అనేక మంది అంగన్వాడీ మరణానికి కారణమైందని ప్రభుత్వం ఆరు సార్లు చర్చలు జరిపినప్పటికీ జీతం పెంచుతామంటన్నారు తప్ప ఎంత పెంచుతారో చెప్పడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్వాడీల మీద తప్పుడు ప్రచారం చేస్తూ అధకిఆరులతో భయభ్రాంతులకు గురి చేయిస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయాలని పెరుగుతున్న ధరలకు అనుకూలంగా జీతభత్యాలు పెంచాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుయేటి అమలు చేయాలని చనిపోయినటువంటి అంగన్వాడీలకు నష్టపరిహారం ఇవ్వాలన్నారు ఈ కార్యక్రమంలో వంజరపు సత్యనాయుడు, భానమూర్తి, నల్ల ఈశ్వరరావు, పాలీల అప్పారావు, ఆనంద్, సింహచలం, తదితరులు పాల్గొన్నారు

## సీఎం సమావేశం జయప్రదం చేయండి : డిప్యూటీ సీఎం



సాలూరు, జనవరి 20 ప్రభాతవార్త

ఈ నెల 27వ తేదీన బీమిలలో జరగబోవు ఉత్తరా ంధ్ర జిల్లాల సీఎం క్యాడర్ సమావేశానికి నియోకజవర్గ వైఎస్సార్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు జయప్రదం చేయాలని డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర పిలుపునిచ్చారు. శనివారం ఉదయం డిప్యూటీ సీఎం క్యాంప్ కార్యాలయం నుంచి రాజన్నదొర స్థానిక విలేకర్లకు ఒక ప్రకటన విడుదల చేశారు. అందులో ఆయన మాటలలో సాలూరు నియోజకవర్గ వైకాపా మండల అధ్యక్షుడు ఎంపిపిలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జెసిఎస్ కన్వీనర్లు, గృహసారధులు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అంతేకాకుండా ఆదివారం మధ్యాహ్నం వెలంపేట కల్యాణ మండపంలో నిర్వహిస్తున్న సన్నాహ సమావేశానికి అందరూ తప్పక హాజరు కావాలని తెలియజేశారు.

## వేర్వేరు తనిఖీలో 95 లీటర్లు నాటుసారా పట్టుకున్న పోలీసులు



పాచిపెంట, జనవరి 20 ప్రభాతవార్త

మండలంలో శనివారం జాతీయ రహదారి పి.కోనవలస, పద్మాపురం జంక్షన్‌లో వాహనాలు తనిఖీ చేస్తూ 95 లీటర్లు నాటుసారాను పట్టుకున్నట్లు స్థానిక ఎస్.ఐ నారాయణరావు విలేకర్లకు తెలిపారు. పోలీసులు వివరాలు ప్రకారం పి.కొనవలస వద్ద నాటుసారా ప్యాకెట్లతో 20 లీటర్లతో ప్రియా వద్ద నుంచి 25 లీటర్లు సారా ప్యాకెట్లు పట్టుకున్నట్లు తెలిపారు. అలాగే పాచిపెంట సమీపంలో పద్మాపురం జంక్షన్ వద్ద ద్విచక్ర వాహనంతో రెండు గోనెసంచులతో , సారా క్యాన్ తీసుకొస్తుండగా కన్నయ్యను అదుపులోకి తీసుకుని వీరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ తెలిపారు. ఈయన వెంట ఎ.ఎస్.ఐ ముసలయ్య పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలి



గుర్ల, జనవరి 20 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం హిట్ అండ్ చట్టం రద్దు చేయాలని ఈ చట్టం వల్ల డ్రైవర్ల జీవితాలు నాశనం చేసేలా ఉందని శ్రీ కనకదుర్గ తల్లి లారీ డ్రైవర్లు, క్లీనర్స్ యూనియన్ కార్యదర్శి పతివాడ సోమేష్ వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన హిట్ అండ్ రన్ చట్టం 106ను వ్యతిరేకిస్తూ మండల కేంద్రంలో శనివారం పలువురు లారీ డ్రైవర్లు పెద్ద ఎత్తున నిరసనలు తెలియజేశారు. ముందుగా స్థానిక పోలీసుస్టేషన్‌కు వెళ్ళి తమ సాధక బాధలను తెలుపుతూ ఎస్.ఐ ఎస్. బాస్కరరావుకు వినతి పత్రం అందించారు. అనంతరం డ్రైవర్లంతా గుర్ల పోలీస్‌స్టేషన్ నుంచి పెట్రోల్ బంకు వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు డ్రైవర్లు మాట్లాడుతూ ఈ చట్టం డ్రైవర్ల జీవితాలను నాశనం చేసేలా ఉందన్నారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు ఊహించని రీతిలో ఆకస్మికంగా జరుగుతున్నాయి అయితే రోడ్డు ప్రమాదాలు డ్రైవర్‌ని బాద్యుడిని చేసి శిక్షించడం అమానుషమన్నారు. వాస్తవంగా ఎటువంటి ఉద్యోగ అవకాశాలు లేనివారు డ్రైవర్ వృత్తిని చేటప్టడం జరుగుతోందన్నారు. డ్రైవర్ పని చేస్తూ కొద్దోగొప్పో జీతంతో తమ డ్రైవర్లు తమ కుటుంబాలను పోషించకుంటున్నారన్నారు. అలాంటి డ్రైవర్లు అనుకోని సందర్భంలో ప్రమాదాలు చేస్తే ఏడు నుంచి 10 సంవత్సరాలు పాటు జైలు శిక్ష విధించడంతో పాటు సుమారు రూ.ఏడు లక్షల వరకు జరిమానా కట్టించడమంటే డ్రైవర్ల పాలిట యమపాశంగా ఉందన్నారు. చట్టాన్ని వెనక్కి తీసుకోకుంటే పెద్దఎత్తున నిరసనలు తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు బోడసింగి త్రినాధరావు, ఉపాధ్యక్షుడు పతివాడ సత్యనారాయణ, కార్యదర్శి పతివాడ సోమేష్, సభ్యులు వాళ్లె వాసు, బోడసింగి లక్ష్మణ, రెడ్డి రామారావు, బొంతి రామునాయుడు, బూర్లె వెంకన్న, రొంగలి సూరిబాబు, కోరాడ సన్యాసిరావు, తదతరులు పాల్గొన్నారు.

## మహిళా సమస్యలపై తక్షణమే పరిష్కరించాలి



సాలూరు, జనవరి 20 ప్రభాతవార్త

సాలూరు పట్టణ సిఐగా బాద్యతలు తీసుకున్న జి.డి బాబుని మర్యాదపూర్వకంగా పోలీస్‌స్టేషన్‌లో శనివారం స్ఫూర్తి మహిళా మండలి డైరెక్టర్ బలగ రాధ కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై పోలీస్‌శాఖ ద్వారా న్యాయం చేకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. అలాగే పలు విధాలుగా మహిళలు సమస్యలను ఎదుర్కొంటున్నారని వాపోయారు. సమస్యలపై వచ్చిన మహిళలను న్యాయం చేసేందుకు వచ్చి తక్షణమే వారి సమస్యలను పరిష్కరించే విధంగా చచర్యలు తీసుకోవాలని సిఐ జిడి బాబును కోరారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

## జయతిలో కుల గణన సర్వే



మెంటాడ, జనవరి 20 ప్రభాతవార్త

మండలంలోని జయతి గ్రామంలో ఎంపిడిఒ పాండ్రంకి త్రివిక్రమరావు ఆధ్వర్యంలో కుల గణన కార్యక్రమాన్ని చేపట్టారు. నిన్నటి నుంచి మండలంలోని 19 సచివాలయాల పరిధిలోని అన్ని గ్రామాల్లో వాలంటీర్ల సహకారంతో కుల గణన కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా అధికారుల ఆదేశాల మేరకు పది రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. ఇంకా ఎవరైనా వలసలు వెళ్ళి ఉంటే వారు వచ్చిన తరువాత వారికి కూడా కుల గణన చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ కార్యదర్శి రాంబాబు, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, సర్వేరు సింధు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## కుల గణన చేస్తున్న సిబ్బంది



రామభద్రపురం, జనవరి 20 ప్రభాతవార్త

మండలంలోని 19 సచివాలయం పరిధిలో కుల గణన సర్వే విస్తృతంగా కొనసాగుతుంది. రామభద్రపురం పరిధిలో సచివాలయం 2లో ఎంపిడిఒ రమామణి పర్యవేక్షణ చేశారు. జిల్లా అధికారులు ఆదేశాలు మేరకు వాలంటీర్స్ సహాయంతో పదిర ఓజుల్లో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేస్తామన్నారు. ఇంకా ఎవరైనా వలసలు వెళ్ళి ఉంటే వారు వచ్చిన తరువాత కులగణన పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది రవి, శ్రవణ్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## అంగన్వాడీల దీక్ష ప్రభుత్వానికి పట్టదా

కురుపాం, జనవరి 20 ప్రభాతవార్త



అంగన్వాడీలు చేపట్టిన దీక్ష ప్రభుత్వానికి కనిపించడం లేదా అని సిపిఎం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు ఎం.కృష్ణమూర్తి అన్నారు. శనివారం నియోజకవర్గ కేంద్రమైన కురుపాంలో జరుగుతున్న అంగన్వాడీల దీక్ష శిబిరానికి వెళ్ళి ఇక్కడ నుంచి బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్ళి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలు వారి హక్కులపై శాంతియుతంగా దీక్ష చేపట్టి 40 రోజులు అవుతున్న ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదో అర్థం కావడం లేదని తిరిగి వారిపై ఎస్మా పత్రాలు అందించడం ఏంటని ఎస్మా వారికి పూర్తిగా వర్తించదని అది కూడా ఈ ప్రభుత్వానికి అర్థం కావడం లేదని ప్రభుత్వం దగివచ్చి అంగన్వాడీల న్యాయమైన హక్కులు తీర్చే వరకు సమ్మె కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకులు కోలక అవినాష్, మండంగి రమణ, కొల్లి గంగునాయుడు, పువ్వల తిరుపతిరావు, కూరంగి సీతారాం, అంగన్వాడీల జిలా అధ్యక్షురాలు పి.సరళ కుమారి, ప్రాజెక్టు కార్యదర ఇశ జె.సరోజ, తదితరులు పాల్గొన్నారు.

## పుణ్యగిరి కళాశాలకు జాతీయ అవార్డు




శృంగవరపుకోట, జనవరి 20 ప్రభాతవార్త

ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు జాతీయ అవార్డు వచ్చిందని ప్రిన్సిపాల్ డాక్టర సి.హెచ్.కేశవరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 8,9 తేదీలలో విద్యా పరిశీలన కమిటీ నాక్ ఫేర్ టీం చైర్మన్ ప్రొఫెసర్ లక్వంత్‌సింగ్ (పంజాబ్) మెంబర్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ నందజే పూరి (మహరాష్ట్ర) మెండర్ డాక్టర రమణలాల్ మోడీ (గుజరాత్)లు కళాశాలను సందర్శించి అన్ని సౌకర్యాలను విషయాలను పరిశీలించారని తెలిపారు. ఈ మేరకు వారు జాతీయ స్థాయి నాక్ కౌన్సిల్ బెంగుళూరుకు రిపోర్టును పంపించారని తెలిపారు. రిపోర్ట్ ఆధారంగా కళాశాలకు బిప్లస్ గ్రేడ్ అవార్డు లభించిందని తెలిపారు. జాతీయ అవార్డుకు కృషి చేసిన కళాశాల ఉపాధ్యాయులందరూ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## క్రీడా పోటీల్లో అలుగోలు క్రీడాకారుల ప్రతిభ

### అభినందించిన వైస్ ఎంపీపీ వైకుంఠంనాయుడు

నెల్లిమర్ల, జనవరి 21 ప్రభాతవార్త



మండల స్థాయి 'ఆడుదాం ఆంధ్ర' క్రీడా పోటీల్లో అలుగోలు సచివాలయ పరిధిలోని క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరిచారు. బాడ్మింటన్, క్రికెట్, ఖోఖో క్రీడా పోటీలో ప్రథమ స్థానం సాధించి నియోజక వర్గ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని అలుగోలు ఎంపీటీసీ, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు సారికి వైకుంఠంనాయుడు అభినందించారు. నియోజక వర్గ , జిల్లా స్థాయి పోటీల్లో కూడా ప్రతిభ కనబరిచి పతకాలు సాదించాలని సూచించారు. గ్రామానికి కీర్తి ప్రతిష్టలు పెంచాలని అన్నారు. మండల , నగర పంచాయితీ స్థాయి పోటీల విజేతల వివరాలను ఎంపీడీఓ జి.రామారావు, కమీషనర్ పి.బాలాజీ ప్రసాద్ శనివారం వెల్లడించారు.పురుషుల విభాగం వాలీబాల్‌లో సీతారామునిపేట, కబడ్డీలో మొయిద జంక్షన్ 2 సచివాలయ జట్టు విజేతలుగా నిలిచారు. అలాగే మహిళల విభాగంలో ఖోఖో గుషిణి, వాలీబాల్ కొండవెలగాడ, బాడ్మింటన్ లో తంగుడుబిల్లి, కబడ్డీ గాంధీనగర్ కాలనీ, క్రికెట్‌లో మొయిద జంక్షన్ 2 సచివాలయ జట్టు విజేతలుగా నిలిచారు.

## జనసేన ఉత్తరాంధ్ర కో కన్వీనర్‌గా తుమ్మగుంట



గరివిడి, జనవరి 20 ప్రభాతవార్త

జనసేన ఉత్తరాంధ్ర కో కన్వీనర్‌గా జనసేన నాయకులు, గెడ్డపువలస సర్పంచ్ తుమ్మగుంట సూరినాయుడు నియామకం అయ్యారు. ఈ మేరకు జనసేన పార్టీ నుంచి నియామకం ఉత్తర్వులు జారీ అయ్యాయి. తనకు జనసేనలో కీలక బాధ్యతలు అప్పగించడం పట్ల తుమ్మగుంట జనసేన అదిష్టానికి కృతజ్ఞతలు తెలిపారు. కాగా తుమ్మగుంటకి పదవి పట్ల జనసేన ప్రతినిధులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

## పంచాయతీల అభివృద్ధికి అందరి సహకారం అవసరం




గరుగుబిల్లి, జనవరి 20 ప్రభాతవార్త

గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలు తయారీ విజయవంతం పూర్తికావాలంటే అందరి బాగస్వామ్యం అవసరమని మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి జి.పైడితల్లి అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో గ్రామాభివృద్ధి ప్రణాళికలు తయారీపై శనివారం 2024-25 సంబదించి తదితరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధికి ఖచ్చితమైన ప్రణాళికలు అవసరమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. వాటిని తయారీ చేసేందుకు అందరి బాగస్వాయ ంయ అవసరం ఎంతైనా ఉందన్నారు. ముందస్తు ప్రణాళికలతో అభివృద్ధి పనులు చేయవచ్చని తెలిపారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పంచాయతీ అభివృద్ధికి ఇటువంటి శిక్షణలు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. గరుగుబిల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ కలిశెట్టి ఇందుమతి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఉన్న సమస్యలపై ముందుస్తు చర్చించడం ద్వారా ఒక ఖచ్చితమైన ప్రణాళిక రూపొందించుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం ఏఓ అర్జునరావు, ఇవోపిఆర్‌డి ఎల్.గోపాలరావు, కొట్టివలస గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుపతి బాస్కరరావు, ఉపాధి హామీ పథకం ఏపివో మండల గౌరీనాద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన నవోదయ పరీక్ష



బాడంగి, జనవరి 20 ప్రభాతవార్త

స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల బాడంగిలో 2024-2025 విద్యా సంవత్సరంలో ఆరోతరగతిలో ప్రవేశాల కోసం నిర్వహించిన జవహర్ నవోదయ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని మొత్తం 287 మంది విద్యార్థులకు గాను 241 మంది హాజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ దత్తి సత్యనారాయణ, సెంటర్ లెవెల్ అబ్సర్వర్ ఎల .బాపు తెలిపారు.

## బీమిలి సభను విజయవంతం చేయండి

గజపతినగరం, జనవరి 20 ప్రభాతవార్త



ఈ నెల 27వ తేదీన విశాఖ జిల్లా బీమిలిలో చేపట్టనున్న తేదీన విశాఖ జిల్లా బీమిలిలో చేపట్టనున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని స్థానిక ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య పిలుపునిచ్చారు. శనివారం స్థానిక వైకాపా పార్టీ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన మండలస్థాయి పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలకు ఈ బహిరంగ సభ నుంచే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శంకరావం పూరించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి సచివాలయం నుంచి గృహ సారధులు నాయకులు కార్యకర్తలు వచ్చే విధంగా నాయకులు వ్యూహరచన చేసుకోవాలని సూచించారు. ఏ ఒక్కరూ నిర్లక్ష్యం వహించొద్దని రాబోయే ఎన్నికలు ఇప్పటి నుంచే సన్నద్దం కావాలని అన్నారు. అలాగే ఈ నెల 31న చేపట్టనున్న ఆసరా పథకం పంపిణీ కార్యక్రమాన్ని ఫిబ్రవరి 6 నుంచి చేపట్టనున్న చేయూత కార్యక్రమాలను కూడా పకడ్బందీగా నిర్వమించాలన్నారు. అనంతరం మండల నూతన కార్యవర్గాన్ని, యువజన కమిటీ కార్యవర్గాన్ని మండల పార్టీ అధ్యక్షుడు బూడి వెంకటరావు సమావేశంలో ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అప్పలనర్సయ్యను నూతన కార్యవర్గం సన్మానించింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యఓఉడు బూడి వెంకటరావు, జడ్పీటీసీ గార తవుడు, వ్యవసాయ సలహ మండలి చైర్మన్ సామంతుల పైడిరాజు, నాయకులు బెల్లాన త్రినాధరావు, మండల సురేష్, దేవుడు, లంక శ్రీనివాసరావు, కరణం ఆదినారాయణ, క్రరి రామునాయుడు, క్రరి నానాజీ తదితరులు పాల్గొన్నారు.

## బాకియిలు వెంటనే చెల్లించాలి




బొబ్బిలి:జనవరి 20ప్రభాతవార్త

ఉపాధ్యాయ పెన్షన్‌దాల ఆర్థిక పరమైన బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఏపిటిఎఫ్ రాష్ట్రగౌరవ అధ్యక్షులు సదాశివరావు డిమాండ్ చేసారు. స్థానిక చైతన్యవిద్యానికేతన్‌లో ఏపిటిఎఫ్ కార్యకర్తల సమావేశం శనివారం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎస్ రద్దచేసి పాత ఫెన్షన్ విధాన్ని అమలు చేయాలని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నపుడు జగన్‌మోమనరెడ్డి అధికారంలోకివచ్చిన వారంరోజుల్లో సిపిఎస్ రద్దచేస్తామని ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదని అన్నారు. జిఓ నెంబర్ 117 రద్దచేయాలని డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలో రాష్ట్రకాదర్శులు పైడిరాజు, ధనంజయరావు,ఆర్‌కృష్ణ,తిరుపతినాయుడు, రామారావు ,వెంకటనాయుడు, గౌరీశంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## విధులులోకి చేరిన అంగన్‌వాడీ సిబ్బంది



బొబ్బిలి:జనవరి20ప్రభాతవార్త

వేతనం పెంపు, గ్రాడ్యూటీ వరి ్తంపు తదితర సమస్యలు పరిస్కరించాలని డిమాండ్ చేస్తు అంగన్‌వాడీ కార్యకర్తలు చేస్తున్నసమ్మె 40రోజులుకు చేరడంతో చాలామంది విసుగుచెంది విధులులో చేరడానికి ముందుకొచ్చారు. రెండురోజులుగా ఐసిడిఎస్‌పిఓ ప్రోజెక్టుకార్యాలయంకు వచ్చి విధులులో చేరుతామని లిఖితపూర్వకంగా ప్రోజెక్టుఅధికారి విజయ లక్ష్మికి జాయినింగ్ రిపోర్టులు అందజేసారు. బొబ్బిలి అర్బరన్‌లో 53అంగన్‌వాడీ కార్యకర్తలు , 52మంది సహాయకులు విధులులలో చేరినట్లు పిఓ విజయలక్ష్మితెలియజేసారు.మండలపరిదిలో 10మంది కార్యకర్తలు, 13మంది సహాయకులు విధులలో చేరారు. ప్రభుత్వం ఇచ్చిన గడువు ముగియునున్నకారణం చేత జిల్లాఅధికారుల ఆదేశాల మేరకు చర్యలుతీసు కొంటామన్నారు.

## నెల్లిమర్ల నుంచి రామతీర్ధానికి శోభాయాత్ర రేపు

నెల్లిమర్ల, జనవరి 21 ప్రభాతవార్త

అయోధ్యలో శ్రీరాముని ప్రతిష్టను పురస్కరించుకుని ఈ నెల 22వ తేదీ సోమవారం ఉదయం 8.30 గంటలకు నెల్లిమర్ల రామతీర్ధం జంక్షన్ నుంచి ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్ధం దేవస్తానానికి వేలాది మంది భక్తులతో శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు రామతీర్ధం సేవా సంఘం ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. దేవస్థానంలో శ్రీరాముని దర్శనం అనంతరం అన్నప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు.

# పారదర్శక పాలన ద్వారా గ్రామాల ప్రగతి బాట

## యువ నాయకుడు తమ్మినేని చిరంజీవి నాగ్



ఆముదాలవలస, జనవరి 20, ప్రభాతవార్త

ప్రతి పల్లె ప్రగతి బాటలో పయనించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో వైసీపీ సర్కార్ చిత్తశుద్ధితో అడుగులు వేస్తుందని యువ నాయకుడు తమ్మినేని చిరంజీవి నాగ్ పేర్కొన్నారు. దేశానికి పట్టు కొమ్మలుగా నిలిచే పల్లెలు అభివృద్ధి చెందడం ద్వారానే నిజమైన అభివృద్ధి అని నమ్మే నాయకుడు ప్రభుత్వ అధినేతగా ఉండటం రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టం అని అన్నారు ఆమదాలవలస మండలం దూసి పేట గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.ప్రతి గడపకు తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు సమస్యలు ఏమైనా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దశరథ, తదితర వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

# తెదేపాలో చేరిన 150 కుటుంబాలు

పాతపట్నం, జనవరి 20, ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం మెళియాపుట్టి మండలంలో శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పాతపట్నం తెదేపా ఇన్‌ఛార్జ్, మాజీ శాసన సభ్యులు కలమట వెంకట రమణ మూర్తి ఆధ్వర్యంలో వసుందర గ్రామానికి చెందినపాటు అల్ల శంకర రావు, వైస్ ప్రెసిడెంట్ మురళి మల్లికో, 5వార్డు మెంబర్ ఏ.సింహాచలం, పి.కె.సముల్, బొచ్చు రవి, సలాన నాగయ్య, సలాన వెంకట రావు, సలాన వెంకట రావు, ఏ.శ్రీను నడసంద్ర గ్రామానికి మాజీ సర్పంచ్ మురళీ, సంతోష్ పత్రో మల్లిక్, కోసమాల గ్రామానికి అంకడాల వేణుగోపాల్, రట్టిని గ్రామ మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ రవీంద్ర జెన్న బాబుతో సహా 150 కుటుంబాలు వైకాపా పార్టీ వీడి తెలుగుదేశం పార్టీలోకి కండువ వేసి పార్టీలోకి ఆహ్వానించిరు. ఈ కార్యక్రమంలో తేదేపా రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్, మెళియాపుట్టీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలకు నిత్యం అండగా ఉంటానంటూ భరోసా : ఎంజీఆర్

## భావితరాల భవిష్యత్తు బాగు కోసం కృషి చేస్తా : ఎంజీఆర్ -సామాన్యుడు శాసనసభ్యుడు అయితేనే నియోజవర్గం అభివృద్ధి : గురండి గ్రామస్తులు



పాతపట్నం, జనవరి 20, ప్రభాతవార్త

పాతపట్నం నియోజకవర్గం ప్రజలకు నిత్యం అండగా ఉంటానంటూ నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత ప్రముఖ సామాజిక వేత్త మామిడి గోవింద రావు అన్నారు.శనివారం కొత్తూరు మండలం గురండి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు బోర ధనుంజయ, పతివాడ రమేష్ మరియు జనసేన నాయకులు జయరాజ్, అశోక్‌ల ఆధ్వర్యంలో గ్రామస్తులతో ఆత్మీయ కలయిక సభను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ సామాజికవేత్త మామిడి గోవిందరావు (ఎంజీఆర్) హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంజీఆర్ మాట్లాడుతూ ప్రతీ కార్యకర్తకు కూడా అండగా ఉంటూ, భావితరాల భవిష్యత్తు కోసం కృషి చేస్తానని చెప్పడంతో పాటు, గ్రామస్తులకు ఎటువంటి అవసరం వచ్చినా మీలో ఒకడిగా ఉంటూ మీ కుటుంబ సభ్యుడిగా ఉంటానని తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే వారసత్వ, వలస నాయకత్వన్ని అరికట్టాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. అనంతరం గ్రామస్థులు మాట్లాడుతూ ప్రజా సేవకు డైన ఎంజీఆర్‌తో మా ప్రయాణమని, రానున్న ఎన్నికల్లో ఆయనని ఎమ్మెల్యేగా గెలిపించడానికి శాయశక్తులా కృషి చేస్తామని తెలిపారు. ఇదివరకే ఎంతోమంది నాయకులు చేతుల్లో నియోజకవర్గ ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని ఎటువంటి అభివృద్ధి జరగలేదని వారు తెలిపారు. అనంతరం ఆయన గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి గ్రామస్తుల సమస్యలు గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. ఆత్మీయ కలయిక సభలో మామిడి గోవిందరావు వెంట తెలుగుదేశం పార్టీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, ముండేటి వెంకటరమణ, నడిమింటి బడ్డు, వినోద్, అనిల్, బర్ల లక్ష్మణ రావు, గులివిందల కురమయ్య, బోరాడ చిన్నారావు, సిరిమి శ్రీరాములు, గవర తిరుపతిరావు, బోర శ్రీరామమూర్తితో సహా కొత్తూరు టిడిపి మాజీ మండల అధ్యక్షులు, మండల నాయకులు, ఎంజీఆర్ శ్రేణులు జనసైనికులు యువత గ్రామస్తులు పెద్దసంఖ్యలో ఉన్నారు.

# పారాపురం కుల గణన సర్వేలో పాల్గొన్న ఎమ్మెల్యే రెడ్డిశాంతి

కొత్తూరు, జనవరి 20,ప్రభాతవార్త



కొత్తూరు మండలం పారాపురం గ్రామంలో జరుగుతున్న కుల గణన సర్వేలో శనివారం పాతపట్నం శాసన సభ్యురాలు రెడ్డిశాంతి ఆకస్మికంగా హాజరయ్యారు. కుల గణన సర్వే జరుగుతున్న తీరును ఆమె అధికారులతో పాటు పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం కుల గణన సర్వేను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సంగతిని సచివాలయ సిబ్బందికి ఆమె గుర్తుచేశారు. సర్వే పారదర్శకంగా జరగాలని పేర్కొంటూ సర్వే పట్ల ఆమె సంతోషాన్ని వ్యక్తం చేసినట్లు తెలిసింది. ముఖ్యంగా గ్రామంలో జరుగుతున్న సర్వేలో ఎమ్మెల్యే రెడ్డిశాంతి పాల్గొని నేరుగా గ్రామస్తులతో మాట్లాడటం జరిగింది. కుల గణన సర్వే కార్యక్రమంలో ఎమ్మెల్యే రెడ్డిశాంతి వెంట కొత్తూరు ఎంపిడిఓ ఎం.పావని పారాపురం సర్పంచ్ కుంచాల రత్నాలు కొత్తూరు పిఎసిఎస్ ఛైర్మన్ చింతాడ సూర్యనారాయణ, పారాపురం ఎంపిటిసి వనుము లక్ష్మీనారాయణ పిఎసిఎస్ డైరెక్టర్ కుంచాల నూకరాజు, మొజ్జాడ చక్రపాణి, కొత్తూరు జెసిఎస్ కన్వీనర్ గండివలస ఆనందరావు, కొత్తూరు ఎంపిడిఓ పావని, పారాపురం సచివాలయ సిబ్బంది డిజి నాగరాజు విఆర్ఓలు రౌతు నారాయణరావు గూనభద్ర ఆర్ అండ్ ఆర్ కాలనీ సర్పంచ్ మహర్షాపురం సర్పంచ్ పెడకోట సాధుబాబు నాగ బాలకృష్ణ వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీవాణి సచివాలయ సిబ్బంది వైకాపా నేతలు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎంపీకి ఆహ్వానం పలికిన శ్రీరామ సేవాదళం

పాతపట్నం, జనవరి 20, ప్రభాతవార్త



పాతపట్నం మండల కేంద్రంలో ఈనెల 22న సోమవారం నిర్వహించనున్న శ్రీరామ యజ్ఞ హోమాది కార్యక్రమాలకు శ్రీరామ శరనామా వళి, హనుమాన్ చాలీసా అష్టోత్తర పూజా కార్యక్రమాలకు రావలసిందిగా శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడుకు అలాగే టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే కలమటకు ఆహ్వానం పలికారు. ఇది ఇలా ఉండగా శ్రీరామ నామ సంకీర్తనతో రామ భక్తులు బైక్ ర్యాలీ, పాదయాత్ర నిర్వహిస్తూ ఊరేగింపుగా వెళ్లారు.

# రాజాం టౌన్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన దాడి మోహన్ రావు

రాజాం, జనవరి 20, ప్రభాతవార్త



రాజాం పట్టణ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా దాడి మోహనరావు బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత పని చేస్తున్న సీఐ కవిటి రవికుమార్ పార్వతీపురం మన్యం సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీ కావడంతో, అనకాపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న మోహన్ రావు శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో రవికుమార్ నుంచి మోహన్ రావు రాజాం సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. మోహనరావు మాట్లాడుతూ రాజాంలో ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణ, శాంతి, భద్రతల పరిరక్షణ విషయంలో రాజీ పడేది లేదని తెలిపారు. రాజాం పట్నంలో గంజాయి, ఖైని ,గుట్కా ఎక్కువగా వినియోగంలో ఉందని, వీటిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# శోభాయాత్రను జయప్రదం చేయండి : పీఠాధిపతి రంగనాథం

రాజాం, జనవరి 20, ప్రభాతవార్త



శోభాయాత్రను జయప్రదం చేయాలని శ్రీ వైష్ణవ ఆచార్య పీఠాధిపతి రంగనాథం గారు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక కోదండ రామ ఆలయంలో శోభాయాత్ర పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 22న అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగారాజాంలో తాణా వీధిలో ఉన్న విష్ణు కోవెల నుండి అమ్మవారి గుడి సమీపంలో ఉన్న శ్రీ కోదండ రామాలయం వరకు శోభాయాత్ర నిర్వహించు చున్నాము. భక్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతున్నాము. ఈ సమావేశంలో హిందూ ధార్మిక సంస్థలు ప్రతినిధులు కొత్తా సాయి ప్రశాంత్ కుమార్, ఉమాపతి శేషు గురుస్వామి, కొవ్వాడ అప్పలనాయుడు, శెట్టి శ్రీనివాసరావు, మహంతి సత్యనారాయణ, వాకచర్ల పైడిరాజు, నీలకంఠేశ్వర యాదవ్, అర్చకులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాజాం అభివృద్ధి విషయంలో సీఎంతో చర్చించిన తలే రాజేష్

రాజాం, జనవరి 20, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో విజయవాడలో నడి బొడ్డున ప్రపంచ దేశాలలో భిన్నంగా ఎక్కడా లేనటువంటి అత్యంత పొడవైన ఎంతో ప్రతిష్టాత్మకంగా 125 అడుగుల డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ మహోన్నతు కార్యక్రమంలో రాజాం నియోజక వర్గం వైసిపి ఇంచార్జ్ డాక్టర్ తలే రాజేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంలో రాజాం నియోజకవర్గం అభివృద్ధి విషయం గురించి జగన్మోహన్ రెడ్డితో చర్చించడంతో, రాజాం నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి విషయంలో నిధులు కేటాయిస్తామని తెలుపునట్లు తెలియజేశారు. నియోజకవర్గంలో ఉన్న వైఎస్సార్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలతో సమన్వయంతో ముందుకు సాగుతూ వచ్చే సార్వత్రా ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో విజయం సాధించి కానుకగా ఇస్తానని ఈ సందర్భంలో తెలిపారు.

# మండల స్థాయి ఆడుదాం ఆంధ్ర పోటీల విజేతలు వీరే

ఇచ్ఛాపురం, జనవరి 20, ప్రభాతవార్త



మండల స్థాయిలో గత కొద్ది రోజులుగా జరుగుతున్న ఆడదాం ఆంధ్ర క్రీడ పోటీలు ముగిసాయి. విజేతలను జిల్లా స్థాయికిఎంపిక చేశారు. బూర్జపాడు సచివాలయం పరిధిలో కబడి పోటీలో పురుషులు జట్టు స్త్రీలు జట్టు విజేతలుగా నిలిచాయి. ఖో ఖో విభాగంలో పురుషుల విభాగంలో బూర్జపాడు జట్టు స్త్రీల విభాగంలో రత్త కన్నా జట్టు విజేతగా నిలిచింది. బ్యాడ్మింటన్ లో కార్జీవీధి పురుషుల్లో, బేల్లుపడ కాలనీ సచివాలయం మహిళ విభాగంలో విజేతగా నిలిచింది. వాలీబాల్ పురుష విభాగంలో ధర్మపురం, మహిళా విభాగంలో అరక భద్ర నిలిచింది. క్రికెట్లో మంగళవారం పేట పురుషులు విభాగంలో బేల్లుపడకాలనీ మహిళా విభాగంలో విజేతగా నిలిచింది. విజేతలకు బహుమతులను ఎంపీపీ బోరపుష్ప, జడ్పిటిసి ఉప్పడా నారాయణమ్మ, వైస్ చైర్పర్సన్ లాభాల స్వర్ణ మణి, మున్సిపల్ కమిషనర్ రమేష్ ఎంపిడిఓ ఈశ్వర్‌రావు, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, బహుమతులును అందజేశారు. ఈ కార్యక్రమంలో బచ్చు జగన్, కారంగి మోహన్ రావు, పాతర్ల రాజశేఖర్ రెడ్డి, దువ్వు వివేకానంద రెడ్డి, ఆసి పురుషోత్తం రెడ్డి పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో జోరుగా కులగణన

ఇచ్ఛాపురం, జనవరి 20, ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలో కుల గణన సర్వే జోరుగా సాగుతోంది.. కమిషనర్ ఎన్.రమేశ్ పర్యవేక్షణలో రెండు రోజుల్లో మొత్తం 2448 ఇల్లు పూర్తి చేశారు. వాలంటీర్ల సహకారంతో సర్వే చేస్తున్నారు. శానిటరి ఇన్‌స్పెక్టర్ పి ఉపేందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష



ఇచ్ఛాపురం, జనవరి20, ప్రభాతవార్త

జవహర్ నవోదయ విద్యాలయ సమితి ఆరో తరగతి ప్రవేశానికి నిర్వహించిన పరీక్ష ప్రశాంతంగా జరిగింది. స్థానిక స్వర్ణ భారతి విద్యా కేంద్రంలో 360 మందికి కేటాయించగా 36 మంది గైర్హాజరు అయ్యారు. సూపరింటెండెంట్‌గా విశ్వనాధం పర్యవేక్షించారు.

# వేరుశెనగ పంటకు సోకే తెగుళ్లుపై అవగాహన పెంచుకోవాలి

## టెక్కలి వ్యవసాయ సహాయ సంచాలకులు తిరుమలరావు

కోటబొమ్మాళి, జనవరి 20, ప్రభాతవార్త



రబీలో రైతులు సాగుచేస్తున్న వేరుశెనగ పంటకు సోకే తెగుళ్ళుపై రైతులు అవగాహన పెంచుకోవాలని టెక్కలి వ్యవసాయ సహాయ సంచాలకులు బి.వి.తిరుమలరావు అన్నారు. ఆయన శనివారం స్థానిక మండల వ్యవసాయాధికారి ఎస్.గోవిందరావుతో కలిసి మండలంలో గల యలమంచిలి పంచాయతీలలో రైతులు సాగుచేస్తున్న వేరుశెనగ పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడుతూ రబీలో వేరుశనగ పంటకు ఎక్కువగా వేరు కుళ్ళు (కాలర్ రాట్) తెగుళ్లు సోకుతుందని దీని నివారణకు డ్కథేన్, ఎం.45 మందును 400 గ్రాములు ఇమామెక్టిన్ బెంజిమేట్ మందు 100 గ్రాములతో కలిపి ఒక ఎకరాకు పిచికారి చేయాలని సూచించారు. వేరుశనగ పంట గొప్పు తవ్వినప్పుడు 4 బస్తాల జిప్సంను ఒక ఎకరాకు వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుభరోసా ఎడ్వైజరి కమిటి సభ్యులు కవిటి రామరాజు, సర్పంచ్ కవిటి అమ్ములమ్మ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల డిమాండ్లను పరిష్కరించండి


కోటబొమ్మాళి, జనవరి 20, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో అంగన్వాడీ అక్కచెల్లెమ్మలకు తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణలో కంటే అధనంగా వేతనాలు ఇస్తానని చెప్పిన హామీను పరిష్కరించాలని అంగన్వాడీలు అన్నారు. కోటబొమ్మాళి, సంతబొమ్మాళి మండలాలకు చెందిన అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ శనివారం స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట నిరసన దీక్ష చేపట్టారు. అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు చెల్లించాలని, రాష్ట్రంలో అంగన్‌వాడీలందరికీ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటి అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ. 5లక్షలు, వేతనంలో సంఘం పింఛన్ ఇవ్వాలని, హెల్పర్ల ప్రమోషన్‌కు వయోపరిమితి 50సం.కు పెంచాలని, ఎఫ్ఆర్ఎస్ రద్దు చేసి అన్ని యాప్‌లు కలిపి ఒకే యాప్‌గా మార్చాలని, సర్వీసులో ఉండి చనిపోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, భీమా అమలు చేయాలని తదితర డిమాండ్‌లును ప్రభుత్వం చెల్లించాలని అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు డిమాండ్ చేశారు. అంతకు ముందు వేతనాలు పెంచాలని చేస్తున్న సమ్మెలో మృతి చెందిన అంగన్వాడీకు రెండు నిమషాలు మౌనం పాటించారు. యుటీఎఫ్ నాయకులు ధర్మారావు, జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు ఇప్పిలి కామేశ్వరరావు, సిఐటియు నాయకులు హనుమంతు ఈశ్వరరావు, గొండు నీలన్న, దుంపల సుధర్శన, అంగన్వాడీ వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష

కోటబొమ్మాళి, జనవరి 20, ప్రభాతవార్త



జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష శనివారం ప్రశాతంగా ముగిసింది. కోటబొమ్మాళి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర, బాలిక ప్రభుత్వ పాఠశాలలో పరీక్ష కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. మండలంలో రెండు కేంద్రాలలో 409 మంది హజరు కావాల్సి ఉండగా జిల్లా పరిషత్ బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 336 మందికి 286 మంది హజరు అయ్యారని, అలాగే జిల్లా పరిషత్ బాలికల ప్రభుత్వ పాఠశాలలో 173 మంది విద్యార్థులు పరీక్ష వ్రాయాల్సి ఉండగా 159 మంది హజరు అయ్యారని స్థానిక మండల విద్యాశాఖాధికారి ఎల్.వి.ప్రతాప్ తెలిపారు. పరీక్ష కేంద్రాలను ఆయప పరిశీలించి పరీక్ష కేంద్రాల దగ్గర ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నవోదయ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగాయని ఆయన తెలిపారు.



శ్రీకాకుళం వార్త 25 Glorious years

# కోటబొమ్మాళిలో పడకేసిన పారిశుద్ధ్యం

## అధికారులు సమన్వయ లోపంతో విధులు బహిష్కరించిన సిబ్బంది

కోటబొమ్మాళి, జనవరి 20, ప్రభాతవార్త



కోటబొమ్మాళి మేజరు పంచాయతీ పరిధిలోగల ప్రధాన రహదారి పారిశుద్ధ్య లోపంతో దుర్గంధపు వాసన వేస్తుంది. సుమారు వారం రోజులుగా పారిశుద్య కార్మికులకు జీతాలు చెల్లింకపోవడంతో వారు విధును బహిష్కరించారు. దీంతో పంచాయతీలో ఎక్కడ చెత్తా అక్కడే కుప్పలు తెప్పలుగా పేరుకుపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎతదుర్కొంటున్నారు. డ్రైనేజీలు మురికి, చెత్తా పేరుకుపోవడంతో దోమలు, ఈగలు విలయతాండం చేస్తున్నాయి. దీంతో ప్రజలకు ఎటువంటి రోగాలు ప్రభలుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కోటబొమ్మాళి చరిత్రలోనే ఇటువంటి దుర్భర పరిస్థితులు ఏనాడు ఎదుర్కొనలేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పంచాయతీ ఈవోల బదిలీల విషయమై అధికారులు ఊగిసలాడడంతో ప్రస్తుతం ఇక్కడ ఈవోగా బాద్యతలు నిర్వర్తిస్తున్న చింతాడ సన్యాసిరావును ఇక్కడ విధులు నుంచి తప్పించి గ్రేడ్‌వన్ పంచాయతీ కార్యదర్శి అయన బి.నరేష్‌కు బాద్యతలు అప్పగించారు. అయితే ఈ నేపధ్యంలో సన్యాసిరావుకు ఎటువంటి ఆదేశాలు కాని, బదిలి ఉత్తర్వులు కానీ ఇప్పడి వరకు అదికారికంగా ఇవ్వలేదు. దీంతో నగేష్ విధులలో చేరక, సన్యాసిరావు ఎటువంటి బాద్యతలు అప్పగించక, విధులు నిర్వహించక ఊగిసలాడు తున్నారు. కార్మికులు స్థానిక సర్పంచ్ కాళ్ళ సంజీవరావును కలిసి పరిస్థితులు మెరపెట్టుకోగా నరేష్ బాద్యతలు చేపట్టిన తరువాత మీ జీతభత్యాలకు సంబందించి బిల్లులుపై సంతకాలు చేస్తారని చెప్పడంతో పరిస్థితి మరింత జటిలమైంది. ఈ విషయమై తిరుపతిలో శిక్షణ కార్యక్రమంలో ఉన్న ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్‌ను వివరణ కోరగా బిఎల్‌పీవోతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కాగా పారిశుద్య కార్మికులు జీతభత్యాలు లేక పండగ వంటి పూట కూడా కుటుంబాలతో పస్తులు ఉన్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# కుటుంబ వ్యవస్థలో స్త్రీలదే ప్రత్యేక పాత్ర

## జూనియర్ సివిల్ జడ్జి ప్రసన్నలత

కోటబొమ్మాళి, జనవరి 20, ప్రభాతవార్త



కుటుంబ వ్యవస్థలో స్త్రీలదే ప్రత్యేక పాత్ర కనుక స్త్రీలు తల్లిదండ్రులను, అత్తమామలను సమానంగా చూసుకుంటే తర్వాతా తరాలకు విలువలతో కూడిన జీవితాన్ని అందించగలుగుతామని స్థానిక జూనియర్ కోర్టు సివిల్ జడ్జి బీ.ఎం.ఆర్. ప్రసన్న లత అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో లింగ వివక్షత నివారణ, మహిళకు రక్షణ చట్టాల అమలపై ప్రత్యేక న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ మహిళలు వారి హక్కులను పొందడం కోసం తప్పనిసరిగా ముందుకు రావాలని, అన్యాయం జరిగినపుడు మౌనంగ ఉండడం కూడా తప్పే అని, మహిళలకు ఎల్లపుడు సహాయంగా ఉంటామని తెలిపారు. స్త్రీలు ప్రత్యకంగా ఉద్యోగినులు ఇంట,బయట వారి వారి విధులను నిర్వహించాలి కనుక శారీరకంగా మరియు మానసికంగా ఆరోగ్యంగా వుండాలని, అందుకోసం పౌష్ఠిక ఆహారంను తప్పనిసరిగా తీసుకోవాలని, యోగ, వ్యాయామము ద్వారా ఎదగాలని, హక్కుల కోసం అడిగేటప్పుడు, ముందుగా నిర్వహిస్తున్న భాద్యతలను కూడా ఒకసారి మననం చేసుకోవాలని తెలిపారు. స్త్రీ ధృడంగా ఉంటే కుటుంబం అంత బావుంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల పరిషత్ అద్యక్షుడు రోణంకి ఉమామల్లేశ్వరరావు, ఈవోపీఆర్‌డీ బి.రామారావు, న్యాయవాధులు వెలమల అప్పల నాయుడు, పంచిరెడ్డి అర్జునరావు, ఐసీడీఎస్ పీవో సీహెచ్. హైమావతి, పోలీసులు గణేష్, లక్ష్మణరావు, ఎంపీడీవో కార్యాలయం ఏవో ఎస్. రాజేశ్వరమ్మ, ఏసీడీపీవో కె.రూపాలత తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ శర్మ ఆధ్వర్యంలో శ్రీరామ క్రతువు

శ్రీకాకుళం, జనవరి 20, ప్రభాతవార్త



శ్రీకాకుళం శ్రీ అనంత భారతి ఆర్ష విజ్ఞాన వాటిక ఆధ్వర్యంలో ఈనెల 22న నాగావళి నదీ గర్భంలో శ్రీ ఉమా రుద్ర కోటేశ్వర ఆలయ ఘాట్ వద్ద శ్రీరామ క్రతువు కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఉభయ భాషా ప్రవీణులు, మనోయాగ సాధకులు, బ్రహ్మశ్రీ భాస్కరబట్ల శ్రీరామశర్మ తెలిపారు. ఈ మేరకు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ శ్రీ ఉమా రుద్ర కోటేశ్వర శర్మ ఆలయ ఘాట్ వద్ద నాగావళి నది గర్భంలో ఈనెల 22వ తేదీన ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు శ్రీరామ క్రతువు కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఉదయం 6 గంటలకు యోగ సాధకులచే సూర్య నమస్కారాలు అలాగే 10:30 నిమిషము నుండి శ్రీరామ హెూమం ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. అలాగే భారతీయ సంస్కృతి అయోధ్య వైభవం గూర్చి ప్రవచన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే 12 గంటల 20 నిమిషా లకు విగ్రహా ఆవిష్కరణ ఉంటుందని తెలిపారు. విగ్రహ ఆవిష్కరణ అనంతరం సర్వదర్శనం ఉంటుంద ని తెలిపారు. ఒంటి గంట 30 నిమిషాలకు పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. సాయంత్రం ఐదు గంటలకు దశవిధ హారతులు నిర్వహించడం జరుగుతుందని ఆరు గంటలకు నాగావళి నదిలో శ్రీరామ దివ్య జ్యోతి ఉద్దీపనం కార్యక్రమం ఉంటుందని అనంతరం శ్రీరామ అక్షతలు వితరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. భాస్కరభట్ల శ్రీరామ శర్మతో పాటు శ్రీ అనంత భారతి ఆర్షవిజ్ఞాన వాటిక సభ్యులు పాల్గొన్నారు.

# పేకాట శిబిరంపై పోలీసులు దాడి

రేగిడి, జనవరి 20 ప్రభాతవార్త



మండలం బూరాడ గ్రామంలో పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో 8 మంది పేకాటరాయుళ్లును అరెస్ట్ చేసినట్లు స్థానిక ఎస్ఐ ఈ.శ్రీనివాస రావు తెలిపారు. వివరాల్లోకి వెళితే బూరడ గ్రామంలో పేకాట ఆడుతున్న సమాచారం మేరకు చేరుకొని ఈ 8 మందిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని అలాగే వారి వద్ద రూ.6970 నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఈ 8 మంది వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం రాజాం కోర్టుకు తరలించినట్లు ఎస్సై ఈ. శ్రీనివాస రావు తెలిపారు. ఎస్సైతో పాటు సిబ్బంది ఉన్నారు.

# నవోదయ ప్రవేశ పరీక్షకు 41 మంది గైర్హాజరు



వీరఘట్టం ,జనవరి 20, ప్రభాతవార్త

స్థానిక రెండు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో శనివారం జవహర్ నవోదయ విద్యాలయం వెన్నెలవలస వారు 6వ తరగతిలో ప్రవేశానికి నిర్వహించిన ప్రవేశ పరీక్ష కు 41 మంది విద్యార్థులు గైరాజరు అయినట్లు వీరఘట్టం మండలం విద్యాశాఖ అధికారి, డిపార్ట్మెంట్ ఆఫీసర్ ఆర్. ఆనందరావు విలేకరులకు తెలిపారు.ఈ రెండు కేంద్రాల్లో 324 మంది విద్యార్థులు పరీక్షలు రాయవలసి ఉండగా 283 మంది మాత్రమే పరీక్షలు వ్రాసారన్నారు. ఈ రెండు పరీక్షా కేంద్రాలను వెన్నెలవలస ప్రిన్సిపాల్ డి.పరశురామయ్య సందర్శించి పరీక్ష నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేసారు. చీఫ్ సూపరింటెండెంట్లుగా కె.పి.నాగమణి, బి సొంబర, సెంటర్ లెవెల్ అబ్జర్వర్‌గా పి.వంశీధర్ వెన్నెలవలస, సిఎస్‌గాఆర్ సాయి లక్ష్మిలు వ్యవహరించారు.

# మద్యం బాటిళ్లు స్వాధీనం... వ్యక్తిపై కేసు నమోదు

రేగిడి, జనవరి 20 ప్రభాతవార్త



మండలం ఆడవరం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి పై కేసు నమోదు చేయడం జరిగిందని స్థానిక ఎస్సై ఈ.శ్రీనివాస్ తెలిపారు. వివరాల్లోకి వెళితే ఆడవరం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన కిరాణా షాప్‌లో మద్యం విక్రయిస్తుండగా పట్టుబడ్డాడని ఇతను వద్దనుండి 40 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం రాజాం కోర్టుకు తరలించనున్నట్లు తెలిపారు. ఎస్సై శ్రీనివాస్‌తో పాటు కానిస్టేబుల్ శివ, సుధీర్, సిబ్బంది ఉన్నారు.

# ఇంగ్లండ్ సిరీస్‌కోసం రింకూసింగ్‌కు పిలుపు!



**ముంబయి:** నయా ఫినిషర్ రింకూసింగ్‌కు టెస్టుజట్టులో ఎంట్రీ ఇచ్చే అవకాశం ఉంది. ఇంగ్లండ్ లయన్స్ జట్టుతోజరిగే రెండుమూడు అనధికారిక టెస్టులకు బిసిసిఐ ఇండియా ఏ జట్టును ప్రకటించింది. మూడోఅ నధికారిక టెస్టుజట్టులో యువసంచలనం రింకూసింగ్‌కూడా ఉన్నాడు. రింకూతోపాటు తిలక్‌వర్మ, వాషింగ్టన్‌సుందర్, అర్షదీప్‌సింగ్‌లు ఎంపికయ్యారు. ఆఫ్ఘన్‌సిరీస్‌లో రింకూ, సుందర్, అర్షదీప్‌లు రాణించారు. చివరి టి20లో రోహిత్‌శర్మతోకలిసి రింకూసింగ్ జట్టును ఆదుకుని అందరిప్రశంసలు పొదాడు. మరోవైపు తిలక్‌వర్మ రంజీట్రోఫీలో హైదరాబాద్‌జ ట్టును నడిపిస్తున్నాడు. ఇంగ్లండ్ జట్టుతో జరిగే అనధికారిక టెస్టుమ్యాచ్‌ల్లో సత్తా చాటితే ఇంగ్లండ్‌తో జరిగే టెస్టుసిరీస్‌కు ఎంపికయ్యే ఛాన్స్ ఉంది. 25నుంచి ఇంగ్లండ్‌తో భారత్ ఐదు టెస్టుల సిరీస్ ఆడనున్న విషయం తెలిసిందే. తొలి మ్యాచ్ ఉప్పల్ వేదికగానే జరగనుంది. అయితే తొలిరెండు టెస్టులకు మాత్రమే టీమిండియాను ప్రకటించారు. చివరిమూడు టెస్టులకు ఎంపికచేయాలి. ఇండియా ఏ తరపున రాణించే ఆటగాళ్లకు ఈజట్టులో ఛాన్స్ రావచ్చు. మంచి ఫామ్‌లో ఉన్న రింకూ రెడ్‌బాల్ క్రికెట్‌లో కూడా సత్తాచాటితే టీమిండియా తరపున సుదీర్ఘఫార్మాట్‌లో అడుగుపెట్టవచ్చు. రింకూ ఇప్పటివరకూ 15 టి20లు రెండువన్డేలు ఆడాడు. మరోవైపు జూన్‌లోజరగనున్న టి20 ప్రపంచకప్‌కు ఆతడి ఎంపిక సుమారు ఖరారయింది. ఇప్పటికే కెప్టెన్ రోహిత్‌శర్మ కోచ్ రాహుల్ ద్రవిడ్‌లు సంకేతాలిచ్చారు. రెండో అనధికార టెస్టుకు భారత్ ఏజట్టులో అభిమన్యు ఈశ్వరన్, సాయి సుదర్శన్, రజత్ పటిదార్, సర్ఫరాజ్‌ఖాన్, తిలక్‌వర్మ, కుమార్‌కుషాగ్రా, వాషింగ్టన్ సుందర్, సౌరభ్‌కుమార్, అర్ష్‌దీప్‌సింగ్, తుషార్‌దేశ్‌పాండే, వ ఇద్వాత్‌కావరప్ప, ఉపేంద్ర యాదవ్ ఆకాశ్‌దీప్ యశ్‌దయాల్‌లున్నారు. మూడో అనధికార టెస్టులో కూడా సుమారుగా వీరే ఉన్నారు. తొలి రెండు టెస్టులకోసం రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, యశస్విజైస్వాల్, విరాట్‌కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కెఎల్‌రాహుల్, కెస్‌భరత్, ధ్రువ్‌జురెల్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్‌పటేల్, కుల్దీప్‌యాదవ్, మహ్మద్‌సిరాజ్, ముఖేష్‌కుమార్, జస్‌ప్రీత్‌బుమ్రా, ఆవేశ్‌ఖాన్‌లు ఉంటారు.



# టాటాలకే మళ్లీ ఐపిఎల్ టైటిల్‌స్పాన్సర్ హక్కులు!

**న్యూఢిల్లీ:** ప్రపంచ ఫ్రాంచైజీ లీగుల్లో ఐపిఎల్‌దే అగ్రస్థానం. రాబడితోపాటు ఆటలోనూ ఐపిఎల్ తిరుగులేని ఆధిపత్యంతో ఉంది. అందుకే ఐపిఎల్ బ్రాడ్‌కాస్టింగ్ రైట్స్‌తోపాటు టైటిల్‌స్పాన్సర్ హక్కులకోసం ప్రముఖ సంస్థలు తీవ్రంగా పోటీ పడుతుంటాయి. అయితే వచ్చే ఐదేళ్లపాటు టైటిల్ హక్కులను టాటా గ్రూప్‌సంస్థకే వచ్చినట్లు తేలింది. దానికోసం భారీ మొత్తం వెచ్చించనున్నట్లు తెలుస్తోంది. టైటిల్‌స్పాన్సర్ హక్కులను ఐదేళ్లపాటు స్మార్ట్‌ఫోన్‌కంపెనీ వివో 2018లో దక్కించుకుంది. కానీ దౌత్యపరమైన ఉద్రిక్తతలతో నిష్క్రమించింది. వివో ఒప్పందం స్థానంలో టాటాగ్రూప్ 2022లో టైటిల్‌హక్కులు పొందింది. టాటాగ్రూప్ 365 కోట్లు చెల్లించేలా మిగిలిన మొత్తం వివో కంపెనీ ఇచ్చేలా ఒప్పందం జరిగింది. టైటిల్ స్పాన్సర్‌కోసం నిర్వాహకులు బిడ్డింగ్ నిర్వహించారు. ఆదిత్య బిర్లాగ్రూప్ ఏడాదికి 500 కోట్లు చెల్లించేలా 2500 కోట్లతో టెండర్‌వేసింది. ఇదేమొత్తం చెల్లించేందుకు టాటాగ్రూప్ ముందుకువచ్చింది. దీనితో ఇన్విటేషన్ టు టెండర్ డాక్యుమెంట్‌లోని నిబంధనలతో టాటాకే హక్కులు దక్కాయని తెలిసింది. 2028వరకూ కొనసాగే టైటిల్ స్పాన్సర్ హక్కులకోసం టాటా ప్రతి సీజన్‌కు రూ.500 కోట్లు చెల్లించనుంది. లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా లీగ్ తేదీలు ఇంకా ఖరారుకాలేదు. కొన్ని మ్యాచ్‌లు శ్రీలంకలో నిర్వహించాలని, ఆదేశ బోర్డు బిసిసిఐని కోరింది. ఇప్పటివరకూ భారత్‌తోపాటు దక్షిణాఫ్రికా, దుబాయ్‌లలో మాత్రమేఐపిఎల్ నిర్వహించారు. ఐపిఎల్ 2024 సీజన్‌లో 74 మ్యాచ్‌లు జరుగుతాయి. అయితే 2025 నుంచి మ్యాచ్‌ల సంఖ్యను పెంచాలని నిర్వాహకులు యోచిస్తున్నారు. 2025, 2026 సీజన్లలో 84కి 2027 సీజన్‌లో 94కి పెంచాలని చూస్తున్నారు.



శనివారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న హెచ్‌సిఎ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు

# భారత్ -ఇంగ్లండ్ టెస్ట్ మ్యాచ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి

## హెచ్‌సిఎ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు వెల్లడి

**హైదరాబాద్, జనవరి 20,ప్రభాతవార్త:** ఐదేళ్ల తర్వాత భాగ్యనగరం అంతర్జాతీయ టెస్ట్‌మ్యాచ్‌కు అతిథ్యం ఇవ్వబోతున్న తరుణంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఏ) శుభవార్త తెలపింది. ఇండియా -ఇంగ్లాండ్ మధ్య ఈనెల 25న మొదలుకానున్న తొలిటెస్టులో విద్యార్థులు (స్కూల్ స్టూడెంట్స్)తోపాటు ఆర్మీ జవాన్లకు ఉచితంగా మ్యాచ్‌లను వీక్షించే అవకాశం కల్పించింది. ఈమేరకు శనివారం ఉప్పల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హెచ్‌సిఏ అధ్యక్షులు జగన్మోహన్‌రావు వివరాలు వెల్లడించారు. తాము హెచ్‌సిఏలో ఎన్నికైన తర్వాత నిర్వహించబోతున్న మొదటి అంతర్జాతీయ మ్యాచ్ అని మ్యాచ్ సజావుగా సాగేందుకు అన్నిఏర్పాట్లు చేశామన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మ్యాచ్‌ను ఉచితంగా చూపించాలని నిర్ణయించామని మ్యాచ్ చూడాలనుకునే స్కూల్‌నుంచి లెటర్ అందితేనే వారిని స్టేడియంలోకి ఉచితంగా ఆట చూసేందుకు అనుమతిస్తామన్నారు. ఒక్క స్కూల్‌కు ఒక్కరోజు మాత్రమే అవకాశం ఉంటుందని తెలిపారు. స్కూల్ పిల్లల టికెట్లకోసం ప్రత్యేక మైన డెస్క్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. పాఠశాల విద్యార్థులతో పాటు దేశ సేవ చేస్తున్న ఆర్మీ, నేవీ అధికారులకు ఈటెస్ట్ మ్యాచ్‌ను చూపించాలని నిర్ణయం తీసుకున్నట్లు జగన్మోహన్‌రావు తెలిపారు. ఆర్మీజవాన్‌లతోపాటు వారి కుటుంబసభ్యులకూ మ్యాచ్‌చూసేందుకు అనుమతిస్తామని ఇందుకు ఆసక్తిగలవారు సంబంధిత విభాగాధిపతితో సంతకం చేయించిన పత్రాలను సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.

# విడాకులతో తెగిపోయిన సానియా షోయబ్ వివాహ బంధం



**కరాచి:** భారత టెన్నిస్‌స్టార్ సానియా మీర్జా పాకిస్తాన్‌క్రికెటర్ షోయబ్‌మాలిక్‌లు విడాకులు ఇరుదేశాల క్రీడా వర్గాల్లో హాట్‌టాపిక్ అయింది. అన్యోన్యంగా కనిపించే ఈ జంటమధ్య చిచ్చు రేపిందెవరంటూ తీవ్రస్థాయిలో చర్చ జరుగుతోంది. కాగా తాను పాకిస్థానీ నటి సనా జావెద్‌ను పెళ్లాడినట్లుచెపుతూ షోయబ్‌మాలిక్ సోషల్ మీడియాలో ప్రకటించడమే ఇందుకు కారణం. సానియా షోయబ్ విడిపోతున్నారంటూ గడచిన కొన్నాళ్లుగా వదంతులు వస్తున్నాయి. ఈక్రమంలో తాజాగా షోయబ్‌సనాతో తన పెళ్లిని ధృవీకరిస్తూ నిజమేనని ప్రకటించాడు. సానియాకు విడాకులు ఇచ్చిన తర్వాత ఈ వివాహంచేసుకున్నాడా? సానియానే షోయబ్‌తో బంధం తెంచుకుందా అన్న చర్చజరుగుతోంది. దీనిపై సానియా మీర్జా తండ్రి ఇమ్రాన్ మీర్జా మాట్లాడుతూ ఖులా పద్ధతినరపకారం సానియా షోయబ్‌కు విడాకులు ఇచ్చిందని తెలిపారు. 2010లో సానియా షోయబ్‌ల వివాహం జరిగింది. 2018లో ఈ జంటకు కుమారుడు ఇజహాన్‌జన్మించాడు. మరోవైపు సనా జావెద్‌కు కూడా ముందే వివాహం జరిగింది. 2020లో పాక్‌కు చెందిన ఒక గాయకుడిని పెళ్లిచేసుకున్న ఆమె 2023లో ఆతడితో విడిపోయింది. ఇదిలా ఉంటే సనాజావెద్‌తో ఉన్న వ్యవహారం తెలిసిన సానియా చెప్పాపెట్టకుండా భారత్‌కు వచ్చేసింద.ఇ ముస్లింలు ఘనంగా జరుపుకునే ఈద్‌పండుగ రోజు కూడా ఇద్దరూ వేరువేరుచోట్ల ఉండటం విడాకుల వార్తలకు బలంచేకూరింది. అయితే ఇటీవలి సానియా పోస్టులు కొంత బలం తెచ్చాయి. వివాహం కష్టం.. విడాకులు తీసుకోవడం కష్టం. మీకష్టమైన మార్గాన్ని మీరు ఎంచుకోండి అని మీర్జా ఇన్‌స్టాస్టోరీపెట్టింది. దీనితో మీర్జా షోయబ్‌లు విడిపోవడం ఖాయం అన్న వార్తలు వెలుగులోకి వచ్చాయి.

# ఒకేసారి నలుగురు క్రికెటర్లు ఆటకు గుడ్‌బై!




**వెల్లింగ్టన్:** వెస్టిండీస్ క్రికెట్ బోర్డుకు భారీ షాక్ తగిలింది. పురుషుల క్రికెట్ టీమ్‌సభ్యులు అంతర్జాతీయ మ్యాచ్‌లు వదిలి టి20 లీగ్‌లు ఆడేందుకు ఆసక్తిచూపడంతో ఆజట్టు వెనకబడింది. తాజాగా మహిళల జట్టులోకూడా ఊహించని పరిణామం ఎదురయింది. జట్టులోని కీలకసభ్యులు నలుగురు స్టార్‌ప్లేయర్లు ఒకేసారి రిటైర్మెంట్ ప్రకటించారు. అనిసా మహ్మద్, షకేరా సెల్మాన్, కైసియానైట్, కిషోనా నైట్‌లు అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పారు. విండీస్‌క్రికెట్‌బోర్డు ఈ అంశాన్ని ధృవీకరించింది. ఈనలుగురు కూడా 2016లో టి20 ప్రపంచకప్ గెలిచినజట్టులోసభ్యులు. అయితే మరో ఎనిమిదినెలల్లో బంగ్లాదేశ్ వేదికగా టి20 ప్రపంచకప్ జరగనుంది. ఈ పరిస్థితుల్లో నలుగురు మహిళాక్రికెటర్లు ఆటకు వీడ్కోలు పలకడం చర్చనీయాంశంగా మారింది. విండీస్ క్రికెట్‌ఫ్యాన్స్‌తోపాటు ఇతర దేశాల అభిమానునలు కూడా ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు. ఆఫ్‌స్పిన్నర్ అయిన అనినా మహ్మద్ 2003 లో వెస్టిండీస్ తరపున వచినచంది. 20 ఏళ్ల కెరీర్‌లో 141 వన్డేమ్యాచ్‌ల్లో 141 వికెట్లుతీసింది. షకీరా సల్మాన్ 2008లో ప్రవేశించి ఇప్పటివరకూ 100 వన్డేలు, 96 టి20మ్యాచ్‌లు ఆడింది. 82 వికెట్లు, టి20ల్లో 51 వికెట్లు తీసింది. ట్విన్ సిస్టర్స్ కైసియానైట్, కిషోనా నైట్‌లో సుమారు రెండేళ్లకాలంలోనే అంతర్జాతీయ క్రికెట్‌లోకి వచ్చారు. వికెట్‌కీపర్ కమ్ బ్యాటర్ అయిన కైసియా నైట్ 87 వన్డేల్లో 1327 పరుగులుచేసింది. 70 టి20 మ్యాచ్‌ల్లో 801 పరుగులుచేసింది. మిడిలార్డర్‌లో బానయటర్‌గా నిలిచింది. కిషైనా నైట్ 51 వన్డేలు, 55 టి20లు ఆడితే వరుసగా 851 పరుగులు, 546 పరుగులుచేసింది. ఒకేసారి నలుగురు క్రికెటర్లు రిటైర్మెంట్‌ప్రకటించడం వెస్టిండీస్ క్రికెట్‌లోప్రకంపనలు రేపింది.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 20:** దేశీయ స్టాక్ మార్కెట్లు శనివారం నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల సంకేతాలతో లాభాల్లో ప్రారంభమైన సూచీలు, ఆరంభ లాభాలను కోల్పోయాయి. చివరికి సెన్సెక్స్ 259.58 పాయింట్లు క్షీణించి 71,423.65 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 50.60 పాయింట్లు నష్టపోయి 21,571.80 పాయింట్ల వద్ద నిలిచింది. హిందుస్తాన్ యూనిలీవర్, టిసిఎస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవం నేపథ్యంలో మహారాష్ట్ర ప్రభుత్వం సోమవారం సెలవు ప్రకటించింది. దీంతో శనివారం మార్కెట్లు పనిచేశాయి. భారతీఎయిర్‌టెల్‌కు చెందిన భారతీ హెక్సాకామ్ ఐపిఒకు బోర్డు ఆమోదం తెలిపింది. భారతీ హెక్సాకామ్‌లో ఎయిర్ టెల్‌కు 70శాతం వాటా ఉండగా, భారత ప్రభుత్వానికి 3శాతం వాటా ఉంది. పిఒలో భాగంగా 5 రూపాయలు ముఖ విలువ కలిగిన 10 కోట్ల ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయించనున్నారు. ఇందుకోసం సెబీకి సంబంధిత పత్రాలను భారతీ హెక్సాకామ్ సమర్పించింది. ఐపిఒలో భాగంగా ప్రభుత్వం తన వాటాను విక్రయించనుంది.



# మాజీ ఉద్యోగులపై కోర్టుకెక్కిన విప్రో..

**న్యూఢిల్లీ, జనవరి 20:** విప్రో మాజీ ఉన్నతస్థాయి ఉద్యోగుల తీరును తప్పుబడుతూ కోర్టును ఆశ్రయించడంపై కంపెనీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ రిషద్ ప్రేమ్‌జీ స్పందించారు. మాజీ ఎగ్జిక్యూటివ్‌లపై కంపెనీ దాఖలు చేసిన వ్యాజ్యాలపై ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో రిషద్ ప్రేమ్‌జీ మాట్లాడారు. విప్రో ఉద్యోగులు వారు చేస్తున్న పనిలో గోప్యత పాటించడం అవసరం. ఆ గోప్యతను పాటించేలా చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో ఎలాంటి వ్యక్తిగత అంశాలకు తావులేదని చెప్పారు. వ్యాజ్యాలు ఉద్యోగుల ఉపాధిపై దెబ్బకొట్టేందుకు కాదని, కేవలం వారు కుదుర్చుకున్న ఒప్పందాన్ని వ్యతిరేకించినందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఇక నవంబర్‌లో విప్రోలో సిఎఫ్‌ఒగా పనిచేసన జతిన్ దలాల్‌పై దావా వేసింది. అతను విప్రోలో సిఎఫ్‌ఒగా పనిచేసిన వెనువెంటనే కాగ్నిజెంట్‌లో సిఎఫ్‌ఒగా చేరారు. తద్వారా నిబంధనల్ని ఉల్లంఘించారని ఆరోపించింది. మూడవ త్రైమాసిక ఫలితాలు ప్రకటించిన తర్వాత ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రేమ్‌జీ సిఇఒ థియరీ డెలాపోర్టే గతంలో ప్రస్తావించిన అంశంపై మాట్లాడారు. కంపెనీ మాజీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ జతిన్ దలాల్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మహ్మద్ హక్‌పై వ్యాజ్యాలు దాఖలు చేయడం కంపెనీ కాంట్రాక్టు ఉల్లంఘించి నందుకే తప్పా ఇందులో వ్యక్తిగత అంశాలకు చోటు లేదని చెప్పారు. ఇప్పుడు ఇదే అంశాన్ని రిషద్ ప్రస్తావించారు.



# వాణిజ్యం

**న్యూఢిల్లీ, జనవరి 20:** అయోధ్యలో జనవరి 22న జరుగుతున్న రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని దేశంలోని ప్రజలే కాకుండా వ్యాపార సంస్థలు కూడా ఆహ్వానిస్తున్నాయి. ఈ అపూర్వ గట్టం సందర్భంగా తమ ఉద్యోగులకు ప్రత్యేక అవకాశాన్ని

## అంబానీ ఆఫీసులన్నీ క్లోజ్!

కల్పిస్తున్నట్లుప్రకటిస్తున్నాయి. తాజాగా రిలయన్స్ ఇండస్ట్రీస్ అయోధ్య రామమందిర కార్యక్రమాన్ని పురస్కరించుకుని తమ సంస్థల ఆఫీసులకు సెలవుదినాన్ని ప్రకటించారు. దీంతో ఉద్యోగులు జనవరి 22న తమ అభీష్ఠ దైవం రాముని కార్యక్రమాన్ని తిలకించేందుకు లేదా ఇంట్లో ప్రత్యేక పూజలు నిర్వహించుకునేందుకు వెసులుబాటు కల్పించబడింది. ముఖేష్ అంబానీ తీసుకున్న ఈ నిర్ణయం కాంణంగా దేశంలోని అన్ని రిలయన్స్ కార్యాలయాల్లోని ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జనవరి 22న రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం మధ్యాహ్నం 12:20 గంటలకు ప్రారంభమవుతోంది. ఈ అపూర్వ ఘట్టం ఒంటి గంటకు పూర్తవుతుందని సమాచారం. ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వం తన ఉద్యోగులకు ప్రత్యేకంగా సగం రోజును సెలవుగా ప్రకటించింది. ఇందువల్ల సెంట్రల్ ఇండస్ట్రియల్ సంస్థలకు మధ్యాహ్నం 2.30 వరకు సెలవు దినంగా ప్రకటించబడింది.


# ఐపిఒ మోసాలపై సెబి సీరియస్..




**ముంబై, జనవరి 20:** 2023 నుంచి ఇప్పటి వరకు వచ్చిన ఐపిఒల్లో 95శాతం మేర ఇన్వెస్టర్లకు సానుకూల రాబడులను అందించాయి. చాలా తక్కువ సంఖ్యలో మాత్రమే ఐపిఒలుగా వచ్చిన కంపెనీలు నిరాశకు గురిచేసిన విషయం విదితమే. అయితే ఇప్పుడు ఈ ఐపిఒల వెనుక జరుగుతున్న మోసాలు బయటపడినట్లు తెలుస్తోంది. కేపిటల్ మార్కెట్స్ రెగ్యులేటరీ సెబి అందుకున్న సబ్‌స్క్రిప్షన్‌ల సంఖ్యను పెంచిందనే ఆరోపణలపై మూడు ఐపిఒలను మాధబి పూరి బుచ్ పరిశీలిస్తున్నట్లు కథనాలు వెలువరించాయి. అయితే ఈ క్రమంలో సదరు కంపెనీల పేర్లు కానీ, ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్ల పేర్లను కానీ ఆమె బయటకు ప్రకటించ లేదు. కేపిటల్ మార్కెట్ వాచ్‌డాగ్ ఇటువంటి దుష్ప్రవర్తనలను అరికట్టడానికి చర్యలపై పనిచేస్తోం దని అన్నారు. గడచిన కొన్ని నెలలుగా మార్కెట్లోకి ప్రవేశిస్తున్న కంపెనీల లిస్ట్ పెరుగుతున్న క్రమంలో మాధబి చేసిన కామెంట్స్ కీలకంగా మారాయి. వాస్తవానికి గడచిన యేడాదిలో సుమారు 175 ఎస్ఎంఇ కంపెనీల ఐపిఒలు మార్కెట్లోకి అరంగేట్రం చేయగా, దాదాపు 55 మెయిన్ బోర్డ్ కంపెనీల ఐపిఒలు చేయబడ్డాయి. ఈ క్రమంలో ఎస్ఎంఇ సంస్థలు మార్కెట్ల నుంచి దాదాపు రూ.5వేల కోట్లను మూలధన అవసరాల కోసం విజయవంతంగా సమీకరించాయి. అయితే 2022లో 40 ఐపిఒల ద్వారా సేకరించిన రూ.59,303 కోట్లతో పోలిస్తే ఐపిఒల ద్వారా మెయిన్‌బోర్డ్ ప్లేయర్‌ల నిధుల సేకరణ 2023లో 17శాతం తగ్గి 57 కంపెనీల ద్వారా రూ.49,434 కోట్లకు పడిపోయిందని ప్రైమ్ డేటాబేస్ డేటా సూచించింది. 2022లో మార్కెట్లోకి వచ్చి నిరాశకు గురిచేసిన ఐపిఒగా ఎల్ఐసి ఇన్వెస్టర్లకు చేదు అనుభవాన్ని సైతం మిగిల్చింది. ఈ అతిపెద్ద ఐపిఒ నుంచి భారత ప్రభుత్వం ఏకంగా రూ.21వేల కోట్లను పెట్టుబడిదారుల నుంచి సమీకరించింది. ఐపిఒల హడావిడి మధ్య ప్రాథమిక మార్కెట్ కార్యకలాపాల్లో ముఖ్యంగా ఎస్ఎంఇ స్థలంల్లో అధిక వాల్యుయేషన్‌లు, కొన్ని దుష్ప్రవర్తనలపై బుచ్ ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు.


# స్వల్పంగా పెరిగిన పసిడి ధరలు

**ముంబై, జనవరి 20:** ప్రపంచవ్యాప్తంగా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా దేశీయంగా పసిడి ధరలు ప్రభావితం అవుతున్నాయి. ఈ క్రమంలో పెళ్లిళ్ల సీజన్ తిరిగి ప్రారంభం అవుతున్న వేళ మళ్లీ పసిడి ధరలకు రెక్కలు వస్తున్నాయి. 22 క్యారెట్ల బంగారం ధర శనివారం రూ.100 పెరిగింది. ఈ క్రమంలో చెన్నైలో రూ.58,250, ముంబైలో రూ.57,800, ఢిల్లీలో రూ.57,950, కోల్‌కతాలో రూ.57,800, బెంగళూరులో రూ.57,800, కేరళలో రూ.57,800, పుణెలో రూ.57,800, వడోదరలో రూ.57,800, జైపూర్‌లో రూ.57,950, కోయంబత్తూరులో రూ.58,250, పాట్నాలో రూ.57,850, మైసూరులో రూ.57,800, అయోధ్యలో రూ.57,950, నాసిక్‌లో రూ.57,850, మంగళూరులో రూ.57,800గా కొనసాగుతున్నాయి. అదే విధంగా 24 క్యారెట్ల బంగారం ధర రూ.100 మేర పెరిగాయి. చెన్నైలో రూ.63,550, ముంబైలో రూ,63,050, ఢిల్లీలో రూ.63,200, కోల్‌కతాలో రూ.63,050, బెంగళూరులో రూ.63,050, కేరళలో రూ.63,050, పుణెలో రూ.63,050, వడోదరలో రూ.63,100, జైపూర్‌లో రూ.57,950, కోయంబత్తూరులో రూ.63,550, పాట్నాలో రూ.63,100, మైసూరులోరూ.63,050, అయోధ్య లో రూ.63,200, నాసిక్‌లో రూ.63,100, మంగళూరులో రూ.63,050గా ఉన్నాయి. విజయవాడ, నెల్లూరు, తిరుపతి, కాకినాడ, అనంతపురం, కడప, కర్నూలు, విశాఖపట్నం, హైదరాబాద్, వరంగల్, నిజాంబాద్, ఖమ్మంలలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.57,800లుగా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.63,050గా కొనసాగుతోంది. ఇదే క్రమంలో వెండి ధర కేజీకి రూ.200 తగ్గి రూ.77వేలుగా కొనసాగుతోంది.



# కోటక్ మహీంద్రా లాభం రూ.4,265 కోట్లు

**ముంబై, జనవరి 20:** ప్రైవేట్ రంగానికి చెందిన కోటక్ మహీంద్రా బ్యాంకు త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. డిసెంబర్‌తో ముగిసిన మూడవ త్రైమాసికంలో బ్యాంకు ఏకీకృత ప్రాతిపదికన 6.75శాతం వృద్ధితో రూ.4,264.78 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. గతేడాది ఇదే సమయంలో నికర లాభం రూ.3,995.05 కోట్లుగా నమోదైంది. స్టాండ్ లోన్ పద్ధతిలో కోటక్ మహీంద్రా బ్యాంకు లాభం రూ.3,005 కోట్లుగానమోదైంది. గతేడాది ఇదేసమయంలో రూ.2,791.88 కోట్లతో పోలిస్తే అధికం కాగా, సెప్టెంబర్ త్రైమాసికంలో ఆర్జించిన రూ.3,190.97 కోట్లతో పోలిస్తే తక్కువ. మొత్తం ఆదాయం కూడా రూ.10,947 కోట్ల నుంచి రూ.14,096 కోట్లకు పెరిగింది. నిర్వహణ ఖర్చులు రూ.3,751 కోట్ల నుంచి రూ.4,284 కోట్లకు పెరిగాయి. గతేడాది ఇదే త్రైమాసికంలో ప్రివిజన్లు రూ.149.83 కోట్లు కాగా, ఈ సారి ఆ మొత్తం రూ.578.14 కోట్లకు పెరిగింది. ఇది నికర లాభంపై ప్రభావం చూపింది. సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో స్థూల నిరర్థక ఆస్తుల నిష్పత్తి 1.72 శాతం కాగా, ఈ సారి 1.73శాతంగా నమోదైంది. ఆర్‌బిఐ మార్గదర్శకాలను అనుసరించి ప్రత్యామ్నాయ పెట్టుబడి నిధుల్లో ఇన్వెస్ట్‌మెంట్‌కుగానూ 190.13కోట్ల రూపాయలు కేటాయించినట్లు బ్యాంకు వెల్లడించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.